Yuvatharam Telugu Daily
RNI APTEL/2023/88231
# యువతరం
ఎడిటర్ : ఆర్. చంద్రశేఖర్ రావు
The Voice of youth
Postal Regd.No. KNL/3-77(D)/2025-2027
తెలుగు దినపత్రిక
ప్రచురణ : కర్నూలు, అనంతపురం సంపుటి : 03 సంచిక : 279, పేజీలు : 08, వెల రూ. 4 రూ/ గురువారం 07- 05 - 2026
PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy,



జైశ్రీరామ్ అంటే పైనుంచి పైసలు పడుతున్నాయా? 2లో

విలేఖరులు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాలలో నూతనంగా ప్రారంభించిన యువతరం తెలుగు దినపత్రిక లో పనిచేయడానికి జిల్లా ప్రతినిధులు, నియోజకవర్గ ప్రతినిధులు, మండల స్థాయి విలేఖరులు కావలెను.
సంప్రదించవలసిన నెంబర్
9989924749
7013007309



## ఏపీకి 'క్యారియర్' కిక్.. రూ.1000 కోట్లతో ఏసీల తయారీ ప్లాంట్

- ఏపీకి మరో భారీ విదేశీ పెట్టుబడి
- శ్రీసిటీలో ఏసీల తయారీ ప్లాంట్ ఏర్పాటు చేయనున్న క్యారియర్
- రూ.1000 కోట్ల పెట్టుబడితో పరిశ్రమ.. 3000 మందికి ఉపాధి
- నేడు పరిశ్రమకు శంకుస్థాపన చేయనున్న మంత్రి నారా లోకేశ్
- మూడు దశల్లో 2028 నాటికి పూర్తికానున్న ప్రాజెక్ట్

2లో

# ప్రజావసరాలే ప్రభుత్వ ప్రాధాన్యతలు

## కలెక్టర్లకు దిశా నిర్దేశం చేయనున్న ముఖ్యమంత్రి



గురు, శుక్రవారాల్లో రాష్ట్ర సచివాలయంలో 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్

బెస్ట్ ప్రాక్టిసెస్‌ను ప్రజెంట్ చేయనున్న పలువురు కలెక్టర్లు, ఎస్పీలు

అభివృద్ధి-సంక్షేమం-గ్రోత్ ఇండికేటర్లపై సమీక్షించనున్న సీఎం

ప్రజావసరాలే ప్రభుత్వ ప్రాధాన్యతలు అనే దిశగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోంది.

దీన్ని పక్కాగా అమలు చేయడానికి జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు సమావేశమవుతున్నారు.

క్రమం తప్పకుండా కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నారు.

ప్రజావసరాలే ప్రభుత్వ ప్రాధాన్యతలు అనే దిశగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోంది. దీన్ని పక్కాగా అమలు చేయడానికి జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు

## ఈ నెల 9న బెంగాల్ లో కొలువుదీరనున్న బీజేపీ ప్రభుత్వం



పశ్చిమ బెంగాల్ లో బీజేపీ ఘన విజయం
ఠాగూర్ జయంతి నాడు ప్రమాణస్వీకారం
సీఎం పదవికి రాజీనామా చేయాలని మమతను కోరనున్న గవర్నర్

2లో



శస్త్రచికిత్స తర్వాత తొలిసారి

## బయటకొచ్చిన పవన్ కల్యాణ్

- దివంగత మాజీ సీఎం నాదెండ్ల భాస్కరరావుకు నివాళి
- హైదరాబాద్‌లో నాదెండ్ల చిత్రపటానికి పుష్పాంజలి
- మంత్రి నాదెండ్ల మనోహర్, కుటుంబ సభ్యులకు పరామర్శ
- గత నెలలో అనారోగ్యం కారణంగా రాలేకపోయిన పవన్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, శస్త్రచికిత్స అనంతరం పూర్తిస్థాయిలో కోలుకున్నాక తొలిసారిగా మిగతా..2లో

వైఎస్సార్సీపీ కీలక నేతలతో

# సజ్జల రామకృష్ణారెడ్డి జూమ్ కాన్ఫరెన్స్

## ఒక్కో రాష్ట్రంలో 90 లక్షలకు పైగాలో తొలగించడం జరిగింది.

- పార్టీ రీజినల్ కో-ఆర్డినేటర్లు, జిల్లా పార్టీ అధ్యకులు, ఎమ్మెల్యే / సమన్వయకర్తలు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు (కో-ఆర్డినేషన్), రాష్ట్ర కార్యదర్శులు (కో-ఆర్డినేషన్) మెంబర్లతో పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి జూమ్ కాన్ఫరెన్స్
- ఎస్ఐఆర్ (ఓటర్ల జాబితా సవరణ)పై మనం మరింత అప్రమత్తంగా ఉండాలి.



పార్టీ రీజినల్ కో-ఆర్డినేటర్లు, జిల్లా పార్టీ అధ్యకులు, ఎమ్మెల్యే / సమన్వయకర్తలు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు (కో-ఆర్డినేషన్), రాష్ట్ర కార్యదర్శులు (కో-ఆర్డినేషన్) మెంబర్లతో పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి జూమ్ కాన్ఫరెన్స్ఈ సమావేశంలో శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి ఏమన్నారంటే...ఎస్ఐఆర్ (ఓటర్ల జాబితా సవరణ)పై మనం మరింత అప్రమత్తంగా ఉండాలి. 175 అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తలు దీనిపై మరింత అవగాహన పెంచుకోవాలి. అందుకు అవసరమైన టెక్నికల్ నాలెడ్జ్ ను మిగతా..2లో



## రేవంత్ ఇచ్చిన హామీలకు.. ఇప్పుడు చేస్తున్న పనులకు పొంతన లేదు

- ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్న ఈటల
- బిల్లులు అందక కాంట్రాక్టర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన
- మమత అహంకారానికి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారని వ్యాఖ్య

2లో



## రైతును రాజు చేసేంత వరకు విశ్రమించం ... పొంగులేటి

- లక్ష రూపాయల రుణమాఫీ చేసేందుకు గత ప్రభుత్వం పదేళ్ల సమయం తీసుకుందన్న పొంగులేటి
- గతంలో వరి వేస్తే ఉరి అనే పరిస్థితి ఉండేదన్న మంత్రి
- సన్న వడ్లకు బోనస్ ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనని వెల్లడి

హైదరాబాద్: తమది రైతు పక్షపాత ప్రభుత్వం అని మిగతా..2లో

## తమిళనాడు సీఎం పదవికి స్టాలిన్ రాజీనామా

అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే ఘోర పరాజయం



2లో

నటుడు విజయ్ టీవీకే అతిపెద్ద పార్టీగా అవతరణ
స్టాలిన్ రాజీనామాను ఆమోదించి ఆపద్ధర్మ సీఎంగా కొనసాగాలని కోరిన గవర్నర్
సొంత నియోజకవర్గం కొళత్తూరులోనూ ఓటమి పాలైన స్టాలిన్

# ప్రభుత్వ ఏర్పాటుకు టీవీకే ముందు మూడు మార్గాలు!

## తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో హంగ్ ఫలితాలు

తమిళనాట రాజకీయ ఉత్కంఠ..
108 సీట్లతో అతిపెద్ద పార్టీగా తమిళగ వెట్రి కళగం (టీవీకే)
మెజారిటీకి 10 సీట్ల దూరంలో నిలిచిన టీవీకే
ప్రభుత్వ ఏర్పాటుకు మూడు ప్రత్యామ్నాయాలపై ఆ పార్టీ కసరత్తు
చిన్న పార్టీలు, ఏఐఏడీఎంకే మద్దతు కోసం ప్రయత్నాలు



తమిళనాడు: తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఉత్కంఠభరిత ఫలితాలు వెలువడ్డాయి. 234 స్థానాలున్న అసెంబ్లీలో ఏ పార్టీకీ స్పష్టమైన మిగతా..2లో

# పర్యాటకంతో ఆదాయం

## రూ.4 కోట్లతో పెనుకొండలో రెండు ఎకో పార్కుల నిర్మాణం

త్వరలో గొల్లపల్లి రిజర్వాయర్ లో బోటింగ్ ప్రారంభం
భారీ ఎన్టీఆర్ విగ్రహం కూడా రిజర్వాయర్ లో ఏర్పాటు
రూ.450 కోట్లతో వీరన్నకొండపై ఇస్కాన్ ఆధ్యాత్మిక కేంద్రం



వివరాలు 2లో..

రాయలసీమను టూరిజం హబ్ గా అభివృద్ధి చేయనున్న నేపథ్యంలో పెనుకొండ ప్రాంతాన్ని కూడా పర్యాటకంగా తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు.

## మమత, స్టాలిన్ ఓటమిపై ఒవైసీ కీలక వ్యాఖ్యలు

ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ద్వారా భారీగా ముస్లిం ఓట్లు తొలగించారన్న ఒవైసీ



2లో

బెంగాల్‌లో 31 లక్షల ఓట్లు గల్లంతయ్యాయన్న ఎంఐఎం అధినేత
ఓట్ల తొలగింపు వల్లే ప్రతిపక్షాలు ఓటమిపాలయ్యాయని వ్యాఖ్య

# ఢిల్లీలో కూడా ఇలాగే గెలిచారు

## బెంగాల్‌లో బీజేపీ గెలుపుపై స్పందించిన కేజ్రీవాల్

మోదీ వేవ్ ఉన్నప్పుడే ఢిల్లీ, బెంగాల్‌లో బీజేపీ గెలవలేకపోయిందన్న కేజ్రీవాల్

మోదీకి ప్రజాదరణ తగ్గుతున్న సమయంలో ఎలా గెలిచిందని ప్రశ్న

ప్రజాస్వామ్యాన్ని బీజేపీ ఖూనీ చేస్తోందని ఆగ్రహం



ఢిల్లీ: పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ విజయం సాధించడంపై ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. ఢిల్లీ తర్వాత, బెంగాల్‌లో కమలం పార్టీ విజయంపై ఆయన పలు ప్రశ్నలు సంధించారు. దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్రమోదీకి ప్రజాదరణ తగ్గుతున్న మిగతా..2లో

# తమిళనాడు సీఎం పదవికి స్టాలిన్ రాజీనామా

తమిళనాడు: తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కే. స్టాలిన్ తన పదవికి రాజీనామా చేశారు. తమిళనాడు ప్రజల తీర్పును గౌరవిస్తున్నట్టు తెలిపారు. నిన్నటి అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో, దశాబ్దాలుగా రాష్ట్ర రాజకీయాలను శాసిస్తున్న ద్రావిడ పార్టీలకు భారీ షాక్ తగలడం తెలిసిందే. స్టాలిన్ సమర్పించిన రాజీనామా లేఖను తమిళనాడు గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్ మంగళవారం ఆమోదించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడేంత వరకు ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించాలని స్టాలిన్‌ను గవర్నర్ కోరారు. నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ ఈ ఎన్నికల్లో అనూహ్యమైన విజయం సాధించి, రాజకీయ సమీకరణాలను పూర్తిగా మార్చేసింది. మొత్తం 234 అసెంబ్లీ స్థానాలకు గాను టీవీకే 108 సీట్లు గెలుచుకుని ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించింది. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజారిటీ మార్కుకు కేవలం 10 సీట్ల దూరంలో నిలిచింది. మరోవైపు, అధికార డీఎంకే కేవలం 59 స్థానాలకే పరిమితమై తీవ్ర పరాభవాన్ని మూటగట్టుకుంది. ఈ ఎన్నికల ఫలితాలు రాష్ట్రంలో కొత్త రాజకీయ శకానికి నాంది పలికాయి. ఈ ఎన్నికల్లో స్టాలిన్‌కు వ్యక్తిగతంగానూ ఊహించని పరాభవం ఎదురైంది. తన కంచుకోటగా భావించే కొళత్తూరు నియోజకవర్గంలో టీవీకే అభ్యర్థి వి.ఎస్. బాబు చేతిలో ఆయన 8,795 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. ఓట్ల శాతం పరంగా చూస్తే, టీవీకే 32 శాతానికి పైగా ఓట్లు సాధించగా, డీఎంకే 24.19 శాతం, అన్నాడీఎంకే 21.22 శాతం ఓట్లతో సరిపెట్టుకున్నాయి. ఎన్నికల ఫలితాలపై స్టాలిన్ స్పందిస్తూ, ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఓటమిని అంగీకరిస్తూనే, గెలిచిన పార్టీతో తమ కూటమికి ఓట్ల శాతంలో తేడా చాలా స్వల్పమని పేర్కొన్నారు. “డీఎంకే నేతృత్వంలోని కూటమికి ఓటు వేసిన ప్రజలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. మా కూటమికి 1.54 కోట్లకు పైగా ఓట్లు వచ్చాయి. గెలిచిన పార్టీతో ఓట్ల తేడా కేవలం 3.52 శాతం మాత్రమే. తమిళనాడు ప్రజలు మాపై ఉంచిన విశ్వాసాన్ని నేను బలం అని భావిస్తున్నాను” అని ఆయన తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. కాగా, డీఎంకే మిత్రపక్షాల నేతలు బుధవారం స్టాలిన్‌తో సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నారు. మరోవైపు, ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మిత్రపక్షాల కోసం టీవీకే ప్రయత్నాలు ప్రారంభించనుంది.

# ఈ నెల 9న బెంగాల్ లో కొలువుదీరనున్న బీజేపీ ప్రభుత్వం

ఢిల్లీ: పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధించిన బీజేపీ... ప్రభుత్వ ఏర్పాటుకు ముహూర్తాన్ని ఖరారు చేసింది. నోబెల్ గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి సందర్భంగా మే 9వ తేదీన నూతన ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం చేస్తారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సమీక్ భట్టాచార్య వెల్లడించారు. ఠాగూర్ ఆశీస్సులతో రాష్ట్రంలో ఒక నూతన శకాన్ని ప్రారంభించాలనే ఉద్దేశంతోనే ఈ తేదీని ఎంచుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈరోజే ఎన్నికల ఫలితాలకు సంబంధించిన అధికారిక గెజిట్ నోటిఫికేషన్‌ను ఈసీ అధికారులు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి అందజేయనున్నారు. రేపు సీఈసీ ఈ పత్రాలను గవర్నర్ ఆర్.ఎన్.రవికి సమర్పించనున్నారు. అనంతరం రాజ్యాంగ నిబంధనల ప్రకారం ప్రస్తుత ముఖ్యమంత్రి మమతా బెనర్జీని రాజీనామా చేయాల్సిందిగా గవర్నర్ ఆహ్వానిస్తారు. కొత్త ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం చేసే వరకు మమతా బెనర్జీ ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా తన విధులను కొనసాగిస్తారు. ప్రభుత్వ ఏర్పాటుకు ముహూర్తం ఖరారైనప్పటికీ, బెంగాల్ పీఠాన్ని అధిరోహించబోయే ఆ ‘కీలక నేత’ ఎవరనే దానిపై బీజేపీ అధిష్ఠానం ఇంకా రహస్యాన్ని మెయింటైన్ చేస్తోంది. మరో రెండు రోజుల్లో ఈ ఉత్కంఠకు తెరపడే అవకాశం ఉంది. సీఎం రేసులో సువేందు అధికారి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. గత ఎన్నికల్లో సీఎం మమతా బెనర్జీని నందిగ్రామ్ లో ఓడించిన సువేందు.. ఈసారి ఎన్నికల్లో ఆమెను భవానీపూర్ లోనూ చిత్తు చేశారు.

# మమత, స్టాలిన్ ఓటమిపై ఒవైసీ కీలక వ్యాఖ్యలు

ఢిల్లీ: పశ్చిమ బెంగాల్, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ ద్వారా భారీ స్థాయిలో ఓట్ల తొలగింపు జరగడం వల్లే ప్రతిపక్షాలు ఓటమి పాలయ్యాయని ఆయన విశ్లేషించారు. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్‌లో సుమారు 31 లక్షల మంది ముస్లిం ఓటర్ల పేర్లు జాబితా నుంచి గల్లంతయ్యాయని, ఇది మమతా బెనర్జీపై తీవ్ర ప్రభావం చూపిందని ఆరోపించారు. మమతా బెనర్జీ ప్రాతినిధ్యం వహించిన భవానీపూర్ నియోజకవర్గంలో కూడా ఇదే తరహాలో ఓట్లు తొలగించారని ఆయన పేర్కొన్నారు. తమిళనాడులో కూడా ఇదే వ్యూహం అమలు జరిగిందని ఒవైసీ అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి స్టాలిన్ తన సొంత నియోజకవర్గమైన కొళత్తూరులో ఓడిపోవడానికి ఓటర్ల గల్లంతు కూడా ఒక కారణమని ఆయన విశ్లేషించారు. కేవలం కొన్ని వర్గాలను లక్ష్యంగా చేసుకుని ఓటు హక్కును కాలరాయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని ఆయన మండిపడ్డారు. ఈ ‘ఎస్ఐఆర్’ ప్రక్రియపై ప్రతిపక్షాలు సరైన సమయంలో స్పందించకపోవడం వల్లే ఎన్నికల ఫలితాలు తారుమారయ్యాయని, బీజేపీ విజయం వెనుక ఇటువంటి సాంకేతిక వ్యూహాలు ఉన్నాయని ఒవైసీ ఈ సందర్భంగా విమర్శించారు.

# ఏపీకి ‘క్యారియర్’ కిక్.. రూ.1000 కోట్లతో ఏసీల తయారీ ప్లాంట్

అమరావతి: ఏపీ పారిశ్రామిక రంగంలో మరో కీలక ముందడుగు పడింది. ప్రపంచ ప్రఖ్యాత ఎయిర్ కండిషనర్ (ఏసీ) తయారీ దిగ్గజం ‘క్యారియర్’ రాష్ట్రంలో భారీ పెట్టుబడి పెట్టేందుకు సిద్ధమైంది. తిరుపతి జిల్లా శ్రీసిటీలో రూ.1000 కోట్ల వ్యయంతో అత్యాధునిక తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ పరిశ్రమకు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నేడు (బుధవారం) శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్లాంట్ ఏర్పాటు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 3,000 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

మూడు దశల్లో నిర్మాణం.. 3000 మందికి ఉపాధి

సత్యవేడు నియోజకవర్గ పరిధిలోని శ్రీసిటీ పారిశ్రామికవాడలో 39 ఎకరాల విస్తీర్ణంలో క్యారియర్ తన నూతన ప్లాంట్‌ను నిర్మించనుంది. మొత్తం రూ.1000 కోట్ల పెట్టుబడిని 2028 నాటికి మూడు దశల్లో పెట్టనుంది. దేశంలో ఏసీలతో పాటు హీటింగ్, వెంటిలేషన్, ఎయిర్ కండిషనింగ్ (హెచ్‌వీఏసీ) ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడమే లక్ష్యంగా ఈ యూనిట్‌ను స్థాపిస్తోంది. అత్యాధునిక మౌలిక వసతులు, స్మార్ట్ తయారీ టెక్నాలజీతో ఈ ప్లాంట్‌ను తీర్చిదిద్దనున్నారు. దీనివల్ల ఉత్పత్తి సామర్థ్యం గణనీయంగా పెరగడంతో పాటు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఉత్పత్తులు ఇక్కడ తయారవుతాయి.

భారత్‌లో కార్యకలాపాల విస్తరణ

అమెరికాకు చెందిన క్యారియర్ సంస్థకు భారత్‌లో ఐదు దశాబ్దాలకు పైగా సుదీర్ఘ అనుభవం ఉంది. ఇప్పటికే హర్యానాలోని గుర్‌గ్రామ్‌లో ఒక తయారీ యూనిట్‌తో పాటు హైదరాబాద్‌లో గ్లోబల్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ను ఈ సంస్థ నిర్వహిస్తోంది. తాజాగా శ్రీసిటీలో ఏర్పాటు చేయనున్న ఈ యూనిట్, దేశంలో సంస్థ కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు దోహదపడనుంది. వ్యూహాత్మకంగా శ్రీసిటీని ఎంచుకోవడం ద్వారా దక్షిణాది రాష్ట్రాల మార్కెట్‌తో పాటు ఎగుమతులకు కూడా అనుకూలంగా ఉంటుందని కంపెనీ భావిస్తోంది. ఈ భారీ పరిశ్రమ రాకతో తిరుపతి జిల్లా పారిశ్రామిక ముఖచిత్రం మరింత మారనుందని, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# రేవంత్ ఇచ్చిన హామీలకు.. ఇప్పుడు చేస్తున్న పనులకు పొంతన లేదు

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలకు, ప్రస్తుతం ఆయన చేస్తున్న పనులకు ఏమాత్రం పొంతన లేదని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. గజ్వేల్‌లో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ప్రయోజనాలు కల్పించడంలో, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. చివరికి న్యాయస్థానాలు జోక్యం చేసుకుని ప్రభుత్వాన్ని ప్రశ్నించే స్థాయికి పరిస్థితి దిగజారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు అందక వారు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, అధికారంలోకి వచ్చిన రెండేళ్లకే కాంగ్రెస్ పార్టీ ప్రజల చేత ఛీత్కరించుకునే స్థితికి చేరుకుందని ధ్వజమెత్తారు. పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ అహంకారానికి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారని, తమిళనాడులో స్టాలిన్ వంటి బలమైన నేతపై ఒక సామాన్యుడు గెలిచాడంటే అక్కడి ప్రభుత్వాలపై ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతుందని విశ్లేషించారు. కుటుంబ రాజకీయాలు చేస్తూ, రాష్ట్రాన్ని తమ జాగీరుగా భావించే వారికి తమిళనాడు ఫలితాలు ఒక హెచ్చరిక అని పేర్కొన్నారు. అవినీతి సొమ్ముతో ఎన్నికల్లో గెలవాలనుకునే వారికి ఈ ఫలితాలు కనువిప్పు కావాలని... తెలంగాణ బాగుపడాలంటే బీజేపీ అధికారంలోకి రావడమే ఏకైక మార్గమని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు.

# రైతును రాజు చేసేంత వరకు విశ్రమించం ... పొంగులేటి



హైదరాబాద్: తమది రైతు పక్షపాత ప్రభుత్వం అని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. హనుమకొండలో జరిగిన ‘మెగా రైతు మేళా’లో ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతు పక్షపాత ప్రభుత్వం నడుస్తోందని చెప్పారు. లక్ష రూపాయల రుణమాఫీ చేయడానికి గత ప్రభుత్వం పదేళ్ల సమయం తీసుకుందని... కానీ తమ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నుంచి బయటపడేస్తూనే, రైతులకు రూ. 21 వేల కోట్ల రుణమాఫీని విజయవంతంగా పూర్తి చేసిందని గుర్తుచేశారు. గత హయాంలో ‘వరి వేస్తే ఉరి’ అన్న పరిస్థితులు ఉండేవని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు భరోసా కల్పిస్తూ సన్న వడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇస్తున్న ఏకైక ప్రభుత్వంగా నిలిచిందని చెప్పారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ఎకరానికి రూ. 12 వేల ఆర్థిక సాయంతో పాటు అత్యాధునిక వ్యవసాయ పరికరాలను రైతులకు అందజేస్తున్నామని మంత్రి తెలిపారు. వ్యవసాయ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్ కోసం రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా రూ. 1,200 కోట్లు చెల్లించిందని వెల్లడించారు. క్షేత్రస్థాయిలో రైతును రాజు చేసే వరకు తమ ప్రభుత్వం విశ్రమించబోదని, ప్రతి రైతుకు మద్దతు ధరతో పాటు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

# వైఎస్సార్సీపీ కీలక నేతలతో సజ్జల రామకృష్ణారెడ్డి జూమ్ కాన్ఫరెన్స్

మీరు పెంచుకోవాలి. ఎస్ఐఆర్ పేరుతో ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఒక్కో రాష్ట్రంలో 90 లక్షలకు పైగా (బెంగాల్, తమిళనాడు)లో తొలగించడం జరిగింది. మనం వైఎస్సార్సీపీ ఓటర్లు, సానుభూతిపరుల ఓట్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలి, ఒకసారి ఓటు తొలగిస్తే తిరిగి చేర్చడం ఇబ్బందికరం. వైఎస్సార్‌సీపీ ఓటర్లపై చంద్రబాబు, ఆయన టీమ్ ప్రత్యేకంగా దృష్టిపెట్టారు. బీఎల్ఓలపై తీవ్ర ఒత్తిడి ఉంటుంది. కావున మన తరుపున ఉండే బీఎల్ఏలు కూడా సమర్థులై, బీఎల్వోతో సమన్వయం చేసుకోవాలి. మనం ఎస్ఐఆర్‌ను అవకాశంగా తీసుకుని మన ఓటర్లను కాపాడుకోవాలి. బీఎల్ఓలు ఇప్పటికే మ్యాపింగ్ చేశారు, కావున మనం ఏర్పాటుచేసుకున్న బీఎల్ఏలు కూడా అందుకు సన్నద్ధంగా ఉండాలి. ఎస్ఐఆర్ మొదలయ్యేలోగా మనం అందుకు అవసరమైన విధంగా సిద్దంగా ఉండాలి. బీఎల్ఏలు సాంకేతికపరంగా ఎక్స్‌పర్ట్ అయి ఉండి అందరితో సమన్వయం చేసుకోవాలి, పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ సిద్దంగా ఉంటుంది. బీఎల్ఏలకు అవసరమైన ఓరియెంటేషన్ కూడా ఇద్దాం. మనం నిరంతరం దీనిపై దృష్టిపెడితే సార్వత్రిక ఎన్నికలను సులువుగా గెలవచ్చు. అంతేకాక స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగినా మనం విజయం సాధించవచ్చు. ఎస్ఐఆర్ పై చర్చ అనంతరం రాష్ట్రంలో రైతులకు సంబంధించి ఈ వారంలో, వచ్చేవారం ఆసుపత్రుల సందర్శన, ఆరోగ్యశ్రీ నిర్వీర్యం వంటి కార్యక్రమాలను మనం షెడ్యూల్ చేసుకున్నాం. అందరితో సమన్వయం చేసుకుని ముందుకెళ్ళాలి. కమిటీల వెరిఫికేషన్ ఇంకా కొన్ని ప్రాంతాల్లో ఆలస్యంగా నడుస్తోంది, మీరు మరింత వేగవంతం చేయాలి. అందుకు అవసరమైన సపోర్టింగ్ సిస్టమ్స్ ఏర్పాటు చేసుకోవాలి. మనకు సంబంధించి ప్రతి కార్యక్రమం కూడా మీడియాలో, సోషల్ మీడియాలో హైలెట్ చేసుకోవాలి. మన ప్రభుత్వంలో ప్రజలకు జరిగిన మంచి, కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రజల్లో ఎండగట్టాలి. చంద్రబాబు ప్రభుత్వ దోపిడీ, ఉన్మాదం, అవినీతి, రెడ్ బుక్ పాలనపై కూడా నియోజకవర్గాల్లో మీరు కార్యక్రమాల ప్రణాళిక రూపొందించుకోవాలి. ఈ విషయంలో జిల్లా అధ్యక్షులు ప్రత్యేక దృష్టి పెట్టాలి. ఈ సమావేశంలో మాట్లాడిన కన్నబాబు, లేళ్ళ అప్పిరెడ్డి, వరికూటి అశోక్ బాబు, అబ్బయ్య చౌదరి, కొరుముట్ల శ్రీనివాసులు, కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, మల్లాది విష్ణు ఎస్ఐఆర్‌పై తమకు ఉన్న అవగాహన, అనుమానాలపై చర్చించి పార్టీ క్యాడర్ అంతా అప్రమత్తంగా ఉండాలని, ఎస్ఐఆర్ పూర్తయ్యేవరకు ఏ మాత్రం అజాగ్రత్త లేకుండా ప్రతి ఒక్కరూ ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు.జస్టిస్ లోకూర్ నివేదికను సీబీఐకి అప్పగించాలని నిర్ణయించింది. మరోవైపు రాష్ట్రంలో భూముల మార్కెట్ విలువ, రిజిస్ట్రేషన్ చార్జీలను పెంచాలని కూడా కేబినెట్ తీర్మానించింది. సీఎం ఎ.రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో సమావేశమైన రాష్ట్ర మంత్రివర్గం పలు అంశాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకుంది. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ సమర్పించిన నివేదిక ఆధారంగా 9 నెలల క్రితం సీబీఐ విచారణను కోరిన రాష్ట్ర ప్రభుత్వం..తాజాగా విద్యుత్ రంగ నిర్ణయాలపై సైతం సీబీఐతో విచారణ జరిపించాలని నిర్ణయించడం గమనార్హం. మంత్రివర్గ భేటీ అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి..మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరితో కలిసి విలేకరులకు వివరాలను వెల్లడించారు. ‘తెలంగాణ ఆవిర్భావం తర్వాత ఏర్పడిన విద్యుత్ సంక్షోభాన్ని అధిగమించడానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఛత్తీస్‌గఢ్ నుంచి 1000 మెగావాట్ల విద్యుత్ కొనుగోళ్లకు దీర్ఘకాలిక ఒప్పందం చేసుకుంది. అలాగే 4000 మెగావాట్ల యాదాద్రి, 1080 మెగావాట్ల భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణాన్ని చేపట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక..ఈ వ్యవహారాల్లో తీవ్ర అక్రమాలు జరిగాయంటూ వచ్చిన ఆరోపణలపై విచారణ కోసం 2024 మార్చి 14న కమిషన్ ఆఫ్ ఎంక్వైరీస్ చట్టం కింద జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి కమిషన్‌ను ఏర్పాటు చేసింది. అయితే సుప్రీంకోర్టు ఆదేశాలతో అదే ఏడాది జూలైలో ఆయన విచారణ నుంచి వైదొలిగారు. ఆయన స్థానంలో జస్టిస్ లోకూర్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించగా, అదే ఏడాది అక్టోబర్‌లో ప్రభుత్వానికి 114 పేజీల నివేదికను సమర్పించారు. దీనిపై అడ్వకేట్ జనరల్ సూచనలు, సలహాలు తీసుకున్న ప్రభుత్వం.. తాజాగా మంత్రివర్గ సమావేశంలో చర్చించింది. కాగా నిష్పాక్షిక దర్యాప్తు కోసం సీబీఐ విచారణ కోరాలని కేబినెట్ నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన తదుపరి ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించింది. బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు ఉద్దేశపూరితంగా పక్క రాష్ట్రాల నుంచి విద్యుత్ కొనుగోళ్లు, విద్యుత్ కేంద్రాల నిర్మాణం పేరుతో నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారు..’ అని మంత్రి పొంగులేటి ఆరోపించారు. ‘ఆదాయ వనరుల సమీకరణపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలోని మంత్రివర్గ ఉపసంఘం సమర్పించిన నివేదికపై కేబినెట్ విస్తృతంగా చర్చించింది. రాష్ట్రంలో భూముల మార్కెట్ విలువ, రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచి 4 ఏళ్లు పూర్తి అయిన నేపథ్యంలో ప్రముఖ ఆర్థికవేత్త అరవింద్ సుబ్రమణ్యం సిఫారసుల మేరకు శాస్త్రీయ విధానంలో భూముల ధరలు, రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచాలని నిర్ణయించింది. ఈ నెల 26వ తేదీలోగా ఇందుకు సంబంధించిన ప్రక్రియ పూర్తి చేసి కొత్త ధరలు, చార్జీలను ప్రకటించాలని అధికారులను ఆదేశించింది. వివిధ ప్రాజెక్టులు, అభివృద్ధి పనులు, రోడ్ల విస్తరణలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు ఇప్పుడు ప్రభుత్వం చెల్లించే పరిహారం రేట్లపై అసంతృప్తి ఉంది. మార్కెట్ ధరలతో పోలిస్తే ప్రభుత్వం నిర్ణయించిన భూముల పరిహారం ధరలు భారీగా వ్యత్యాసమున్నాయి. అందువల్ల శాస్త్రీయ పద్ధతిలో ఈ ధరలను సవరించేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ?జిల్లాల్లో ఉండే మార్కెట్ విలువల రివిజన్ కమిటీలు అన్ని విషయాలను దృష్టిలో పెట్టుకుని విలువలను సవరించనున్నాయి. రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచేలోపు హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ (హిల్ట్ పీ) కింద దరఖాస్తు చేసుకునే వారికి కూడా ఒక అవకాశం ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. భూముల ధరలు పెరిగేలోపు దరఖాస్తు చేసుకున్న వారికి ముందుగా పది శాతం చెల్లించేలా వెసులుబాటు ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. మిగతా 90 శాతం 90 రోజుల్లో చెల్లించాల్సి ఉంటుంది. వారికి ఇప్పుడున్న భూముల ధరలే వర్తిస్తాయి..’ అని మంత్రి చెప్పారు. ‘నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల పాల సహకార సంస్థ (నార్మాక్)ను నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డుకు అప్పగించాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన ఎంఓయూను ఆమోదించింది. -- యాసంగిలో పండిన ధాన్యం, మక్కలను కొనుగోలు చేయాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. రైతులు ఎవరూ అభద్రతకు లోనుకావద్దని సూచించింది. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి యుద్ధ ప్రాతిపదికన ప్రతి జిల్లా నుంచి ఇన్‌చార్జి మంత్రి ఆధ్వర్యంలో పంట నష్టం అంచనాలను తెప్పించాలని ఆదేశించింది. 9 జిల్లాల్లో 33/11 కేవీ సబ్‌స్టేషన్ల వద్ద సోలార్ పవర్ జనరేషన్ ప్లాంట్ల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పైలెట్ పద్ధతిన 18 చోట్ల దాదాపు రూ.66.50 కోట్లతో 19 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టుల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. హైదరాబాద్ జల మండలికి ప్రభుత్వ కార్యాలయాలు చెల్లించాల్సి ఉన్న నీటి బకాయిలపై వడ్డీలు, జరిమానాలు రద్దు చేయాలని నిర్ణయించింది. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ అజీజ్‌నగర్‌లో అధునాత కూరగాయల మార్కెట్ ఏర్పాటుకు గాను 42 ఎకరాలను అప్పగించాలని తీర్మానించింది. రాష్ట్రంలోని అన్ని ఐటీఐలు (అడ్వాన్సుడ్ ట్రైనింగ్ సెంటర్లు), పాలిటెక్నిక్‌లు, టీ శాట్‌ను యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకువచ్చి, ఒకే గొడుగు కింద ఉంచాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది.

# ప్రభుత్వ ఏర్పాటుకు టీవీకే ముందు మూడు మార్గాలు!

మొదటి పేజి తరువాయి

మెజారిటీ లభించలేదు. నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) 108 స్థానాలు గెలుచుకుని అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ, ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన 118 సీట్ల మ్యాజిక్ ఫిగర్‌కు 10 సీట్ల దూరంలో నిలిచిపోయింది. దీంతో రాష్ట్రంలో హంగ్ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు టీవీకే మూడు ప్రధాన మార్గాలపై దృష్టి సారించి, రాజకీయ సమీకరణాలపై తీవ్రంగా కసరత్తు చేస్తోంది.

## మొదటి మార్గం: డీఎంకే మిత్రపక్షాలతో పొత్తు

ప్రభుత్వ ఏర్పాటుకు అత్యంత సులువైన మార్గంగా డీఎంకే కూటమిలోని చిన్న పార్టీల మద్దతును కూడగట్టడాన్ని టీవీకే పరిశీలిస్తోంది. ఈ కూటమిలో కాంగ్రెస్‌కు 5, వామపక్షాలకు 4, ఐయూఎంఎల్‌కు 2, వీసీకేకు 2 సీట్లు ఉన్నాయి. ఈ పార్టీల మద్దతు లభిస్తే, టీవీకే సులభంగా మెజారిటీ మార్కును దాటగలదు. ఇప్పటికే కాంగ్రెస్, వామపక్షాలు, పీఎంకే వంటి పార్టీలతో టీవీకే చర్చలు ప్రారంభించినట్లు పార్టీ వర్గాల సమాచారం.

## రెండో మార్గం: మిశ్రమ కూటమి ఏర్పాటు

ఇక, రెండో ప్రత్యామ్నాయంగా డీఎంకే, ఏఐఏడీఎంకే కూటముల్లోని కొన్ని చిన్న పార్టీలను కలుపుకొని మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని టీవీకే భావిస్తోంది. ఈ ప్రణాళిక ప్రకారం టీవీకే (108), కాంగ్రెస్ (5), పీఎంకే (4), ఐయూఎంఎల్ (2), వీసీకే (2) పార్టీలతో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేయవచ్చు. ఈ ఏర్పాటులో స్వల్ప మెజారిటీ ఉన్నప్పటికీ, మద్దతిచ్చే అన్ని పార్టీలకు కేబినెట్‌లో స్థానం కల్పించడం ద్వారా ప్రభుత్వాన్ని స్థిరంగా నడపవచ్చని టీవీకే నాయకత్వం యోచిస్తోంది.

## మూడో మార్గం: ఏఐఏడీఎంకే బాహ్య మద్దతు

రాజకీయంగా అత్యంత కీలకమైన మూడో మార్గం ప్రధాన ప్రత్యర్థి అయిన ఏఐఏడీఎంకే నుంచి బయటి మద్దతు తీసుకోవడం. ఏఐఏడీఎంకేకు 47 మంది సభ్యుల బలం ఉంది. ఆ పార్టీతో విస్తృత కూటమి కాకుండా కేవలం బయటి నుంచి మద్దతు తీసుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఈ వ్యూహంలో భాగం. దీనివల్ల సంకీర్ణ ప్రభుత్వంలోని ఇబ్బందులు లేకుండా, అంతర్గత స్థిరత్వంతో పాలన సాగించవచ్చని టీవీకే భావిస్తోంది. అయితే, సైద్ధాంతికంగా భిన్న ధ్రువాలైన ఈ రెండు పార్టీల మధ్య ఈ ఏర్పాటు ఎంతవరకు సాధ్యమవుతుందనేది ఆసక్తికరంగా మారింది. రాబోయే కొద్ది రోజుల్లో తమిళ రాజకీయాలు ఏ దిశగా సాగుతాయో స్పష్టత రానుంది.

# నేను సీఎం పదవికి రాజీనామా చేయను... మేం ఓడిపోలేదు....

మొదటి పేజి తరువాయి

తాను సీఎం పదవికి రాజీనామా చేయబోనని, తాము ఓడిపోలేదని అన్నారు. ఎన్నికల్లో భారీగా అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ, ఇది “ప్రజాస్వామ్య హత్య” అని ఆమె తీవ్రంగా వ్యాఖ్యానించారు. తాము ఈ ఫలితాలను చట్టబద్ధమైన ఓటమిగా అంగీకరించబోమని స్పష్టం చేశారు. కోల్‌కతాలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్నికల్లో బీజేపీ దాదాపు 100 స్థానాలను అక్రమంగా దొంగిలించిందని ఆమె సంచలన ఆరోపణలు చేశారు. ఎన్నికల కమిషన్, కేంద్ర బలగాలు పక్షపాతంగా వ్యవహరించాయని, దాదాపు 90 లక్షల మంది పేర్లను ఓటర్ల జాబితా నుంచి కుట్రపూరితంగా తొలగించారని విమర్శించారు. తన సొంత నియోజకవర్గమైన భవానీపూర్‌లోనూ ఓటమి పాలైనప్పటికీ, తాను రాజీనామా చేయబోనని మమత స్పష్టం చేశారు. తన రాజకీయ పోరాటం కొనసాగుతుందని ప్రకటించారు. ఎన్నికల్లో జరిగిన అక్రమాలపై నిజ నిర్ధారణకు 15 మంది సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. కౌంటింగ్ కేంద్రానికి వెళ్తున్న సమయంలో తన కారును అడ్డుకుని, తనపై భౌతిక దాడికి యత్నించారని ఆమె ఆరోపించారు. సీఆర్‌పీఎఫ్ బలగాలు గూండాల్లా వ్యవహరించాయని మండిపడ్డారు. ఈ క్లిష్ట సమయంలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, అరవింద్ కేజ్రీవాల్, అఖిలేష్ యాదవ్ వంటి ‘ఇండియా’ కూటమి నేతలు తనకు ఫోన్ చేసి మద్దతు తెలిపారని మమత వెల్లడించారు. మొత్తం 294 స్థానాలున్న బెంగాల్ అసెంబ్లీలో బీజేపీ 207 సీట్లు గెలుచుకుని అధికారాన్ని కైవసం చేసుకోగా, టీఎంసీ 80 స్థానాలకే పరిమితమైంది. ఈ ఫలితాల రోజును బెంగాల్ రాజకీయ చరిత్రలో ఒక ‘చీకటి రోజు’గా ఆమె అభివర్ణించారు.

# పర్యాటకంతో ఆదాయం

త్వరలో గొల్లపల్లి రిజర్వాయర్ లో బోటింగ్ ప్రారంభించనున్నామన్నారు. రాయలసీమలో సాగు, తాగునీటి కల్పనకు కృషి చేసిన అన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని గొల్లపల్లి రిజర్వాయర్ లో ఏర్పాటు చేయనున్నామన్నారు. రూ.450 కోట్లపై నిధులతో వీరన్నకొండపై ఇస్కాన్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పర్యాటక పటంలో పెనుకొండను నిలపడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. పెనుకొండ పట్టణంలోని తిమ్మరుసు సమాధి వద్ద అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టోల్ గేట్ ను మంత్రి సవిత బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్రంలో పర్యాటక రంగానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు .ముఖ్యంగా రాయలసీమను టూరిజం హబ్ గా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సైతం అమలు చేస్తున్నామన్నారు. దీనిలో భాగంగా పెనుకొండ పట్టణాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దాలని నిర్ణయించామన్నారు. దీనిలో భాగంగా పలు ప్రాజెక్టులను చేపట్టామన్నారు. వీరన్నకొండపై రూ.450 కోట్లతో ఇస్కాన్ ఆధ్యాత్మిక కేంద్రాన్ని నిర్మించనున్నట్లు వెల్లడించారు. కొండ కింద 60 ఎకరాల్లో ఇస్కాన్ ఆధ్వర్యంలో బేస్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ క్యాంపులో విద్యార్థులకు మానసిక వికాసం పెంపొందించేలా కార్యక్రమాలు చేపడతారన్నారు. మానసిక ప్రశాంతత కోసం ప్రవచనాలు, కృష్ణతత్వ బోధనలు చేస్తారని మంత్రి సవిత తెలిపారు. నగర వన్ యోజన ప్రాయోజిత పథకం కింద పెనుకొండ పట్టణంలో రెండు ఏకో పార్కులు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు.

# ప్రజావసరాలే ప్రభుత్వ ప్రాధాన్యతలు

సమావేశమవుతున్నారు. క్రమం తప్పకుండా కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నారు. దీంట్లో భాగంగా సీఎం చంద్రబాబు అధ్యక్షతన గురు, శుక్రవారాల్లో 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ సమావేశం జరగనుంది. రెండు రోజుల పాటు జరగనున్న ఈ సమావేశాల్లో జిల్లా కలెక్టర్లతోపాటు... వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరుకానున్నారు. ఇటీవల కాలంలో ప్రజా ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లాల వారీగా సమీక్షా సమావేశాలు నిర్వహించిన క్రమంలో జరుగుతున్న ఈ 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ ప్రాధాన్యత సంతరించుకుంది. పరిపాలనలో ప్రభుత్వ సమర్థతను మరింత మెరుగుపరిచేలా దిశానిర్దేశం చేయడం... అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు పురోగతిని సమీక్షించడమే లక్ష్యంగా రెండు రోజుల కలెక్టర్ల కాన్ఫరెన్సును సీఎం చంద్రబాబు నిర్వహించనున్నారు. ఈ రెండు రోజుల సమావేశాల్లో భాగంగా తొలి రోజున స్వర్ణాంధ్ర పది సూత్రాలు, జిల్లాల వారీగా జీఎస్‌డీపీ గ్రోత్, కేంద్ర ప్రాయోజిత పథకాలు, ఫిర్యాదుల పరిష్కారం, పెట్టుబడులు పెట్టిన కంపెనీల గ్రౌండింగ్, ఫైళ్ల క్లియరెన్స్, ఆర్టీజీఎస్ వంటి అంశాలపై సమీక్షించనున్నారు.

# శస్త్రచికిత్స తర్వాత తొలిసారి బయటకొచ్చిన పవన్ కల్యాణ్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, శస్త్రచికిత్స అనంతరం పూర్తిస్థాయిలో కోలుకున్నాక తొలిసారిగా మంగళవారం బయటకు వచ్చారు. ఇటీవల దివంగతులైన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావుకు ఆయన నివాళులర్పించారు. హైదరాబాద్‌లోని నాదెండ్ల నివాసానికి వెళ్లిన పవన్, భాస్కరరావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. గత నెల 22న నాదెండ్ల భాస్కరరావు కన్నుమూసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో పవన్ కల్యాణ్ సైనస్ సమస్యకు శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్నారు. దీంతో ఆయన అంత్యక్రియలకు హాజరుకాలేకపోయారు. అయితే, వార్త తెలిసిన వెంటనే భాస్కరరావు కుమారుడు, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు ఫోన్‌లో పరామర్శించారు. తాజాగా ఆరోగ్యం కుదుటపడటంతో వైద్యుల సూచన మేరకు మంగళవారం ఆయన నేరుగా సహచర మంత్రి నాదెండ్ల మనోహర్‌ను, ఆయన కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి ధైర్యం చెప్పారు. చాలా రోజుల తర్వాత పవన్ కల్యాణ్ మళ్లీ సాధారణ స్థితిలో కనిపించడంతో జనసేన కార్యకర్తలు, ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# టీవీకే అద్భుత విజయానికి.. అధికార డీఎంకే పరాజయానికి కారణాలివే!

తమిళనాడు: తమిళనాడు రాజకీయ చరిత్రలో ఒక అపూర్వ ఘట్టం ఆవిష్కృతమైంది. 2026 అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు యావత్ దేశాన్ని నివ్వెరపరిచాయి. దశాబ్దాలుగా ద్రవిడ పార్టీల ఆధిపత్యంలో ఉన్న రాష్ట్ర రాజకీయాలను సినీ నటుడు సి. జోసెఫ్ విజయ్ సమూలంగా మార్చివేశారు. ఆయన నేతృత్వంలోని ‘తమిళగ వెట్రి కళగం’ (టీవీకే) పార్టీ, అధికారంలో ఉన్న ద్రవిడ మున్నేట్ర కళగం (డీఎంకే)ను ఓడించి చారిత్రక విజయాన్ని నమోదు చేసింది. మొదటిసారి ఎన్నికల బరిలో దిగి 100కు పైగా స్థానాలు గెలుచుకుని టీవీకే సరికొత్త రికార్డు సృష్టించింది. ఈ ఎన్నికల్లో అతిపెద్ద సంచలనం ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఓటమి. తన కంచుకోటగా భావించే కొళత్తూరు నియోజకవర్గంలో టీవీకే అభ్యర్థి వీఎస్ బాబు చేతిలో ఆయన 8,795 ఓట్ల తేడాతో ఓడిపోవడం డీఎంకే శ్రేణులకు కోలుకోలేని షాక్ ఇచ్చింది. ఈ ఫలితంతో తమిళనాడులో డీఎంకే, అన్నాడీఎంకేల మధ్య సాగుతున్న ద్విముఖ పోరుకు తెరపడి, ఒక కొత్త రాజకీయ శక్తి ఆవిర్భవించినట్టయింది.

## టీవీకే అద్భుత విజయానికి, డీఎంకే పరాజయానికి అనేక కారణాలు కనిపిస్తున్నాయి.

1. విజయ్ ఎఫెక్ట్: ఈ ఎన్నికల ఫలితాలను నిర్దేశించిన ప్రధాన శక్తి నటుడు విజయ్. ‘దళపతి’గా కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న ఆయన, రాజకీయాల్లోకి రావడంతో యువత, తొలిసారి ఓటు వేస్తున్నవారు భారీగా ఆయన వైపు మొగ్గు చూపారు. సంప్రదాయ రాజకీయ నాయకులకు భిన్నంగా, అవినీతి మరకలేని తాజా ప్రత్యామ్నాయంగా విజయ్ ప్రజలకు కనిపించారు. ఆయన స్టార్ పవర్, అభిమాన గణం ఓట్లుగా మారి టీవీకే విజయానికి పునాది వేసింది. 2. ప్రభుత్వ వ్యతిరేకత: డీఎంకే ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నప్పటికీ, తీవ్రమైన ప్రభుత్వ వ్యతిరేకతను ఎదుర్కొంది. రాష్ట్రంలో శాంతిభద్రతల లోపం, ముఖ్యంగా మహిళలపై పెరుగుతున్న నేరాలు, పాలనపై ప్రజల్లో నెలకొన్న అసంతృప్తి వంటి అంశాలు డీఎంకేకు ప్రతికూలంగా మారాయి. ఈ వ్యతిరేకతను డీఎంకే నాయకత్వం తక్కువగా అంచనా వేయడం కూడా ఓటమికి ఒక కారణంగా విశ్లేషకులు భావిస్తున్నారు. 3. వ్యూహాత్మక ప్రచారం: టీవీకే తన ప్రచారంలో అవినీతి నిర్మూలన, సుపరిపాలన, అభివృద్ధి వంటి స్పష్టమైన అంశాలపై దృష్టి సారించింది. సంక్లిష్టమైన సైద్ధాంతిక చర్చలకు బదులుగా, ప్రజల రోజువారీ సమస్యలను ప్రస్తావిస్తూ విజయ్ సాగించిన ప్రచారం యువతను బాగా ఆకట్టుకుంది. ఇది ఆయన పార్టీకి సంప్రదాయ ఓటు బ్యాంకులకు అతీతంగా మద్దతును కూడగట్టింది. 4. డీఎంకే వ్యూహాత్మక తప్పిదాలు: విజయ్‌ను ఒక బలమైన రాజకీయ ప్రత్యర్థిగా గుర్తించడంలో స్టాలిన్ ఆలస్యం చేశారని, ప్రచార వ్యూహాల్లో అలసత్వం ప్రదర్శించారని విశ్లేషణలు వినిపిస్తున్నాయి. దీనికి తోడు, తన కుమారుడు ఉదయనిధి స్టాలిన్‌కు ప్రాధాన్యత ఇవ్వడంపై వచ్చిన ‘కుటుంబ రాజకీయాల’ విమర్శలు కూడా పార్టీకి నష్టం చేశాయి. స్థానిక సమస్యల కంటే సమాఖ్యవాదం, కేంద్ర-రాష్ట్ర సంబంధాలు వంటి అంశాలపై డీఎంకే ఎక్కువగా దృష్టి పెట్టడం కూడా ప్రతికూల ప్రభావం చూపింది.

# జైశ్రీరామ్ అంటే పైనుంచి పైసలు పడుతున్నాయా?

రాష్ట్రానికి ఎలాంటి నిధులు, పథకాలు ఇవ్వని కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి కాంగ్రెస్ ప్రభుత్వాని విమర్శించే హక్కు లేదని మంత్రి కొండా సురేఖ అన్నారు. హనుమకొండలో ఏర్పాటు చేసిన రాష్ట్ర మెగా రైతు మేళలో మంత్రి సురేఖ మాట్లాడుతూ.. బీజేపీపై వ్యంగ్య వాఖ్యలు చేశారు. “బీజేపీ వాళు మీటింగ్‌లు పెట్టుడు జై శ్రీరామ్.. జై శ్రీరామ్ అనుడు.. మరి జై శ్రీరామ్ అంటే పై నుంచి ఏమైనా పైసలు పడుతున్నాయా? లేకపోతే మనకు ఏమైనా పథకాలు వస్తున్నాయా ? ఇంకేమైనా వస్తున్నాయా అంటే ఏమీ లేవు. ఏడాది కోసారి మోదీని తీసుకవస్తరు.. ఓ మీటింగ్ పెడతరు.. నాలుగు మాటలు హిందీల మాట్లాడిస్తరు.. ఎళ్లకొడతరు. ఇక్కడ ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులు సప్పుడు చేయరు.. ఇక్కడ ఉన్న జిల్లా అ?ధ్యక్షుడు కూడా సప్పుడు చేయడు.. కేంద్రం నుంచి రావలసినవి మనకు ఏమైతే ఉన్నయో.. వాటికి సంబంధించి నిధులను రప్పించే ప్రయత్నం చేయరు. మనకు అన్యాయం జరుగుతున్నా కూడా నోరుమూసుకొని కూర్చుంటారు” అని మంత్రి సురేఖ విమర్శించారు.

యువతరం న్యూస్ The Voice of youth

గురువారం 07-05-2026

# కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఓ.టీ విభాగాల్లో సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు ఆకస్మిక తనిఖీ



కర్నూలు ప్రతినిధి మే 06 యువతరం న్యూస్: కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జిజిఎచ్) సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు నేడు ఆసుపత్రిలోని వివిధ ఆపరేషన్ థియేటర్లను (ఓ.టీ ) ఆకస్మికంగా తనిఖీ చేశారు. శస్త్రచికిత్సల నిర్వహణ, అక్కడ ఉన్న సౌకర్యాలు మరియు రోగుల భద్రతా ప్రమాణాలను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. అక్కడ ఉన్న రోగులను పలకరించి అందుతున్న మెరుగైన వైద్య సేవల గురించి ఆరా తీసారు. ఆపరేషన్ థియేటర్లలో ఉన్న వైద్య పరికరాలు సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా అని తనిఖీ చేశారు. అత్యాధునిక యంత్ర పరికరాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. ఓ.టీ లలో ఇన్ఫెక్షన్లు సోకకుండా తీసుకుంటున్న జాగ్రత్తలపై ఆయన ప్రత్యేక శ్రద్ధ వహించారు. శానిటేషన్ మరియు స్టెరిలైజేషన్ ప్రక్రియలో ఎటువంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ తో పాటు సిఎస్ఆర్ఎంఓ డిఆర్ పి . పద్మజ డిప్యూటీ సిఎస్ఆర్ఎంఓ డిఆర్ వి .పద్మజ ఆర్ఎంఓ డిఆర్ వెంకట రమణ ఆసుపత్రి అడ్మినిస్ట్రేషన్ అధికారులు, నర్సింగ్ సూపరింటెండెంట్ సావిత్రి భాయ్ మరియు ఇతర ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# కర్నూలు నగరంలో టీడీపీ నూతన జిల్లా పార్టీ కార్యాలయానికి భూమి పూజ



కర్నూలు ప్రతినిధి మే 6 యువతరం న్యూస్:సి.క్యాంప్ లోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ ప్రాంగణంలోని భూమిపూజ చేసిన టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ,మాజీ మంత్రి కేఈ ప్రభాకర్, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, టీడీపీ సీనియర్ నాయకులు శ్రీరామనగరు కస్టర్ ఇంచార్జ్ ఎం ప్రవీణ్ కుమార్ జోలాపురం 18 వ వార్డు ఇంచార్జ్ శ్రీనివాస్ గౌడ్ టిడిపి నాయకులు సునీల్ టిడిపి నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మంత్రి టీజీ భరత్ కర్నూల్ అభివృద్ధి చేపడుతున్నారని టిడిపి ఆఫీస్ కోసం చాలా కృషి చేశారని నారా చంద్రబాబు నాయుడుకి లోకేష్ కి టీజీ భరత్ కి కర్నూల్ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు.

# ఆల్ హెల్త్ ఇండికేటర్స్ పైన జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి రివ్యూ.



కర్నూలు ప్రతినిధి మే 6 యువతరం న్యూస్ : బుధవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. వై. కామేశ్వర ప్రసాద్ మరియు ప్రోగ్రాం ఆఫీసర్స్ ఆధ్వర్యంలో ఆల్ హెల్త్ ఇండికేటర్స్ పైన జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి రివ్యూ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి.ఎల్ .టి. ఓ డా. ఎల్. భాస్కర్, డిస్టిక్ మలేరియా ఆఫీసర్(డిఎంఓ) టి.వెంకటేష్ , డి.పి.ఓ డా. శైలేష్ కుమార్ , ఎన్టీఆర్ ఆరోగ్య సమన్వయకర్త (ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ కో - ఆర్డినేటర్ ) డా. భాస్కర్ రెడ్డి , డిప్యూటీ డి.ఎం. అండ్. హెచ్. ఓ.(డిప్యూటీ . డిఎంహెచ్ఓ ఆదోని ) డా. సత్యవతి, డిస్టిక్ కో ఆర్డినేటర్ ఒ బ్లైండ్ నెస్ కంట్రోల్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. హిమబిందు , న్యూక్లియర్ మెడికల్ ఆఫీసర్ డా. మల్లేశ్వర్ రెడ్డి, డిస్టిక్ సర్వేలెన్స్ ఆఫీసర్(డిఎస్ఓ) డా. విశ్వేశ్వర్ రెడ్డి, (పిఓ ఎన్ సిడి ఆర్ బి ఎస్ కే కోఆర్డినేటర్ డా.మహేశ్వర్ ప్రసాద్ , డిస్టిక్ స్టాటస్టికల్ ఆఫీసర్(ఎస్ ఓ) హేమ సుందర్ , డెమో ప్రకాష్ రాజు, డిప్యూటీ డెమో షఫీ వున్నిసా , సిహెచ్ఓ అన్నపూర్ణమ్మ, డిపిఓ విజయరాజు, పాల్గొన్నారు.

# బడి పిలుస్తుంది కార్యక్రమంతో పిల్లల చేరికలకు ఊతం



కర్నూలు ప్రతినిధి మే 6 యువతరం న్యూస్ : కర్నూలు సి . క్యాంప్ పరిధిలోని ప్రైమరీ పాఠశాల పరిధిలో గల శ్రీరామ్ నగర్ మరియు రైతు బజార్ ప్రాంతాల్లో బడి పిలుస్తుంది కార్యక్రమం భాగంగా బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించబడింది. ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి, అర్హత కలిగిన చిన్నారులను ఒకటవ తరగతిలో చేర్పించడం జరిగింది. జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్. సుధాకర్ మాట్లాడుతూ, బడి ఈడు పిల్లలు తప్పనిసరిగా పాఠశాలలో చేరాలని, ఐదు సంవత్సరాలు పూర్తి చేసిన ప్రతి బాలబాలిక ప్రభుత్వ పాఠశాలలో చేరాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులతో ప్రత్యక్షంగా మాట్లాడి, పిల్లల చేరికలను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు చౌడయ్య , రెహమాన్, అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ రఫీ , ఐసిడిఎస్ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులకు పారదర్శక సేవలు అందించడమే లక్ష్యం

## రాజ ముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకం పంపిణీ చేసిన జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్.



కర్నూలు ప్రతినిధి మే 06 యువతరం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూ హక్కులను మరింత భద్రపరచడం, భూములకు సంబంధించి పారదర్శక రికార్డులను అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యంగా రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ తెలిపారు. బుధవారం సి. బెలగల్ మండలం, కొత్తకోట గ్రామం, స్వర్ణ గ్రామ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రైతులకు రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాసుపుస్తకాలను జాయింట్ కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ... రైతులకు భూమిపై పూర్తి హక్కు, భద్రత కల్పించేందుకు ప్రభుత్వం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తోందన్నారు. రాజముద్రతో జారీ చేస్తున్న కొత్త పాసుపుస్తకాలు ప్రభుత్వ ధృవీకరణకు ప్రతీకగా నిలుస్తాయని, భూ రికార్డుల విషయంలో రైతులకు మరింత నమ్మకం కలిగిస్తాయని పేర్కొన్నారు. భూముల వివరాలు స్పష్టంగా, పారదర్శకంగా నమోదు కావడం ద్వారా భవిష్యత్తులో వివాదాలు తగ్గే అవకాశముందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటలక్ష్మి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువత నైపుణ్యాలు పెంచుకుంటే అవకాశాలు అందివస్తాయి.

## సెట్కూరు సీఈఓ డాక్టర్ వేణుగోపాల్.




కర్నూలు ప్రతినిధి మే 06 యువతరం న్యూస్ : జిల్లా యువజన సంక్షేమ శాఖ సెట్కూరు వారి ఆధ్వర్యంలో సర్వోదయ ఐటిఐ కళాశాలలో వ్యక్తిత్వ వికాసం - ఉపాధి అవకాశాలు అనే అంశం పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం లో సెట్కూర్ సీఈఓ డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ... ప్రపంచం వేగంగా మారుతోందని, ఈ మారుతున్న కాలంలో కేవలం డిగ్రీలు కలిగి ఉండటం మాత్రమే సరిపోదని నిజమైన విజయం సాధించాలంటే నైపుణ్యాలు ఉండాలన్నారు. నైపుణ్యాలు అంటే కేవలం ఉద్యోగానికి సంబంధించిన సామర్థ్యం మాత్రమే కాదని అవి మన ఆలోచనలను, మన ప్రవర్తనను, మన పనితీరును, మన భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి అన్నారు. యువతకు అపారమైన శక్తి ఉంది. ఆ శక్తిని సరైన దిశలో వినియోగించగలిగితే, ఏ అడ్డంకీ పెద్దది కాదు. ఒక యువకుడు లేదా యువతి నిరంతరం నేర్చుకునే మనస్తత్వాన్ని పెంచుకుంటే, వారు జీవితంలో ఏ రంగంలోనైనా విజయం సాధించగలరని తీయయచేశారు. కమ్యూనికేషన్ స్కిల్స్, కంప్యూటర్ నైపుణ్యాలు, సమస్య పరిష్కార సామర్థ్యం, నాయకత్వ లక్షణాలు, సమయపాలన, బృందంగా పనిచేయగలగడం వంటి నైపుణ్యాలు ఈరోజు అత్యంత అవసరం అని వివరించారు. ఈ రోజుల్లో కంపెనీలు, సంస్థలు, ప్రభుత్వ రంగాలు కూడా "ఏం చదివారు?" అన్నదానితో పాటు "ఏం చేయగలరు?" అన్నదానికే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నాయన్నారు. నైపుణ్యాలే మన ఆయుధం, ఆత్మవిశ్వాసమే మన బలం, కృషే మన విజయానికి మార్గం అని వివరించారు. సైకాలజిస్ట్ జ్యోతిర్మయి మాట్లాడుతూ యువత ముందుగా తమలోని బలహీనతలను గుర్తించి, వాటిని బలాలుగా మార్చుకోవాలన్నారు. మొబైల్ ఫోన్ను వినోదం కోసం మాత్రమే కాకుండా, నేర్చుకోవడానికి, కొత్త స్కిల్స్ సంపాదించడానికి, ఆన్లైన్ కోర్సులు చేయడానికి ఉపయోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జీవరత్నం, సెట్కూరు సిబ్బంది నిదీశ్, మౌలాలి మరియు అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

# రీ సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించండి

## సర్వేకు ముందు రైతులకు ముందస్తు నోటీసులు అందజేయాలి.

## నిర్దేశించిన సమయంలోపు రీ సర్వే ప్రక్రియ పూర్తి చేయాలి.

## (ఇంచార్జి) జిల్లా కలెక్టర్ నూరుల్ ఖమర్.



కర్నూలు ప్రతినిధి మే 06 యువతరం న్యూస్ : జిల్లాలో 5వ దశలో నిర్వహిస్తున్న రీ సర్వే ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని, సర్వే నిర్వహణకు ముందు రైతులకు ముందస్తు నోటీసులు అందజేయాలని ఇంచార్జి కలెక్టర్ నూరుల్ ఖమర్ పేర్కొన్నారు. బుదవారం కోడుమూరు మండలం ప్యాలకుర్తి గ్రామంలో 5వ దశలో నిర్వహిస్తున్న రీ సర్వే ప్రక్రియను ఇంచార్జి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీ-సర్వే కార్యక్రమాన్ని ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. కోడుమూరు మండలం ప్యాలకుర్తి గ్రామంలో జరుగుతున్న రీ-సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో సందర్శించి భూమి సరిహద్దుల నిర్ధారణ, భూ సంబంధిత రికార్డుల పరిశీలన, రోవర్ యంత్రం పని తీరు తదితర అంశాలను ఇంచార్జి కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రీ-సర్వే బృందాలు నిర్వహిస్తున్న కొలతల విధానం, సాంకేతిక పరికరాల వినియోగం, భూ వివరాల నమోదు ప్రక్రియపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రైతుల భూముల హద్దులు ఖచ్చితంగా నమోదు కావాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం రైతులతో నేరుగా మాట్లాడిన ఇంచార్జి కలెక్టర్...రీ-సర్వే ప్రక్రియకు సంబంధించిన నోటీసులు మీకు అందాయా?, భూ సర్వే తేదీలు మరియు వివరాలు ముందుగానే తెలియజేస్తున్నారా?, అధికారులు మీ సందేహాలకు సమాధానాలు ఇస్తున్నారా? వంటి అంశాలపై ఆరా తీశారు. రైతులకు పూర్తి సమాచారం అందేలా చూడాలని, ప్రతి దశలో పారదర్శకత పాటించాలని అధికారులను ఆదేశించారు. రీ-సర్వే ప్రక్రియ వల్ల భూ వివాదాలు తగ్గి రైతులకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. భూముల సరిహద్దులు శాస్త్రీయ పద్ధతిలో నమోదు కావడం ద్వారా భవిష్యత్తులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని పేర్కొన్నారు. ప్రభుత్వం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భూ రికార్డులను నవీకరిస్తోందని తెలిపారు. కోడుమూరు మండలం ప్యాలకుర్తి గ్రామ పరిధిలో మొత్తం 7,157 ఎకరాల భూమి ఉండగా, సుమారు 2,300 మంది రైతులు ఉన్నారని అధికారులు ఇంచార్జి కలెక్టర్కు వివరించారు. గ్రామంలో రీ-సర్వే ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ సూచించారు. రీ-సర్వే ప్రక్రియకు సంబంధించిన రైతుల ఈ-కేవైసీ నమోదు కార్యక్రమాన్ని ఎలాంటి లోపాలు లేకుండా పకడ్బందీగా నిర్వహించి, ప్రతి అర్హత రైతు వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని ఇంచార్జి కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నాగరాజు, సర్వే సిబ్బంది, గ్రామస్థులు, రైతులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# 'కార్యకర్తల సంక్షేమంలో టిడిపి ముందంజ కుటుంబానికి ఆర్థిక భరోసా"




యాడికి మే 06యువతరం న్యూస్; కార్యకర్తల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు రంగయ్య అన్నారు.యాడికి మండలం గుడిపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఎం.అంకాలు ప్రమాదవశాత్తు మరణించగా ప్రమాద బీమా కింద రూ. 5 లక్షల సాయం భార్య లక్ష్మీదేవి ఖాతాలో జమ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బుధవారం కుటుంబ సభ్యులను వేలూరు రంగయ్య, మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ, మాజీ కన్వీనర్ రుద్రమనాయుడులు కలిసి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమం గురించి మొదట ఆలోచించి అమలు చేసిన పార్టీ దేశంలో ఒక్క టిడిపి మాత్రమే. సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ రూ.5లక్షల ప్రమాద బీమా అందించడం దేశంలో మొదటిసారిగా ప్రారంభించినట్లు తెలిపారు. ఆర్థిక సమస్యలతో కార్యకర్తల పిల్లల చదువులు ఆగిపోతే వారిని చదివిస్తోందని, కార్యకర్తలకు వారి పిల్లలకు విద్య, స్వయం ఉపాధి కల్పించటం, కెరీర్ కౌన్సిలింగ్ అండ్ గైడెన్స్ అందించటం,వృతిపరమైన ఉద్యోగావకాశాలు కల్పించటం జరుగుతొందన్నారు. పార్టీ కష్టసుఖాల్లో పాలు పంచుకుంటున్న కార్యకర్తలందరికీ పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని తెలిపారు. తరువాత తెలుగుదేశం పార్టీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ నుంచి వచ్చిన భీమా చెల్లింపు సమాచార లేఖను లక్ష్మీదేవికి అందజేశారు. ఈ సందర్భంగా తమ కుటుంబాన్ని అదుకున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బాలంజనేయులు, రూపునేని శేఖర్, బొట్టు శేఖర్, సుభాన్, చంద్ర శేఖర్ రెడ్డి,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పామిడిలో ఘనంగా ఉచిత ఖత్నా కార్యక్రమం: 72 మందికి నిత్యవసరాల పంపిణీ



పామిడి, మే 6 యువతరం న్యూస్ : పట్టణంలోని ముస్లిం మైనారిటీల ఆధ్వర్యంలో బుధవారం సేవా దృక్పథంతో నిర్వహించిన ఉచిత ఖత్నా కార్యక్రమం విజయవంతమైంది. స్థానిక షాదీఖానాలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో సుమారు 72 మంది చిన్నారులకు ఉచితంగా ఖత్నా నిర్వహించారు.కేవలం శస్త్రచికిత్సకే పరిమితం కాకుండా, లబ్ధిదారులకు అండగా నిలిచేందుకు నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఖత్నా చేయించుకున్న చిన్నారులకు మరియు వారి కుటుంబాలకు ఉచితంగా అందజేశారు: నిత్యవసర సరుకులు: గోధుమపిండి, బెల్లం, కొబ్బరి. నూతన వస్త్రాల పంపిణీ. అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు.ముస్లిం మైనారిటీ సోదరుల ఐక్యతతో, పేదవారికి అండగా ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. కార్యక్రమంలో నజీర. ఇంతియాజ .కలందర్ . జమీర్ . ఖాజా . షేక్షా. సల్మాన్. హుసేన్. జిలాన్ . శైలు . మన్సూర్ తదితరులు పాల్గొన్నారు

# ఆటో కారు ఢీ



## ఒకరు మృతి

## మరొకరి పరిస్థితి విషమం

పామిడి, మే 6 యువతరం న్యూస్: పట్టణంలోని 44వ జాతీయ రహదారి పెన్నానది వంతెనపై ముం దు వెళ్తున్న ఆటోను వెనుక నుంచి కారు ఢీ కొనడంతో మురళి (50) మృతి చెందగా పుష్పరాజ్ తీవ్రంగా గాయాలపాలైనట్లు పోలీసులు పేర్కొన్నారు. పోలీసుల వివరాల మేరకు... పట్టణంలోని బ్రాహ్మణవీధికి చెందిన మురళి, గార్లదిన్నె మండలం అగ్రహారంకు చెందిన పుష్పరాజ్ ఇద్దరూ ఆటోలో పామిడి నుంచి కల్లూరుకు బయ లుదేరారు. గుత్తి వైపు నుంచి అనంతపురం వైపునకు వెళ్తున్న కారు ఆటోను వెనుక నుంచి ఢీ కొట్టడంతో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఆటోలో ఉన్న మురళి, పుష్పరాజ్ తీవ్రగాయాలపాలయ్యారు. గమనించిన స్థానికులు క్షతగా త్రులను హుటాహుటిన పామిడి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొం దుతూ మురళి మృతి చెందగా, మెరుగైన చికిత్స నిమిత్తం పుష్పరాజ్ను అనంత పురం ఆసుపత్రికి తరలించారు. మృతునికి ఇద్దరు కుమార్తెలు నిర్మల, లావణ్య ఉన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రిలోనే ఉంచారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# నేటి నుంచి ప్రతిష్ఠ మహోత్సవాలు





పామిడి, మే 6 యువతరం న్యూస్: మండలంలోని కాళాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన విశ్వేశ్వర స్వామి దేవాలయంలో గురువారం నుంచి శనివారం వరకూ ప్రతిష్ఠ మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రామస్థులు పేర్కొన్నారు. ప్రతిష్ఠ మహోత్సవాల్లో భాగంగా గురువారం గణపతి పూజ, పుణ్యాహ వాచనం, మంటపారాధన, ఆవాహిత దేవతా రాధన, పంచగవ్య ప్రాసన, జలాధివాసం, అంకురారోపణ, దీక్ష హోమములు, శుక్ర వారం వివిధ హోమాలు, సూత్ర వేషము, పతాక ప్రతిష్ఠా, ధాన్యాధివాసము, స్వామివారి గ్రామోత్సవము, పుష్పాధివాసము, శయ్యాధివాసం, చెక్కభజన, శని వారం విశ్వేశ్వర స్వామి యంత్ర, విగ్రహ మూర్తి ప్రతిష్ఠ, నవగ్రహములు, ధ్వజస్థం భ ప్రతిష్ఠ, కళన్యాసములు, నేత్రోన్మీలనము, పూర్ణాహుతి, స్వామి వారి అలంకార దర్శనము, మహా మంగళహారతి జరుగునట్లు వారు తెలిపారు. అనంతరం భక్తుల కు తీర్థ ప్రసాదాలు వితరణ జరుగును.

# మల్లేనిపల్లిలో గడ్డివామి దహనం: రూ. 2 లక్షల నష్టం



పెద్దవడుగూరు మే 06 యువతరం న్యూస్:మండల పరిధిలోని మల్లేనిపల్లి గ్రామంలో బుధవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు ఘాతుకానికి పాల్పడ్డారు. గ్రామానికి చెందిన నాగార్జున యాదవ్కు చెందిన పశువుల గ్రాసం (పొట్టు వామి)కి దుండగులు నిప్పు పెట్టారు.

**ఘటన వివరాలు:**

పొలంలో నిల్వ ఉంచిన గడ్డివామి ఒక్కసారిగా మంటల్లో చిక్కుకోవడాన్ని గమనించిన స్థానికులు, యజమానికి సమాచారం అందించారు. వెంటనే మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించినప్పటికీ, అప్పటికే గడ్డివాము పూర్తిగా కాలి బూడిదైంది. ఈ అగ్ని ప్రమాదంలో సుమారు రూ. 2 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు బాధితుడు నాగార్జున యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు.ఏడాది పొడవునా పశువుల కోసం దాచుకున్న మేత కాలిపోవడంతో బాధితుడు కన్నీరుమున్నీరవుతున్నారు. పాత కక్షల కారణంగానే ఎవరో కావాలని నిప్పు పెట్టి ఉంటారని గ్రామస్థులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు బాధితుడు సిద్ధమయ్యారు..

# చలో పరేడ్ గ్రౌండ్

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ

## భారీ బహిరంగ సభ

## 10 తారీకు



ములుగు ప్రతినిధి 6 మే యువతరం న్యూస్ : ఏటూరునగరం మండల కేంద్రంలో బిజెపి నాయకులు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది,సమావేశంలో ఈనెల 10 తారీకున పరేడ్ గ్రౌండ్ సికింద్రాబాద్ కు మన ప్రియతమ నేత భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విచ్చేస్తున్నారు, స్టాండ్-అఫ్ ఇండియా కింద తెలంగాణకు 3,500 కోట్లు, 14000 వేలకు పైగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలబ్ది , ఆవిష్కరణలతో దూసుకెళ్తున్న 9000 వేలకు పైగా అంకురాలు ఆ మహనీయునికి స్వాగతం పలుకుతూ,, ఈ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఏటూరునాగారం మండల బిజెపి నాయకులు కోరారు.

# ప్రకృతి వ్యవసాయంలో పి ఎం డి ఎస్ ఫ్రీ మాన్స్యున్ డ్రై సోయింగ్ సాగు





(డోన్ ప్రతినిధి మే 5 యువతరం న్యూస్): డోన్ డివిజన్ డోన్ మండలం పరిధిలో చిన్న మల్కాపురం, గ్రామం నందు ప్రకృతి వ్యవసాయ మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో విత్తన గుళికలు (సీడ్ బాల్స్ ) తయారీ మరియు పీఎం డి ఎస్ (్రతీవ పీర్ -వీశీఅంశీశీఅ మోన్సన్ డ్రై సౌయింగ్) ప్రకృతి వ్యవసాయ రైతు దీ. మహేశ్వరి వ్యవసాయ భూమిలో 30 రకాల విత్తనాలతో విత్తన గుళికలు తయారు చేసి పీఎం డి ఎస్ విత్తడం జరిగింది. ఈ కార్యక్రమం నందు విత్తన గుళికల ప్రాముఖ్యత,పి ఎం డి ఎస్ పద్ధతి ప్రయోజనాలు, తక్కువ ఖర్చుతో సహజ వ్యవసాయం ద్వారా అధిక దిగుబడులు సాధించే అవకాశాలు,నేల ఆరోగ్యం పరిరక్షణ మరియు జీవ వైవిధ్యం పెంపుపై రైతులకు వివరంగా అవగాహన కల్పించటం జరిగినది. వర్షాధార ప్రాంతాలు మరియు నీటి వసతి ఉన్న పొలాలలో ముందస్తుగా విత్తడం ద్వారా మొలకలు మెరుగ్గా రావడం, నేల తేమ సంరక్షణ,పంట స్థిరత్వం పెరగడం, పసుగ్రాసంగా ఉపయోగించటం పాల దిగుబడి పెరిగుతుందివంటి ప్రయోజనాలను రైతులకు వివరించటం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్.నాగరాజు మాట్లాడుతూ.... పి ఎం డి ఎస్ ఫ్రీ మాన్స్యున్ డ్రై సోయింగ్ పంట కాలానికి సంబంధం లేకుండా ప్రధాన పంటకు ముందు 20 నుండి 30 రకాల వివిధ పంటల విత్తనాలను కలిపి వేద జల్లి నాటి సాగు భూమిని సజీవ వెరు వ్యవస్థలో ఎల్లప్పుడూ కప్పబడి ఉండే ప్రక్రియ పిఎండిఎస్ అనే ప్రక్రియ 365 రోజులు భూమి పంటలతో కప్పబడి ఉండాలని వ్యూహంతో ముఖ్య భూమిక పోషిస్తుంది. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఈ పిఎండిఎస్ విధానాన్ని నవధాన్యాల సాగు పద్దతిగా సంబోధించబడుతుది. మామూలు పద్ధతిలో చేసే వ్యవసాయ క్రమంలో దుక్కీ చేసి, ఎరువులు నాటి పంటల మధ్య బీడు పెట్టే ప్రక్రియలో భూమిలో సేంద్రీయ కర్బన శాతం తగ్గుముఖం పడుతుంది.ప్రకృతి వ్యవసాయ పంటలు సాగు సేంద్రియ కర్బనమును పెంచుతుంది.పంటలు కిరణజన్య సంయోక్రియ నుంచి ఆహారాన్ని తయారు చేస్తాయి.అలా తయారు కాబడ్డ ఆహారంలో 30% వరకు వేర్ల ద్వారా శ్రమించబడి నేలపై పొరల మీద ఆధారపడ్డ ఆ సంఖ్యక జీవరాశుల సంఖ్యను పెంపొందిస్తుంది మొక్కలు, వాటి పోషకాలను సరఫరా చేయడానికి సహాయపడుతుంది. పంట కోసిన తర్వాత తదుపరి పంట విత్తు వరకు నేలలోకి కార్బన్, ఆహారం విడుదల చేయడం ఆగిపోతుంది. కాబట్టి ఏడాది పొడవున నిరంతరాయంగా పంటలను పండించడం వల్ల సేంద్రియ కర్బన శాతం సంవత్సరం పొడవున నెలలోకి చేరుతుంది.ప్రతి సీజన్లో పంటల వైవిధ్యాన్ని మెరుగుపరచడానికి, బీడుగా ఉండే భూములను పంటలతో నింపడానికి ఏపీసీన్ప్ ప్రాజెక్టు అనేక ప్రణాళికలను రూపొందించింది. సాధారణంగా వేసవి నెలలో (మార్చి మే జూన్ )పొలాలు బీడుగా ఉంటాయి కాబట్టి పీఎండీఎస్ లోని పలు పంటల ద్వారా ఆదాయం భూమిలో పోషకాల పెంపుదలతో పాటు పశువులకు నాణ్యమైన పచ్చిమిటగా పెంపొందినందుకు కూడా అవకాశం కల్పిస్తుంది అదే విధంగా ఖరీఫ్ పంట తర్వాత మరియు రబీ పంటకు ముందుగా బీటుగా ఉంటే మాసాలలో కూడా పంటల సాగు చేయడానికి ఆర్ డి ఎస్ రబీ పద్ధతి అనువైనది. ఈ పి ఎం డి ఎస్ ఫ్రీ మాన్యువల్ సోయింగ్(నవధాన్యాల) విధానంలో ఈ క్రింద తెలిపిన వివిధ వర్గాలకు చెందిన పలు రకాల పంటల విత్తనాలను ఉపయోగించబడతాయి.ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పశు వైద్యశాల డాక్టర్ ఎస్ గౌసియా బేగం, మరియు పకృతి వ్యవసాయ సిబ్బంది మాస్టర్ ట్రైనర్ రంగ రెడ్డి,రామ్ మద్దయ్య బాలరంగడు,పశు వైద్య సిబ్బంది రఫీ, పాల్గొన్నారు.

# రైతన్న మీకోసం కార్యక్రమంలో,రైతులకు పట్టాదరు పాస్ పుస్తకాలు పంపిణీ







1లక్షా 51వేల కోట్లతో పుట్టపర్తి నియోజకవర్గం లో భారీ పరిశ్రమలు ఏర్పాటు.

త్వరలో 40 వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు.

ఈ రెండేళ్లలో నియోజకవర్గంలో

రూ.85 కోట్లతో పలు అభివృద్ధి పనులు

5వేల మెగా వాట్ల సామర్థ్యంతో ఆమడగూరు మండలంలో

33,వేల ఎకరాల్లో రిలయన్స్ సోలార్,విద్యుత్

ఓడి చెరువు,నల్లమాడ మండ

లంలో 23 వేల ఎకరాల్లో సోలార్ భారీ ప్రాజెక్ట్

వైసీపీ ప్రభుత్వ విధానాల వల్లే రాష్ట్రంలో భూ సమస్యలు.

కుటుంబంలో చిచ్చు రేపేలా

వైసిపి పాలనలో భూ సమస్యలతో ఆస్తి తగాదాలు

భూ తగాదాలు ఉండకూడదు అనే ఉద్దేశంతోనే కూటమి

ప్రభుత్వంలో నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ.

చంద్రబాబుది రైతు సంక్షేమ ప్రభుత్వం.

అమడగూరు మండలంలో 526 మంది రైతులకు నూతన పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేసినఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,

అమడగూరు: మే,06( యువతరం న్యూస్) : అమడగూరు మండలంలోనీ పూలకుంట్లపల్లి ,ఈడిగవారిపల్లి లో బుధవారం రెవిన్యూ అధికారులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా 526 మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. నియోజకవర్గంలో సుమారు రూ.1 లక్షా 51వేల కోట్ల పెట్టుబడులతో భారీ పరిశ్రమలను స్థాపించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. అందులో భాగంగా మే 15న పుట్టపర్తిలో రూ.1 లక్ష కోట్లతో ఏరోనాటికల్ పరిశ్రమకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా శంకుస్థాపన జరగనుందని తెలిపారు. అదేవిధంగా అమడగూరు మండలంలో సుమారు 33 వేల ఎకరాల్లో 5వేల మెగా వాట్ల సామర్థ్యం తో రూ.51 వేల కోట్లతో సోలార్ విద్యుత్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఓడి చెరువు, నల్లమాడ ప్రాంతాల్లో మరో 23 వేల ఎకరాల్లో సోలార్ పవర్ ప్రాజెక్టుల ఏర్పాటుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ పరిశ్రమల ద్వారా దాదాపు 40 వేల మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. గత వైసిపి ప్రభుత్వంలో అమలు చేసిన విధానాల వల్ల భూ సమస్యలు పెరిగాయని విమర్శించారు. రైతుల భూములపై హక్కులు తగ్గేలా చేసిన ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దు చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు తొలి సంతకం చేశారని గుర్తు చేశారు. భూ సమస్యలు లేకుండా రైతులకు భద్రత కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. పేదలకు ఏ సమస్య వచ్చినా చంద్రబాబు నాయుడు ఇంటి పెద్ద కొడుకులా అండగా నిలుస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి సమానంగా అమలు అవుతున్నాయని తెలిపారు. నియోజకవర్గంలో 26 కోట్లతో సిసి రోడ్ల నిర్మాణాన్ని చేపట్టామని తెలిపారు అదే విధంగా మరో 35 కోట్లతో తారు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్లు వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 22 మాసాల్లోనే సుమారు 85 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు నియోజకవర్గంలో చేపట్టినట్లు తెలిపారు. ఆమడ గూరు మండలంలో జెకె పల్లి పంచాయతీలో కందుకూరుపల్లికి వెళ్లే రహదారుల నిర్మాణానికి 1కోటి 14 లక్షలు, పూలకుంట్లపల్లి పంచాయతీలో మద్దేమ్మగుడిపల్లి నుంచి దూదర గట్లపల్లికి రూ.36 లక్షలు, దిన్నేమీద కొత్తపల్లి కు రోడ్డు సౌకర్యం కల్పించామని తెలిపారు. ఇంకా మూడేళ్లలో పుట్టపర్తి నియోజకవర్గంలో 193 చెరువులు, 2 రిజర్వాయర్లను కృష్ణా జలాలతో నింపుతామని హామీ ఇచ్చారు. ప్రతి గ్రామానికి మెరుగైన రహదారి సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. అనంతరం పూలకుంటపల్లిలో 324 మంది రైతులకు ఈడిగవారిపల్లిలో 202 మంది రైతులకు రాజముద్ర కలిగిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతులమీదుగా పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సొసైటీ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, క్లస్టర్ కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నంజప్ప , టీడీపీ యువ నాయకులు శ్యాం బాబు నాయుడు, కుమార్ రెడ్డి, ఫీల్ అసిస్టెంట్ ఏ రామాంజులు, రామాంజుల నాయుడు, శ్రీనివాసులు,చినగానిపల్లి వెంకటరెడ్డి, గోవిందు, రాజారెడ్డి , రమణారెడ్డి, హనుమంతు రెడ్డి, రామచంద్రారెడ్డి ,శాంతమ్మ , రామానాయక్ , మండల తహసిల్దార్ మారుతి ప్రకాష్ ఎంపీడీవో లోకనాథ్ రెడ్డి , మల్లికార్జున్ రెడ్డి వ్యవసాయ అధికారి వెంకటరమణాచారి, హౌసింగ్ ఏఈ శివ, వర్క్ ఇన్స్పెక్టర్ శేఖర్, టిడిపి సీనియర్ నాయకులు, రామచంద్ర, రమణ, రెడ్డప్ప,రెవిన్యూ అధికారులు ఇతర శాఖ అధికారులు ,రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయం శంఖుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి





డోన్ ప్రతినిధి మే 5 యువతరం న్యూస్ : నంద్యాలలో తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయం శంఖుస్థాపన కార్యక్రమమునకు హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి, తెలుగుదేశం యువ నాయకులు ధర్మవరం మన్నె గౌతమ్ కుమార్ రెడ్డి,ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా కు సంబంధించిన మంత్రులు,ఎం.పి, ఎమ్మెల్యేలు,రాష్ట్ర చైర్మన్ లు,సీనియర్ టిడిపి నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా బనగానపల్లెలో ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ నందు అమర్నాథ్ రెడ్డి శ్రీ విద్యా, వివాహమునకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన. ధర్మవరం మల్లె సుబ్బారెడ్డి.

# బోయ పెద్ద స్వాములు కుటుంబానికి సింగపూర్ టేకూరి.నాగేశ్వరరావు తరఫున 5 వేలు ఆర్థిక సహాయం



పాములపాడు(మే-6) యువతరం న్యూస్ :- పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామానికి చెందిన బోయ.పెద్ద స్వాములు అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకుని మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ వారి నివాసానికి వెళ్లి పూలదండ వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు తరఫున 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.పెద్ద స్వాములు మృతి పార్టీకి తీరని లోటని పేర్కొంటూ, ఆ కుటుంబానికి అన్ని విధాలుగా తోడుగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ విషయం తెలుసుకొని సింగపూర్ నుంచి అంతర్జాతీయ సమాజ సేవకుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు కూడా తన ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్నీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శివకుమార్, చిన్నస్వామి ఆచారి, సుబ్బారావు, రత్నాకర్, డీలర్ మధు, జనసేన శేషు, గుర్రప్ప, స్వామినాయుడు, నరేష్, మధుశేఖర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

మానవత్వం చాటుకున్న మాజీ సర్పంచ్ రవీందర్



నాగర్ కర్నూల్ ప్రతినిధి మే 6 యువతరం న్యూస్: లింగాల మండలం అప్పాయిపల్లి గ్రామంలో మానవత్వానికి నిదర్శనంగా నిలిచే విధంగా సేవా కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి చెందిన మృతుడు అతినారపు బాలస్వామి గారి కుటుంబానికి అండగా నిలుస్తూ మాజీ సర్పంచ్ రవీందర్ గారి "మనము -- మన బాధ్యత" కార్యక్రమం ఆధ్వర్యంలో బుధవారం సహాయం అందజేశారు. క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తూ వారికి ధైర్యం చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా 9వ వార్డు సభ్యుడు గోస్కే నరేష్ తన వంతు సహాయంగా 25 కిలోల బియ్యం మరియు రూ.5,000 నగదును అందజేశారు. గ్రామస్థులు కూడా ఈ కార్యక్రమానికి మద్దతుగా నిలిచి బాధిత కుటుంబానికి తోడుగా ఉన్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడిన నాయకులు, ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని, అవసరమైన సహాయం ఎప్పటికప్పుడు అందిస్తామని భరోసా ఇచ్చారు. మాజీ సర్పంచ్ రవీందర్ మాట్లాడుతూ, గ్రామంలో ఎవరైనా ఇలాంటి కష్టాల్లో ఉన్నప్పుడు "మనము -- మన బాధ్యత" కార్యక్రమం ద్వారా సహాయం చేయడం తమ కర్తవ్యమని తెలిపారు. సమాజంలో మానవత్వం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాంచెందర్, 8వ వార్డు సభ్యుడు నెల్లికుదురు నరేష్, 6వ వార్డు సభ్యుడు యాదగిరి సలేశ్వరం, 10వ వార్డు సభ్యుడు రాజు, అలాగే సురేందర్ రావు, శశిధర్, నిరంజన్, గోవర్ధన్, అశోక్, నవీన్, శ్రీశైలం, మహేష్, శేఖర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో ఈ సేవా కార్యక్రమం పట్ల ప్రజలు అభినందనలు వ్యక్తం చేశారు.

# గోవిందపల్లె ప్రీమియర్ క్రికెట్ లీగ్' టోర్నమెంట్ ను,టాస్ వేసి ప్రారంభించిన టీడీపీ నేత గంగదాసరి రవిచంద్రా రెడ్డి



సిరివెళ్ల మే 6 యువతరం న్యూస్ : సిరివెళ్ల మండలం గోవిందపల్లెలో క్రికెట్ సందడి మొదలైంది. స్థానిక యువత ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'గోవిందపల్లె ప్రీమియర్ లీగ్' ఈరోజు అట్టహాసంగా ప్రారంభమైంది...ఈ క్రీడా సంబరాలకు ముఖ్యఅతిథిగా గోవిందపల్లె టీడీపీ నాయకులు గంగదాసరి రవిచంద్రా రెడ్డి విచ్చేశారు. పిచ్‌పై కాయిన్ టాస్ వేసి టోర్నమెంట్‌ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు...అనంతరం అక్కడే ఉండి తొలి మ్యాచ్‌ను ఆసక్తిగా వీక్షించి, క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు. నంద్యాల జిల్లా వాసుల కోసం ప్రత్యేకంగా గోవిందపల్లె స్కూల్ గ్రౌండ్ వేదికగా టెన్నిస్ బాల్‌తో, 10 ఓవర్ల నాకౌట్ పద్ధతిలో ఈ పోటీలను నిర్వహిస్తున్నారు....ఈ టోర్నమెంట్‌కు జిల్లా క్రీడాకారుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఏకంగా 53 జట్లు ఈ పోటీల్లో తలపడేందుకు తరలిరావడంతో గ్రౌండ్ అంతా క్రీడాకారులతో కోలాహలంగా మారింది. హోరాహోరీగా సాగనున్న ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి నిర్వాహకులు ఆకర్షణీయమైన బహుమతులను ప్రకటించారు. ప్రథమ బహుమతిగా 50 వేలు, ద్వితీయ బహుమతిగా 25 వేలు, తృతీయ బహుమతిగా 10 వేల రూపాయలను అందజేయనున్నారు. పక్కా నిబంధనలతో, క్రీడా స్ఫూర్తితో సాగుతున్న ఈ టోర్నీ స్థానిక క్రీడాభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటోంది.

# రైతు సంగ్రామ సభ విజయవంతం

కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించండి

ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు




ములుగు ప్రతినిధి మే 6 యువతరం న్యూస్ : నేడు హన్మకొండలో జరిగిన "రైతు సంగ్రామ సభ"ను అఖండంగా విజయవంతం చేసిన ములుగు జిల్లా రైతు సోదరులకు, పార్టీ కార్యకర్తలకు నాయకులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు,ఈ సభను జయప్రదం చేసేందుకు తరలివచ్చిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను,ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ,,అధికారంలోకి వచ్చే ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ అబద్ధాలని, రైతులను ఆ పార్టీ నిలువునా వంచిస్తోందని విమర్శించారు,కాంగ్రెస్ చేస్తున్న ఈ మోసాలను, వైఫల్యాలను ప్రతి గ్రామంలోని ప్రజలకు, రైతులకు వివరించాలని ఆయన కార్యకర్తలకు, రైతు సోదరులకు పిలుపునిచ్చారు,రైతు బంధు, ఉచిత విద్యుత్ వంటి పథకాలపై కాంగ్రెస్ అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని, బిఆర్ఎస్ పార్టీ హయాంలో జరిగిన నిజమైన అభివృద్ధిని ప్రజల ముందుకు తీసుకెళ్లాలని కోరారు. రైతుల హక్కుల కోసం బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా పోరాడుతుందని స్పష్టం చేశారు,కాకులమర్రి లక్ష్మణ్ బాబు.

# గ్రామములో బెల్ట్ షాపుల జోరు



ములుగు ప్రతినిధి మే 6 యువతరం న్యూస్ : వాజేడు మండలం గ్రామాల్లోబెల్ట్ షాప్ లు ఇచ్చలవిడిగా ఉండడం వలన గ్రామములో యువత మధ్యనికి బానిస అవుతున్నారు, గ్రామములో తరుచు గొడవలకు దారి తీస్తున్నాయి అందువలన జగన్నాధపురం గ్రామములో బెల్ట్ షాప్ ల విక్రయన్ని నిషేదించాలని గ్రామస్థులు వాజెడు మండల సబ్ ఇన్స్పెక్టర్ జక్కుల సతీష్ గ్రామస్తులు వినతి పత్రం ఇచ్చారు, గ్రామస్థులు రసుల, వెంకటమ్మ,పుష్ప,వెంకటి,లేగల పేదబాబు,ఇల్లేందుల పక్కిర్,మాడుగుల జోతి ప్రసాద్,సోమిడి సత్యం,దేవయ్య,రాజు,నాగేష్ ఓంకార్,చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ చట్టాలు గౌరవించండి

రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి

ఏజెన్సీ చట్టానికి విరుద్ధంగా అక్రమ భవనాలకు పర్మిషన్లు ఇవ్వద్దు ఎంపీడీవో జమ్మిలాల్ నాయక్ కి వినతి పత్రం అందజేసిన గొండ్వానా సంక్షేమ పరిషత్




ములుగు ప్రతినిధి మే 6 యువతరం న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలో ఏజెన్సీ చట్టాలు విరుద్ధంగా గిరిజనేతరుల అక్రమ భవనాలకు పర్మిషన్లు ఇవ్వద్దని పూనెం సాయి డిమాండ్ చేశారు,బుధవారం గొండ్వాన సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో 1/70 చట్టానికి విరుద్ధంగా గిరిజనేతరుల అక్రమ భవనాలకు అక్రమ పర్మిషన్లు ఇవ్వద్దని వెంకటాపురం ఎంపీడీవో జమ్మిలాల్ నాయక్ జీఎస్పీ నాయకులు వినతిపత్రం అందజేశారు,ఈ సందర్భంగా జి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర మాట్లాడుతూ,,5 వ షెడ్యూల్ ప్రాంతమైన వెంకటాపురం మండల కేంద్రంలో రోజురోజుకీ విచ్చలవిడిగా ఏజెన్సీ చట్టానికి విరుద్ధంగా అక్రమ భవనాలు నిర్మిస్తున్నారని,అక్రమ భవనాలకు అడ్డుకట్ట వేయాలని,ఏజెన్సీ చట్టాలకు గౌరవించాలను ఎంపీడీవోని కోరారు,పార్లమెంటు చట్టాలకి అధికారులే తూట్లు పొడుస్తున్నారనీ ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు,గ్రామకంఠం భూములను గిరిజనేతరులు ఆక్రమించుకొని,కొత్త నిర్మాణాలు చేస్తుంటే అధికార యంత్రాంగం మాత్రం చోద్యం చూస్తుందా అని ఆయన మండిపడ్డారు, ప్రభుత్వ భూములను కాపాడే బాధ్యత అధికారులదేననీ,5 వ షెడ్యూల్లో పార్లమెంటు చట్టాలైన 1/70. పిసా చట్టాలను అమలు చేయలేని అధికారులను మైదాన ప్రాంతాలకి బదిలీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు, కబ్జా చేసిన గిరిజనేతరులపై 6 ఏ.6బి,ఎస్టీఆర్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్ ఉన్నారు.

# విద్యుత్ షాక్ తో పాడి గేద మృతి



ములుగు ప్రతినిధి మే 6 యువతరం న్యూస్ : ములుగు జిల్లా వాజేడు మండలంలోని జంగాలపల్లి గ్రామానికి చెందిన పూణేశీ ఆదిలక్ష్మి కి సంబంధించిన పాడి గేద బుధవారం మేతమేయడానికి వెళ్ళగా జంగాలపల్లి గ్రామ సమీపంలోని మామిడి తోట దగ్గరలో గాలి దుమారానికి వైర్లు తెగి పడడం వలన విద్యుత్ వైర్లకు తగిలి పాడి గేదె మృతి చెందింది, పాడి గేద విలువ సుమారు 80000 ఉంటుందని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, నష్ట పరిహారంఅందించాలని విద్యుత్ శాఖ అధికారులను కోరారు,

# డోన్ లో చల్లివేంద్రను ప్రారంభించిన డోన్ ఎమ్మెల్యే కోట్ల



(డోన్ ప్రతినిధి మే 5 యువతరం న్యూస్) : డోన్ పట్టణంలోని పాతబస్టాండ్ ప్రాంతంలో డోన్ పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రాఘవేంద్ర గౌడ్,ఆధ్వర్యంలో చల్లివేంద్రం ప్రారంభోత్సవం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, హాజరై చల్లివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ..... ప్రజలకు తాగునీటి సౌకర్యం అందించడం అత్యవసరమని తెలిపారు.వేసవి తీవ్రత దృష్ట్యా ఇలాంటి కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే తెలిపారు.

# హైకోర్టు తీర్పుతో మళ్లీ బాధ్యతలు చేపట్టిన పాలకవర్గం

పిఏసిఎస్ చైర్మన్ జంబుల హనుమంత్ రెడ్డికి ఘన సన్మానం





నాగర్ కర్నూల్ ప్రతినిధి మే 6 యువతరం న్యూస్: లింగాల మండలంలోని అంబటిపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్)లో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. సంఘం అధ్యక్షుడు జంబుల హనుమంత్ రెడ్డి తో పాటు పాలకవర్గ సభ్యులు బుధవారం తిరిగి తమ పదవి బాధ్యతలను స్వీకరించారు. గత నెల 19వ తేదీన సింగిల్ విండో పాలకవర్గాన్ని రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసి ఇన్‌చార్జిలను నియమించిన విషయం తెలిసిందే. అయితే ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పలువురు పాలకవర్గ సభ్యులు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం పాత పాలకవర్గాలను కొనసాగిస్తూ తిరిగి బాధ్యతలు అప్పగించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ తీర్పు నేపథ్యంలో ప్రభుత్వం ఉత్తర్వులు మరియు జిల్లా సహకార సంఘాధికారి ఆదేశాలకు అనుగుణంగా బుధవారం జంబుల హనుమంత్ రెడ్డి నాయకత్వంలోని పాలకవర్గం మళ్లీ బాధ్యతలు స్వీకరించింది. ఈ సందర్భంగా చైర్మన్ హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ తిరిగి బాధ్యతలు చేపట్టడం పట్ల ఆనందంగా ఉందని, రైతుల సంక్షేమం కోసం మరింత కృషి చేస్తామని తెలిపారు. రైతులకు అవసరమైన రుణ సౌకర్యాలు, ఎరువులు, విత్తనాల సరఫరా వంటి సేవలను సమర్థంగా అందించేందుకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. అలాగే సంఘం అభివృద్ధికి సభ్యుల సహకారం ఎంతో అవసరమని, అందరూ కలిసి పనిచేస్తే మరింత మంచి ఫలితాలు సాధించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన జంబుల హనుమంత్ రెడ్డిని రైతులు, మాజీ సర్పంచ్ కోనేటి తిరుపతయ్య, పలువురు నాయకులు ఘనంగా సన్మానించారు. పూలమాలలు వేసి, శాలువాలు కప్పి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు, సంఘ సభ్యులు, గ్రామ ప్రముఖులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

# జనగణన ను సకాలంలో పూర్తి చేయాలి

తాసిల్దార్ ఉమారాణి



కొత్తపల్లి మే 6 యువతరం న్యూస్: జనగణనను అధికారులు, ఎన్యుమరేటర్లు సమన్వయంతో పనిచేసే సకాలంలో పూర్తి చేయాలని తాసిల్దార్ ఉమారాణి సూచించారు. ఆమె బుధవారం మండల కేంద్రం కొత్తపల్లి తాసిల్దార్ కార్యాలయంలో అధికారులు మరియు ఎన్యుమరేటర్ల తో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి డిజిటల్ పద్ధతిలో జనగణన ప్రక్రియను పారదర్శకంగా మీరు ఇంకా సమయంలో పూర్తి చేయాల అన్నారు. 33 అంశాలపై సమగ్ర సమాచారం సేకరించా లని తెలిపారు. మొదటి దశలో నివాస గృహాలతో పాటు అన్ని రకాల భవనాలు, కుటుంబ వివరాలను, రెండో దశలో వ్యక్తిగత వివరాల సేకరణ ఉంటుందన్నారు. అధికారులు, ఎన్యుమరేటర్లు సమన్వయంతో పనిచేయాలని మే 31 లోపు సర్వే పూర్తి చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మేరీ ,డిప్యూటీ తాసిల్దారులు అరుణ, పెద్దన్న డిప్యూటీ ఎంపీడీవో సుబ్బారావు వీఆర్వోలు శేఖర్ సూపర్వైజర్లు మరియు ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

# మహిళల రక్షణే లక్ష్యం..

దేవనకొండ సీఐ వేణుగోపాల్..



దేవనకొండ మే 06 యువతరం న్యూస్ : మహిళలపై జరుగుతున్న నేరాలు, దొంగతనాల నివారణపై అవగాహన కల్పించేందుకు దేవనకొండ పోలీస్ శాఖ ప్రత్యేక సదస్సును నిర్వహిస్తోంది. గురువారం దేవనకొండ గ్రామంలోని సొసైటీ ఫంక్షన్ హాల్‌లో ఈ కార్యక్రమం జరగనుంది. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా కర్నూలు జిల్లా ఎస్పీ, పత్తికొండ డిఎస్పీ హాజరుకానున్నారు. మహిళల భద్రత, జాగ్రత్తలు, చట్టపరమైన రక్షణలపై అధికారుల ద్వారా అవగాహన కల్పించనున్నారు. కావున దేవనకొండ మండలంలోని మహిళలు ఈ సదస్సుకు తప్పనిసరిగా హాజరుకావాలని పోలీస్ అధికారులు కోరారు. సాయంత్రం 4 గంటలలోపు సొసైటీ ఫంక్షన్ హాల్‌కు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు సహకరించి మహిళలను పెద్ద సంఖ్యలో పాల్గొనేటట్లు చూడాలన్నారు.

# రికార్డులను పరిశీలించిన తహసిల్దార్



వెల్దుర్తి మే 6 యువతరం న్యూస్ : మండల కేంద్రమైన వెల్దుర్తి మేజర్ పంచాయతీ ప్రత్యేక అధికారిగా తహసిల్దార్ చంద్రశేఖర వర్మ నియమించబడిన విషయం తెలిసింది. ఈ నేపథ్యంలో ఆయన బుధవారం స్థానిక మేజర్ పంచాయతీలో రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ ఈవో లక్ష్మీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి కర్నూలు జిల్లాలో తొలి ఐ ఎస్ ఓ సర్టిఫికేషన్ పొందిన పసుపల గ్రామపంచాయతీ

పసుపుల గ్రామం రాష్ట్రంలోనే ఐఎస్ఓ సర్టిఫికెట్ పొందిన 18వ గ్రామపంచాయతీ గా రికార్డు



కోడుమూరు మే 6 యువతరం న్యూస్ : కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ ఆదేశాలతో, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ శ్రీ కృష్ణ తేజ, ఐఏఎస్ గారి మార్గదర్శకత్వంలో రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి రెండు చొప్పున 52 గ్రామపంచాయతీలు ఐఎస్ఓ సర్టిఫికేషన్ కొరకు ఎంపిక చేయబడ్డాయి. ఇందులో భాగంగా మొదటి విడతలో 24 పంచాయతీలకు సర్టిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయుటకు ఎంపిక జరిగింది. ఈ క్రమంలో పసుపుల గ్రామపంచాయతీ రాష్ట్రంలోని 13,326 గ్రామపంచాయతీలలో ఐఎస్ఓ సర్టిఫికేషన్ పొందిన 18వ పంచాయతీగా నిలిచి, ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఈ ఘనత సాధించిన తొలి గ్రామపంచాయతీగా చరిత్ర సృష్టించింది. గ్రామపంచాయతీ అందిస్తున్న నిర్దిష్ట కాలమాన సేవలు, సమర్థవంతమైన నిర్వహణ, పారదర్శక పాలనతో పాటు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమాలు ఐఎస్ఓ ప్రమాణాలకు అనుగుణంగా ఉండటంతో ఈ గుర్తింపు లభించింది. ఈ సర్టిఫికేషన్ ప్రక్రియలో టి క్యూ ఎస్ సంస్థ నుంచి సీఎం ప్రేమానంద్ గారు ఆడిటర్‌గా వ్యవహరించగా, పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయం నుంచి శ్రీ ఇమామ్ గారు, శ్రీ సాయి కృష్ణ గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కోడుమూరు శాసనసభ్యులు శ్రీ బొగ్గుల దస్తగిరి గారు, పసుపుల గ్రామపంచాయతీ అందిస్తున్న సేవలను ప్రశంసించారు. తమ స్వగ్రామమైన పసుపుల ఈ స్థాయిలో గుర్తింపు పొందడం గర్వకారణమని, ఉమ్మడి జిల్లాలో తొలి ఐఎస్ఓ గ్రామపంచాయతీగా నిలవడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీ జి. భాస్కర్ గారు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మాజీ సర్పంచ్ శ్రీమతి బొగ్గుల శీలమ్మ గారు, ప్రత్యేక అధికారి శ్రీ జి. రఘునాథ్ గారు, రిటైర్డ్ డిప్యూటీ ఎంపీడీవో శ్రీ వి. జేమ్స్ కృపావరం గారు, పంచాయతీ అభివృద్ధి అధికారి శ్రీ వై. హేమంత్ కుమార్ రెడ్డి గారు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రీ సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించండి జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్

సర్వేకు ముందు రైతులకు ముందస్తు నోటీసులు అందజేయాలి

నిర్దేశించిన సమయంలోపు రీ సర్వే ప్రక్రియ పూర్తి చేయాలి

కోడుమూరు మే 6 యువతరం న్యూస్ : జిల్లాలో 5వ దశలో నిర్వహిస్తున్న రీ సర్వే ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని, సర్వే నిర్వహణకు ముందు రైతులకు ముందస్తు నోటీసులు అందజేయాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ పేర్కొన్నారు. బుధవారం కోడుమూరు మండలం ప్యాలకుర్తి గ్రామంలో 5వ దశలో నిర్వహిస్తున్న రీ సర్వే ప్రక్రియను జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీ-సర్వే కార్యక్రమాన్ని ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. కోడుమూరు మండలం ప్యాలకుర్తి గ్రామంలో జరుగుతున్న రీ-సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో సందర్శించి భూమి సరిహద్దుల నిర్ధారణ, భూ సంబంధిత రికార్డుల పరిశీలన, రోవర్ యంత్రం పని తీరు తదితర అంశాలను జేసీ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రీ-సర్వే బృందాలు నిర్వహిస్తున్న కొలతల విధానం, సాంకేతిక పరికరాల వినియోగం, భూ వివరాల నమోదు ప్రక్రియపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రైతుల భూముల హద్దులు ఖచ్చితంగా నమోదు కావాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం



రైతులతో నేరుగా మాట్లాడిన జాయింట్ కలెక్టర్...రీ-సర్వే ప్రక్రియకు సంబంధించిన నోటీసులు మీకు అందాయా?, భూ సర్వే తేదీలు మరియు వివరాలు ముందుగానే తెలియజేస్తున్నారా?, అధికారులు మీ సందేహాలకు సమాధానాలు ఇస్తున్నారా? వంటి అంశాలపై ఆరా తీశారు. రైతులకు పూర్తి సమాచారం అందేలా చూడాలని, ప్రతి దశలో పారదర్శకత పాటించాలని అధికారులను ఆదేశించారు. రీ-సర్వే ప్రక్రియ వల్ల భూ వివాదాలు తగ్గి రైతులకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. భూముల సరిహద్దులు శాస్త్రీయ పద్ధతిలో నమోదు కావడం ద్వారా భవిష్యత్తులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని పేర్కొన్నారు. ప్రభుత్వం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భూ రికార్డులను నవీకరిస్తోందని తెలిపారు.



కోడుమూరు మండలం ప్యాలకుర్తి గ్రామ పరిధిలో మొత్తం 7,157 ఎకరాల భూమి ఉండగా, సుమారు 2,300 మంది రైతులు ఉన్నారని అధికారులు జాయింట్ కలెక్టర్‌కు వివరించారు. గ్రామంలో రీ-సర్వే ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. రీ-సర్వే ప్రక్రియకు సంబంధించిన రైతుల ఈ-కేవైసీ నమోదు కార్యక్రమాన్ని ఎలాంటి లోపాలు లేకుండా పకడ్బందీగా నిర్వహించి, ప్రతి అర్హత రైతు వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని జేసీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నాగరాజు, సర్వే సిబ్బంది, గ్రామస్థులు, రైతులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# 'రెవెన్యూ సమస్యలకు గ్రామాల్లోనే పరిష్కారం కోసం ఒక నెల ఒక గ్రామం నాలుగు పర్యటనలు కార్యక్రమం ప్రారంభం

జిల్లాలో గురువారం నుంచే ఈ కార్యక్రమం అమలుకు శ్రీకారం.

గ్రామాలను 'రెవెన్యూ ఫిర్యాదుల రహిత గ్రామాలు'గా మార్చడమే కార్యక్రమం లక్ష్యం.

ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి.

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.

కర్నూలు ప్రతినిధి మే 06 యువతరం న్యూస్ : గ్రామాలను 'రెవెన్యూ ఫిర్యాదుల రహిత గ్రామాలు'గా మార్చడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఒక నెల - ఒక గ్రామం - నాలుగు పర్యటనలు కార్యక్రమం అమలు చేస్తోందని, జిల్లాలో ఈ కార్యక్రమం రేపటి గురువారం నుంచే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో భూసమస్యలను సత్వరంగా, నాణ్యమైన పరిష్కారం చూపేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల గురువారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సర్వే పూర్తయిన గ్రామాలు లేదా భూ సమస్యలు ఎక్కువగా ఉన్న గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. తహసిల్దార్, ఎంపీడీవో, ఏఈ పిఆర్, ఏఈ హౌసింగ్, ఏ ఈ జల వనరుల శాఖ, ఏఈ ఆర్డబ్ల్యూఎస్, ఎండోమెంట్స్, అటవీ శాఖ తదితర మండల స్థాయి అధికారులంతా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందులో భాగంగా మొదటి గురువారం ప్రజల నుండి వినతులను స్వీకరించడంతో పాటు ప్రభుత్వ భూములను పరిశీలించడం, విచారణలు చేపట్టడం, నోటీసులు అందచేయడం వంటి ప్రక్రియలను నిర్వహించాలని తెలిపారు. రెండవ గురువారం మొదటిసారి స్వీకరించిన అర్జీలను పరిష్కరించడం, కొత్తగా వినతులు తీసుకోవడం చేయాలన్నారు. గురువారం గత రెండు గురువారాల్లో స్వీకరించిన వినతుల పరిష్కారం గురించి, విచారణలు, ఉత్తర్వుల గురించి ప్రజలకు తెలియపరచడం చేయాలన్నారు. నాలుగవ గురువారం గత మూడు గురువారాల్లో ఏమేమి సమస్యలను పరిష్కరించారన్న వివరాలను గ్రామ సభ నిర్వహించి ప్రజలకు వివరించాలని కలెక్టర్ ఆదేశించారు. భూ సమస్యల సత్వర పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఒక నెల- ఒక గ్రామం- నాలుగు పర్యటనలు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# పీఎం కిసాన్‌పై బిగ్ అప్‌డేట్ 23వ విడత వచ్చేది అప్పుడే డబ్బులు పడాలంటే ఇలా చేయండి

పీఎం కిసాన్ 23వ విడత జూలైలో విడుదలయ్యే అవకాశం ఉంది. ఈ నిధులు పొందాలంటే లబ్ధిదారులు తమ మొబైల్ నంబర్‌ను తప్పనిసరిగా అప్‌డేట్ చేసుకోవాలి. మీ నెంబర్ అప్‌డేట్ చేయకపోతే 23వ విడత సాయం అందకపోవచ్చు. కాబట్టి ఇంట్లో కూర్చొని ఆన్‌లైన్‌లోనే మొబైల్ నెంబర్ ఎలా అప్‌డేట్ చేసుకోవాలో చూద్దాం. దేశంలోని రైతన్నలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో పీఎం కిసాన్ పథకం కింద ఏడాదికి రూ.6వేల పెట్టుబడి సాయాన్ని అందిస్తున్న విషయం అందరికి తెలిసిందే. అయితే ఇప్పటికే ఈ పథకం కింద ప్రభుత్వం 22వ విడతల్లో రైతుల ఖాతాల్లో నిధులు జమ చేసింది. గత నెల 13నే గౌహతిలో ప్రధాని మోదీ 22వ విడత విడుదల చేశారు. దీంతో ఇప్పుడు రైతులంతా 23వ విడత కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సాధారణంగా, ఈ పథకం కింద ప్రతి 4 నెలలకు ఒకసారి రైతుల ఖాతాల్లో విడుదలవుతాయి. 22వ విడత మార్చిలో వచ్చింది కాబట్టి, 23వ విడత జూలైలో వచ్చే అవకాశం ఉంది. అయితే ప్రభుత్వం నుంచి వచ్చే పెట్టుబడి సాయం మీరు పొందాలంటే మీ మొబైల్ నంబర్ అప్‌డేట్‌గా ఉండటం చాలా ముఖ్యం. లేకపోతే మీ ఈ సారి డబ్బులు అంతనట్టే. కాబట్టి ఆన్‌లైన్‌లో మొబైల్ నెంబర్ ఎలా అప్‌డేట్ చేసుకోవాలో చూద్దాం..

ఆన్‌లైన్‌లో మొబైల్ నంబర్ అప్‌డేట్ చేసే విధానం

మీ మొబైల్ నంబర్ మీ ఆధార్ కార్డుతో లింక్ అయి ఉంటే, మీరు సులభంగా ఇ-కేవైసీ ద్వారా నంబర్ మార్చుకోవచ్చుముందుగా కిసాన్ అధికారిక ఆప్షన్‌పై క్లిక్ చేయండి అక్కడ మీ 12 అంకెల ఆధార్ నంబర్‌ను నమోదు చేసి సెర్చ్‌పై పై క్లిక్ చేయండి. ఇప్పుడు మీరు అప్‌డేట్ చేయాలనుకుంటున్న కొత్త మొబైల్ నంబర్‌ను ఎంటర్ చేయండి.




గెట్ ఓటీపీ పై క్లిక్ చేస్తే, మీ మొబైల్ నంబర్‌కు వచ్చే ఓటీపీని ఎంటర్ చేసి సబ్మిట్ చేయండి.

అంతే వెరిఫికేషన్ పూర్తయిన తర్వాత మీ నంబర్ అప్‌డేట్ అవుతుంది.

ఇలా కూడా అప్‌డేట్ చేసుకోవచ్చు

జూజ సెంటర్: ఒకవేళ మీకు ఆన్‌లైన్‌లో చేయడం వీలుకాకపోతే, మీ దగ్గర్లోని సీఎస్‌సీ సెంటర్‌కు వెళ్లి అక్కడ అప్‌డేట్ చేసుకోవచ్చు. అక్కడ బయోమెట్రిక్ ద్వారా మీ ఇ-కేవైసీ పూర్తి చేసి, కొత్త నంబర్‌ను అప్‌డేట్ చేసుకోవచ్చు.

# విశ్వ బంధువే.. కానీ ఒంటరి!



మార్చి 10 నాటి బీజేపీకి సంబంధించిన ఒక సోషల్ మీడియా పోస్టులో ఇలా ఉంది. భారత ఇమేజ్‌ను ప్రధాని మోదీ ప్రపంచ స్థాయికి తీసుకెళ్తున్నారని, అనన్యసామాన్యమైన గ్లోబల్ గుర్తింపుతో భారతదేశాన్ని ఆయన నడిపిస్తున్నారని, మోదీకి 20కి పైగా ప్రతిష్టాత్మక అంతర్జాతీయ పురస్కారాలు లభించడం ఆయన నాయకత్వానికే కాదు, ప్రపంచ వేదికపై 140 కోట్ల మంది భారతీయులకు దక్కిన గౌరవమని ఆ పోస్టులో బీజేపీ రాసుకొచ్చింది. సంక్షిప్తంగా చెప్పాలంటే.. మోదీ ప్రపంచవ్యాప్తంగా మిత్రులను, పురస్కారాలను, ప్రశంసలను సంపాదించి, వివిధ దేశాల ప్రభుత్వాధినేతలతో సమావేశమవడం, ఫొటోలు దిగడం ద్వారా 140 కోట్ల మంది భారతీయులు గర్వపడే పనిచేశారని, తద్వారా ప్రపంచ యవనికపై ప్రతి భారతీయుడి గౌరవం ఇనుమడించిందని, మోదీ విదేశీ పర్యటనలు, అక్కడ ఆయన చేసే కార్యక్రమాల పట్ల భారతీయులు గర్వపడాలన్నది ఆ పోస్ట్ సారాంశం. సరిగ్గా రెండు నెలల తర్వాత మే 10న 55 ఏండ్ల కిందటి ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. విదేశీ శక్తులతో భారత ప్రధాని ఎలా వ్యవహరించాలో హిందూ జాతీయవాదులకు తెలియజేయడమే ఈ వీడియో ప్రధాన ఉద్దేశం. 'మూణ్నాలుగు వేల మైళ్ల దూరంలో ఉన్న ఏ దేశమైనా సరే వర్ణాధిపత్యం ఆధారంగా భారతీయులకు ఆదేశాలిచ్చే కాలం చెల్లింది' అని 1971లో అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్‌కు నాటి ప్రధాని ఇందిరాగాంధీ చెప్పిన సందేశం ఆ వీడియోలో ఉంది. అమెరికా, చైనా హెచ్చరికలను సైతం ధిక్కరించి పాకిస్థాన్ విభజనకు కారణమైన యుద్ధాన్ని ఇందిరాగాంధీ ఎలా కొనసాగించారన్న విషయాన్ని మోదీ విమర్శకులు ఈ వీడియోలో ప్రముఖంగా చూపించారు.

మే 10న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ప్రధాని మోదీకి అత్యంత ఇబ్బందికరమైన పరిణామాల్లో ఒకదాన్ని సృష్టించారు. భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణను భారత్ కంటే ముందు ప్రకటించడమే కాదు, కాల్పుల విరమణ ఘనత తనదేనని కూడా ట్రంప్ చెప్పారు. అది కూడా వాణిజ్యం నిలిపివేస్తాననే బెదిరింపుల ద్వారా ఇరు దేశాలను ఒప్పించానని ఆయన పేర్కొన్నారు. మోదీ హయాంలో భారత స్థాయి పెరుగుదలను హిందూ జాతీయవాద సంస్థలు రాజకీయ లబ్ధి కోసం బాగా ఉపయోగించుకున్నాయి. 2023లో అవిశ్వాస తీర్మానంపై పార్లమెంట్‌లో చర్చ సందర్భంగా భారతదేశంపై అంతర్జాతీయంగా నమ్మకం పెరిగిందని మోదీ స్వయంగా చెప్పారు. తత్ఫలితంగా భారతీయుల్లోనూ విశ్వాసం పెరిగిందని ఆయన అన్నారు. 2024లో ప్రధాని మోదీ జోక్యం కారణంగా రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కొంతకాలం ఆగిందని, తద్వారా భారతీయ విద్యార్థులను తరలించేందుకు వీలు కలిగిందని బీజేపీ నేతలు ప్రకటించారు. అయితే, భారత్-పాకిస్థాన్ యుద్ధాన్ని ఆపివేసిన ఘనత తనదేనని ట్రంప్ ప్రకటించడంపై సోషల్ మీడియాలో ఎన్నో మీమ్స్ పేలాయి. వీటిని లక్షల మంది షేర్ చేశారు కూడా. భారతదేశ విధానాలు, నిర్ణాయక స్వాతంత్ర్యంపై ప్రశ్నించే అవకాశాన్ని ఈ ఘటన విపక్షాలకు కల్పించింది మోదీ హయాంలో భారత్ విశ్వబంధుగా ఎదిగిందని బీజేపీ ప్రచారం చేసుకున్నప్పటికీ, ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి తర్వాత మోదీ మిత్రులు లేనివాడిగా, ఒంటరిగా కనిపించారు. పలు దేశాలు, కూటములు ఉగ్రదాడిని ఖండించి, భారతదేశానికి సంఘీభావం ప్రకటించాయి. కానీ, పాకిస్థాన్ పేరెత్తకుండా ఉగ్రవాదులకు ఆశ్రయం ఇస్తున్నట్టు ఆరోపించాయి. 2014 నుంచి ప్రధాని మోదీ 151 విదేశీ పర్యటనలు చేశారని, 72 దేశాలను సందర్శించారని, అమెరికాను పది సార్లు సందర్శించారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పేర్కొన్నారు. అయినప్పటికీ, మోదీ ప్రభుత్వ విదేశాంగ విధానం కారణంగా మన దేశం ఒంటరిగా మిగిలిపోయిందని ఖర్గే విమర్శించారు.

ట్రంప్ తన మిత్రుడని మోదీ గతంలో స్వయంగా ప్రకటించారు. మతపరమైన వివక్ష, మైనారిటీల అణచివేత లాంటి సున్నితమైన భారతదేశ ఆంతరంగిక వ్యవహారాల్లో ట్రంప్ తక్కువగా జోక్యం చేసుకుంటారని కేంద్ర పాలకులు భావించారు. కానీ, అందుకు విరుద్ధంగా జాతీయ భద్రత, అంతర్జాతీయ వ్యవహారాల్లో వైఖరి వంటి ఎంతో ముఖ్యమైన విషయాల్లో మోదీని ట్రంప్ ఇరుకునపెట్టారు. ట్రంప్ ఉగ్రవాదానికి సహజ వ్యతిరేకి అని భారత హిందూ జాతీయవాదులు భావించారు. ట్రంప్ ముస్లిం వ్యతిరేక ప్రచారాన్ని చూసి వారు అలా భావించి ఉండొచ్చు. అయితే, ట్రంప్ మాత్రం భారత్‌కు కొరుకుడుపడని విధంగా పాకిస్థాన్‌కు ఎక్కువ విలువిచ్చారు. భారత ప్రధాన శత్రువు పాక్ సైన్యాధిపతి అసిమ్ మునీర్‌తో కలిసి ఆయన భోజనం కూడా చేశారు. అయితే, ఈ ఒంటరితనం కాలక్రమేణా మరింత స్పష్టమైంది. ఐరాస భద్రతా మండలి సభ్యులను ఒప్పించడానికి అఖిలపక్ష బృందాలను కేంద్రం పంపినప్పటికీ పాక్‌ను తాలిబన్ ఆంక్షల కమిటీ చైర్మన్, కౌంటర్ టెర్రరిజం కమిటీ వైస్ చైర్మన్‌గా ఎన్నిక కాకుండా ఆపడంలో భారత్ విఫలమైంది. పాకిస్థాన్‌ను ఉగ్రవాద సంస్థలకు ఆశ్రయం ఇస్తున్న దేశంగా ప్రపంచ ముందు ఒంటరిని చేయలేకపోయింది. బదులుగా భారతదేశమే ఒంటరిగా నిలిచినట్టు కనిపిస్తున్నది. భారత్ అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ ఐఎంఎఫ్, ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్‌ల నుంచి పాక్ భారీగా రుణాలను పొందింది. ఉగ్రవాదులకు ఆశ్రయం ఇస్తున్నందుకు పాక్‌ను ప్రపంచవ్యాప్తంగా ఒంటరిని చేయాలని భారత్ భావించింది. కానీ, వాస్తవానికి భారతే ఒంటరైంది. రష్యా నుంచి ముడిచమురు కొనుగోలు విషయంలో పశ్చిమ దేశాల ఆంక్షలను ధిక్కరించడం వల్ల మొదలైన టారిఫ్ యుద్ధం మోదీ-ట్రంప్ బంధాన్ని మరింత సంక్లిష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఆగస్టులో చైనాతో మోదీ స్నేహం చేయాల్సి వచ్చింది. అయితే, గత కొన్నేండ్లుగా భారత హిందూ జాతీయవాదులకు దేశీయ కథనాలు అల్లడంలో చైనాయే ప్రధాన ముడిసరుకుగా ఉన్న విషయం విదితమే. అమెరికా, చైనా వంటి ప్రపంచ శక్తులు మాత్రమే కాదు, ఇతర దేశాలు కూడా భారత్‌ను కాదని పాక్‌కు గట్టి మద్దతుగా నిలిచాయి. మోదీ ప్రభుత్వం ఎప్పటినుంచో చెప్తున్నట్టు గ్లోబల్ సౌత్ గొంతుకగా మారడంలో కూడా భారత్ విఫలమైంది. ఇజ్రాయెల్-గాజా యుద్ధం ప్రపంచ సమస్యగా మారుతున్న సమయంలో దృఢమైన పాలస్తీనా అనుకూల వైఖరి చైనా గ్లోబల్ సౌత్ గొంతుకగా మారడానికి దోహదపడింది. మరోవైపు భారతదేశం తన సాంప్రదాయ పాలస్తీనా అనుకూల వైఖరి నుంచి దూరం జరిగి ఇజ్రాయెల్‌తో సన్నిహిత సంబంధాలను నెరిపింది.

ఇజ్రాయెల్ ఆర్థిక మంత్రి బెజాలెల్‌ను భారత్‌కు ఆహ్వానించడాన్ని సెప్టెంబర్ 9న కేరళ ముఖ్యమంత్రి పినరాయి విజయన్ తీవ్రంగా ఖండించారు. బెజాలెల్‌ను రైట్ వింగ్ తీవ్రవాదిగా, ఇజ్రాయెల్ ఆక్రమణ, విస్తరణవాద ఎజెండాకు ప్రధాన కారకుడిగా విజయన్ వర్ణించారు. గాజాలో మారణహోమం జరుగుతున్న సమయంలో నెతన్యాహు సర్కారుతో ఒప్పందాలు కుదుర్చుకోవడం పాలస్తీనా పట్ల భారత చారిత్రక సంఘీభావానికి తీరని ద్రోహం చేయడమేనని విమర్శించారు. పాలస్తీనా సమస్యకు న్యాయమైన, శాశ్వత శాంతి మార్గం అన్వేషించకుండా ఇజ్రాయెల్‌తో సైనిక, భద్రత, ఆర్థిక సంబంధాలను కొనసాగించడం నీచమని దుయ్యబట్టారు. పశ్చిమ ఆసియాలోని ముస్లిం మెజారిటీ దేశాల పట్ల ఇజ్రాయెల్ వైఖరి భారత్-ఇజ్రాయెల్ దోస్తీకి ఒక కారణమని హిందూ జాతీయవాదులు అనుకోవచ్చు. కానీ, 21వ శతాబ్దంలోనే అత్యంత దారుణమైన మారణహోమం జరుగుతున్న సమయంలో ఆయుధాలు, సాంకేతిక ఒప్పందాలు చేసుకోవడమనేది అన్ని సిద్ధాంతాలను కాలరాయడమే. మోదీ ప్రభుత్వం విదేశాంగ విధాన ప్రాధాన్యాల్లో జాతీయ భద్రత, పొరుగు దేశాలకు అగ్ర పీఠం ఉంటుందని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ గతంలో చెప్పారు. 2019 స్వాతంత్ర్య దినోత్సవ ఉపన్యాసంలో మోదీ కూడా ఇదే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ఉగ్రవాదులకు ఆశ్రయమిచ్చేవారిని, ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే వారిని, ఉగ్రవాదాన్ని ఎగుమతి చేసేవారిని ప్రపంచం ముందు దోషులుగా నిలబెట్టేందుకు భారత్ అన్ని శక్తులను ఏకం చేయాల్సిన అవసరం ఉన్నదని ఆయన పేర్కొన్నారు. సరిహద్దు భద్రత, ఉగ్రవాదంపై పోరు తమ సర్కారు తొలి ప్రాధాన్యమని కూడా అన్నారు. అయితే, వేగంగా మారుతున్న ఈ ప్రపంచంలో భారత శక్తిని మోదీ సర్కారు అతిగా అంచనా వేసిందా? అన్నది ఇక్కడ ప్రశ్న.

### 2025 నాటికి దక్షిణాసియాలో భారత ప్రభావం చాలా తగ్గిపోయింది.

షేక్ హసీనాకు భారత్ మద్దతివ్వడం, ఆమె భారత్‌లో ఏడాదిపాటు ఆశ్రయం పొందడం కారణంగా బంగ్లాదేశ్‌తో సంబంధాలు దాదాపుగా దిగజారాయి. మయన్మార్‌తో సరిహద్దును పంచుకునే మణిపూర్, నాగాలాండ్, మిజోరం రాష్ట్రాల్లో ఫ్రీ మూవ్‌మెంట్ రెజీమ్ (ఎఫ్ఎంఆర్)ను పరిమితం చేయడం, సరిహద్దు వెంబడి కంచె వేయడం, పౌరసత్వంపై విచారణలు వంటి విధానాల మూలంగా మయన్మార్‌తో సంబంధాలు సంక్లిష్టంగా మారాయి. మాల్దీవులు, శ్రీలంకల సంబంధాల విషయంలో భారత్‌కు చైనా తీవ్రంగా పోటీ ఇస్తున్నది. 2015లో రాజ్యాంగ సంక్షోభం తర్వాత నేపాల్‌తోనూ సంబంధాలు క్షీణించాయి. సరిహద్దు వివాదంతో పాటు ప్రపంచవ్యాప్తంగా చైనా ప్రభావం పెరుగుతున్న కారణంగా డ్రాగన్‌తో మళ్లీ మళ్లీ వివాదాలు తలెత్తుతున్నాయి. దక్షిణాసియాలో సమన్వయం కోసం సార్క్‌కు ప్రత్యామ్నాయంగా భారతదేశం సమర్థవంతమైన మరో కూటమిని నిర్మించలేకపోయింది. అయితే చైనా-పాక్-బంగ్లాదేశ్ కూటమిగా ఏర్పడుతున్న సంకేతాలు వెలువడుతున్నాయి. దక్షిణాసియా, మధ్య ఆసియా, ఆఫ్రికాలో చైనా విస్తరణకు బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ (బీఆర్ఐ) సహాయపడుతున్నది. బ్రిక్స్‌లో చైనా ఆధిపత్య శక్తిగా ఉద్భవించింది. చైనాను ఎదుర్కొనేందుకు భారత్ చేసిన క్వాడ్ లాంటి ప్రయత్నాలు ఇంకా ఫలితాలివ్వలేదు. భారత్, ఇజ్రాయెల్, యూఏఈలతో కూడిన ఐ2యూ2 గ్రూప్‌పై సమయం, శక్తి, వనరులను ఇండియా పెట్టుబడిగా పెడుతున్నది. అయితే, ఆర్థిక, సాంకేతిక అంశాల్లో మాత్రమే సహకారం అందిస్తూ, భద్రతా సంబంధిత అంశాలను మినహాయించడం ద్వారా ఇది ప్రారంభమైంది. కరీబియన్ దేశాలతో సంబంధాలను మరింత పెంచుకునేందుకు భారత్ ప్రయత్నిస్తున్నది. అయితే 2025 సెప్టెంబర్‌లో చేపట్టిన ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్ ఇండియా-మిడిల్ ఈస్ట్-యూరప్ ఎకనామిక్ కారిడార్ (ఐఎంఈసీ) వంటి భారత సొంత ప్రయత్నాలు చైనా బీఆర్ఐతో పోలిస్తే చాలా తక్కువనే చెప్పాలి. భారతీయులు తనకు మరో అవకాశమిచ్చారని, ఈ అవకాశం భారత్‌ను విశ్వగురును చేస్తుందని 2019 లోక్‌సభ విజయం తర్వాత గుజరాత్‌లో జరిగిన ఒక ర్యాలీలో మోదీ అన్నారు. క్రమంగా భారత్ తనను తాను విశ్వబంధుగా ప్రచారం చేసుకున్నది. 2023 స్వాతంత్ర్య దినోత్సవ ఉపన్యాసంలో భారత్ గ్లోబల్ సౌత్ గొంతుకగా మారుతున్నదని మోదీ చెప్పారు. ఒక నెల తర్వాత 2023 సెప్టెంబర్ 18న మోదీ పార్లమెంట్‌లో భారతదేశం విశ్వబంధుగా స్థానం సంపాదించుకోవడం గర్వకారణమని, యావత్ ప్రపంచం భారతదేశాన్ని మిత్రుడిగా చూస్తున్నదని తనకు

### తానుగా కితాబిచ్చుకున్నారు.

నిస్సందేహంగా భారత్ జీ20 సదస్సుకు అధ్యక్షత వహించడం గుర్తించదగిన విజయమే. ఆఫ్రికన్ యూనియన్ (ఏయూ)ని శాశ్వత సభ్యుడిగా చేర్చడంతోపాటు గ్లోబల్ సౌత్ గొంతుకగా మారేందుకు భారత్ నిబద్ధతను ప్రదర్శించింది. అయితే, ఇజ్రాయెల్-గాజా, రష్యా-ఉక్రెయిన్ యుద్ధాలు, గ్లోబల్ వార్మింగ్‌ను తీవ్రతరం చేసిన నష్టానికి పశ్చిమ దేశాలు ప్రపంచానికి పరిహారం ఇవ్వడానికి నిరాకరించడం వంటి కీలక అంశాల పట్ల ఎలాంటి వైఖరిని తీసుకోలేకపోవడం భారతదేశ 'విశ్వబంధు' బ్రాండింగ్‌కు ఏమాత్రం సరితూగలేదు. ఐరాస భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కోసం అంతర్జాతీయ మద్దతును కూడగట్టడంలో భారత్ విఫలమవడమూ ఆశ్చర్యం కలిగించలేదు.

## ఉల్లిపాయలను నేరుగా తినడం ఇష్టం లేదా..? అయితే వాటితో టీ ఇలా తయారు చేసి తాగండి.. ఎన్నో లాభాలు కలుగుతాయి..!



ఉల్లిపాయలను మనం రోజువారి ఆహారంలో భాగంగా తింటూనే ఉంటాం. ఉల్లిపాయలను మనం రోజూ కూరల్లో లేదా వివిధ రకాల వంటల్లో వేస్తుంటాం. దీని వల్ల వంటలకు చక్కని రుచి వస్తుంది. ఉల్లిపాయలను కొందరు రోజూ పచ్చిగానే తింటుంటారు. అయితే ఉల్లిపాయలు ఘాటుగా ఉంటాయి కనుక కొందరు పచ్చిగా తినేందుకు ఇష్టపడరు. పైగా ఉల్లిపాయలను తింటే నోరు వాసన వస్తుంది. కనుక ఉల్లిపాయలను తినేందుకు కొందరు ఇష్టపడరు. అయితే ఉల్లిపాయలతో టీ తయారు చేసి తాగవచ్చు. దీంతో అనేక లాభాలు కలుగుతాయి. ఉల్లిపాయలను పచ్చిగా తింటే ఎలాంటి లాభాలు కలుగుతాయో, దీంతో టీ తయారు చేసి తాగినా కూడా అలాంటి లాభాలే కలుగుతాయి. పైగా ఘాటుదనం కాస్త తగ్గుతుంది. నోరు కూడా వాసన రాదు. కనుక ఉల్లిపాయల టీని ఎవరైనా సరే తాగవచ్చు. దీంతో అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

### సీజనల్ వ్యాధులకు చెక్..

ఉల్లిపాయల టీని పలు సంప్రదాయ వైద్య విధానాల్లో ఔషధంగా కూడా ఉపయోగిస్తారు. ఇది గొంతు సమస్యలను తగ్గిస్తుంది. దగ్గు నుంచి ఉపశమనం లభించేలా చేస్తుంది. ఉల్లిపాయల్లో క్వర్సెటిన్, ఇతర యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి కనుక ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ వైరల్ గుణాలను కలిగి ఉంటాయి. ఇవి ఇన్ ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తాయి. దీంతో సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఉల్లిపాయల్లో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. దీని వల్ల శరీరం ఇన్‌ఫెక్షన్లు, వ్యాధులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. దీంతో రోగాల నుంచి త్వరగా బయట పడవచ్చు.


### జీర్ణ వ్యవస్థకు..

ఉల్లిపాయల్లో ఉండే క్వర్సెటిన్ యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటుంది కనుక శరీరంలోని తీవ్రమైన వాపులు సైతం తగ్గిపోతాయి. ముఖ్యంగా కీళ్ల నొప్పులు, ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. కీళ్ల నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఉల్లిపాయల టీ సహజసిద్ధమైన ఎక్స్ పెక్టోరెంట్ గా పనిచేస్తుంది. ఇది గొంతు, ఊపిరితిత్తులలో ఉండే కఫాన్ని తొలగిస్తుంది. దీని వల్ల ఛాతి పట్టేయడం, ముక్కు దిబ్బడ వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. బ్రాంకైటిస్ తగ్గుతుంది. ఉల్లిపాయల టీ జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. అజీర్తిని తగ్గిస్తుంది. ఈ టీ ప్రీ బయోటిక్ ఆహారంగా కూడా పనిచేస్తుంది. దీని వల్ల జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీర్ణ సమస్యలు రాకుండా చేస్తుంది.

### ఎలా తయారు చేయాలి..?

బీపీ ఉన్నవారికి ఉల్లిపాయల టీ ఎంతో మేలు చేస్తుంది. ఉల్లిపాయల్లో ఉండే క్వర్సెటిన్, సల్ఫర్ సమ్మేళనాలు రక్త నాళాలను ప్రశాంతంగా మారుస్తాయి. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. ఇక ఉల్లిపాయల టీని ఎలా తయారు చేయాలో చూద్దాం. ఇందుకు గాను 1 మీడియం సైజ్ ఉల్లిపాయ, 2 నుంచి 3 కప్పుల నీళ్లు, కొన్ని అల్లం ముక్కలు, 2 టీస్పూన్ల తేనె, కొద్దిగా నిమ్మరసం తీసుకోవాలి. ఉల్లిపాయను చిన్న ముక్కలుగా కట్ చేయాలి. పాత్రలో నీటిని పోసి అందులో ఉల్లిపాయ, అల్లం ముక్కలు వేసి నీటిని బాగా మరిగించాలి. స్టవ్‌ను సిమ్‌లో పెట్టి నీళ్లను 10 నుంచి 15 నిమిషాల పాటు మరిగించిన తరువాత ఆ నీళ్లను వడకట్టి అందులో తేనె, నిమ్మరసం కలపాలి. దీంతో ఉల్లిపాయల టీ రెడీ అవుతుంది. దీన్ని గోరు వెచ్చగా ఉన్నప్పుడు తాగేయాలి. ఈ టీని రోజూ ఒక కప్పు మోతాదులో తాగుతున్నా చాలు, అనేక లాభాలు కలుగుతాయి.

# చార్యపాము చావలే!



పడగ నలిగింది కానీ
కర్ర విరగలే పాము చావలే
సరిహద్దుల ఆవల
వీలు చూసుకొని బుస కొడుతున్నది!
మన దురదృష్టమేమంటే
చిత్రమేమంటే పాములు పట్టేవాడు
పాము ఆడించినట్లు ఆడుతున్నాడు
ఇక్కడే పుటి ఇక్కడే పెరిగినా
ఈ మట్టి వాసన అతనికబ్బలే!
అతనిప్పుడు ఏమైనా కావచ్చు
అవకాశం వచ్చింది కదా అని
ప్రాంతాన్ని తల తాకట్టు పెడితే
చరిత్రహీనుల లిస్టులో చేరిపోతాడు!
అరుదైన అవకాశం దొరికినప్పుడైనా
చెట్టంత ఆదర్శంగా ఎదగాలి
పోరు నేలలో మొలకెత్తిన బిడ్డలు
ఎన్నడూ లొంగుబాటును సహించరు
ఈ రోజు నీ మాట చెల్లుబాటు కావచ్చు
చరిత్రకారులకు ఆధారాలతో చిక్కిపోతావు
పాము కుక్క ఎన్నటికీ ఒకటి కాదు
దానికి పగ తప్ప విశ్వాసం ఉండదు
నువ్వు ఎన్ని పాలు తాగించినా
నీవే కాదు ఎవరినైనా
కాటు వేయడం దాని సహజ లక్షణం!
ఇది నీకు పరీక్షా కాలం
నీవు నిటారుగా నిలబడని రోజు
జాతి మొత్తం దుమ్మెత్తి పోస్తుంది!!

## ఎండు మిర్చిని తినవచ్చా..? వీటితో ఎలాంటి లాభాలు కలుగుతాయి..? ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి..?



ఎండు మిర్చిని మనం రోజూ వంటల్లో వేస్తూనే ఉంటాం. వీటితో కూరలు, పచ్చళ్లు చేస్తుంటారు. చారు, రసం వంటి వాటి తయారీలోనూ ఎండు మిర్చిని ఉపయోగిస్తారు. పులిహోరలో వేసే ఎండు మిర్చి ఎంతో రుచిగా ఉంటుంది. ఘాటు కావాలని కోరుకునే వారు ఎండు మిర్చిని ఎక్కువగా తింటుంటారు. ఎండు మిర్చి వేయడం వల్ల వంటకాలకు చక్కని రుచి, రంగు, వాసన వస్తాయి. అయితే ఎండు మిర్చి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఎండు మిర్చిలో క్యాప్సెయిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది మనల్ని ఆరోగ్యంగా ఉంచడంలో, రోగాలను నయం చేయడంలో సహాయం చేస్తుంది. ఎండు మిర్చిని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలు కలుగుతాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. వీటిని తింటుంటే పలు వ్యాధులు నయం అవుతాయని అంటున్నారు.

### బరువు తగ్గేందుకు..

ఎండు మిర్చిలో అధికంగా ఉండే క్యాప్సెయిసిన్ కారణంగా బరువు తగ్గాలనుకునే వారికి ఎంతో మేలు చేస్తుంది. క్యాప్సెయిసిన్ వల్ల శరీరం వేడెక్కి మెటబాలిజం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు త్వరగా కరిగిపోతుంది. ఫలితంగా అధిక బరువు వేగంగా తగ్గుతారు. ఆకలి నియంత్రణలో ఉంటుంది. ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అధిక బరువును తగ్గించుకోవాలని చూస్తున్నవారు ఎండు మిర్చిని తింటుంటే ప్రయోజనం ఉంటుంది. ఎండు మిర్చిలో ఉండే క్యాప్సెయిసిన్ కారణంగా నొప్పి నివారిణిగా పనిచేస్తుంది. కనుక ఎండు మిర్చిని తింటే శరీరంలోని నొప్పులు తగ్గుతాయి. ముఖ్యంగా కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది.

### కొలెస్ట్రాల్ స్థాయిలకు..

ఎండు మిర్చిని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. ట్రై గ్లిజరైడ్ స్థాయిలు తగ్గుతాయి. దీని వల్ల రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. గుండె సంబంధిత వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఎండు మిర్చిలో విటమిన్ సి కూడా అధిక మొత్తంలో ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. దీని వల్ల ఇన్‌ఫెక్షన్లు తగ్గిపోతాయి. తెల్ల రక్త కణాల ఉత్పత్తి పెరుగుతుంది. వ్యాధుల నుంచి బయట పడవచ్చు. ఎండు మిర్చిలో విటమిన్ సితోపాటు కెరోటినాయిడ్స్, ఫ్లేవనాయిడ్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధికంగానే ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. ప్రాణాంతక వ్యాధులు రాకుండా రక్షిస్తాయి. ఎండు మిర్చిని తీసుకోవడం వల్ల జీర్ణ వ్యవస్థకు రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీని వల్ల జీర్ణ రసాలు ఉత్పత్తి అవుతాయి. దీంతో తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి తగ్గుతుంది.

### జాగ్రత్తలు తప్పనిసరి..

100 గ్రాముల ఎండు మిర్చిలో 318 క్యాలరీల శక్తి ఉంటుంది. పిండి పదార్థాలు 57 గ్రాములు, ఫైబర్ 25 గ్రాములు, ప్రోటీన్లు 12 గ్రాములు, కొవ్వులు 17 గ్రాములు ఉంటాయి. అలాగే విటమిన్లు సి, బి6, ఎలతోపాటు ఐరన్, పొటాషియం వంటి పోషకాలు కూడా అధిక మొత్తంలో ఉంటాయి.

# చూచిరాత.. మెదడుకు మేత!



చూచిరాత అనేది ఒకప్పుడు స్కూల్స్‌లో సర్వసాధారణ విషయం. రోజూ తెలుగు, ఇంగ్లిష్ అవసరమైతే హిందీ చూచిరాత పిల్లలకు హోమ్‌వర్క్‌లో భాగంగా ఉండేది. పరీక్షలో తక్కువ మార్కులు వచ్చినా, క్లాస్ అల్లరి చేసినా ప్రశ్నలకు జవాబులను పదిసార్లో, ఇరవైసార్లో చూసి రాయమనడం శిక్షగా ఉండేది. ఇది తెలియకుండానే పిల్లలను పాఠాలు నేర్చుకునేటట్లు చేసేది. ఇప్పుడు పరిస్థితి మారింది. నోట్ పుస్తకాల స్థానంలో ఫోన్ నోట్స్, ట్యాబ్‌లు వచ్చేశాయి. పిల్లలు రోజూ కాపీ రైటింగ్ రాయడం అనేది తగ్గిపోయింది. దీని ప్రభావం పిల్లలు నేర్చుకోవడంపై పడుతున్నది. పెద్దల మాట చద్దన్నం మూట అన్నట్లుగానే చేత్తో రాయడం అనేది నేర్చుకునే ప్రక్రియను పరిపుష్టం చేస్తుంది. స్మార్ట్‌ఫోన్‌లు, డిజిటల్ టెక్నాలజీతో అలవాటు పడిన ఈ రోజుల్లో చేతితో రాసే పద్ధతి పాతదిగా అనిపించవచ్చు. తరగతిలో నోట్స్ చేతితో రాసుకోవడం మంచిదని అనేక పరిశోధనలు చెబుతున్నాయి. చిన్నపిల్లలకు చేతితో రాయడం నేర్పించడం చాలా అవసరం. ఇటీవల సైంటిస్టులు చేతితో రాయడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. అవి ఇలా ఉన్నాయి. గుర్తించడం సులభం.. ఫ్రాంటియర్స్ ఇన్ సైకాలజీలో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం విద్యార్థులు చేతితో నోట్స్ రాసుకున్నప్పుడు వారి మెదడులోని మోటార్, విజువల్, సెన్సరీ, మెమొరీకి సంబంధించిన భాగాలు ఎక్కువ పని చేస్తున్నాయి. మన చేతి వేళ్లు అక్షరాలను రాసేటప్పుడు మెదడులోని వివిధ భాగాలు చురుకుగా పనిచేస్తాయి. దీంతో అక్షరాలను గుర్తించడం, వాటిని గుర్తుపెట్టుకోవడం సులభం అవుతుంది. బుర్రలో కసరత్తు.. కంప్యూటర్‌లో టైప్ చేసేటప్పుడు, మనం కేవలం లెక్చరర్ చెప్పింది వినకుండా టైప్ చేస్తాం. అప్పుడు మనం విన్న సమాచారాన్ని మెదడులో ప్రాసెస్ చేయడం తక్కువగా ఉంటుంది. చేతితో రాసేటప్పుడు ప్రతి పదాన్ని రాయడం కష్టం. దానివల్ల మనం ముఖ్యమైన పాయింట్లను మాత్రమే ఎంచుకొని వాటిని మనకు ఇప్పటికే తెలిసిన విషయాలతో పోల్చి రాసుకుంటాం. ఇలా చేయడం వల్ల మనం కొత్త విషయాలను సులభంగా అర్థం చేసుకోగలుగుతాం. వేళ్ల కదలిక.. చేతితో రాసేటప్పుడు, మన వేళ్లు అక్షరాలను రాసేటప్పుడు, ప్రతి అక్షరానికి ఒక ప్రత్యేకమైన కదలిక అవసరం.

# ప్రశ్నించడమూ తప్పేనా!

కడుపులో కత్తెర్లు నోట్ల శెక్కరలు అని పెద్దలు ఉత్తగనే అనలేదు. కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలన తీరే అందుకు సజీవ సాక్ష్యం. ఎన్నికలకు ముందు హస్తం నేతలు తియ్యటి మాటలు చెప్పారు. తాము భూమ్మీద కాదు, మాట మీద నిలబడే మనుషులమని అన్నారు. ఆరు గ్యారెంటీలతో పాటు పీసీసీ అధ్యక్షుడి హోదాలో రేవంత్‌రెడ్డి మరో గ్యారెంటీ కూడా ఇచ్చారు. అదే ప్రజాపాలనలో ఎవ్వరైనా ప్రశ్నించొచ్చని. కానీ, నేడు అవేవీ అమలు కావడం లేదు. కాంగ్రెస్ సర్కార్ ఏడాది పాలనే అందుకు రుజువు.ప్రజాపాలనలో ప్రశ్నిస్తే కేసులే కేసులు. 'మాటలు మస్తుగ చెప్తం. కానీ, వాటిని అమలు చేస్తమా? హామీలు అమలు చేయాలని మమ్మల్నే ప్రశ్నిస్తారా? మీరు ప్రశ్నిస్తే మేం ఊరుకుంటమా?' అన్నట్లు ఉంది కాంగ్రెస్ ప్రభుత్వ వ్యవహారశైలి. హస్తం ప్రభుత్వం తప్పులను ఎత్తిచూపుతూ, ఇదేమిటని ప్రశ్నించిన బీఆర్ఎస్ నాయకులపై ఏడాదిలోనే సుమారు 90కి పైగా కేసులు నమోదయ్యాయి. తెలంగాణ ఉద్యమ సమయంలో నాటి ఉమ్మడి ప్రభుత్వమూ ఇంతలా కేసులు పెట్టలేదు. అంతేకాదు, బీఆర్ఎస్ నాయకులను జైలుకు పంపిస్తామని పాలకులు బాహటంగా చెప్తున్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రితో పోటీపడి మరీ మంత్రులు ప్రకటనలు చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ మొన్నటివరకు ప్రజావిజయోత్సవాలు అంటూ హడావుడి చేసింది. కానీ, అధికారంలోకి వచ్చిన నాటి నుంచి గత ప్రభుత్వాన్ని దూషించని రోజు లేదు. సమయం, సందర్భం లేకుండా విమర్శలు, ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. నాయకుల ఇండ్లలో చిన్న శుభకార్యం జరిగినా కూడా కేసులు పెట్టాలని చూస్తున్నారు. ఏదో సాకుతో ఇరుకునపెట్టి, ఇబ్బందుల పాల్జేయాలనేది ఈ ప్రభుత్వ కుట్రలా అనిపిస్తున్నది. అందులో భాగంగానే రైతుల పక్షాన మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులందరిపై కేసులు నమోదు చేశారు. మొన్నటివరకు హరీశ్‌రావుపై కేసులంటూ లీకులిచ్చారు. ఇప్పుడు కేటీఆర్‌పై విచారణ అంటూ హంగామా చేస్తున్నారు. ఇక జైలుకు వెళ్లడం ఖాయమంటూ కాంగ్రెస్ నేతలు జోస్యం చెప్తున్నారు. వారిట్లా చెప్పడం పోలీసులు కేసులు నమోదు చేయడం వెంటవెంటనే జరిగిపోతున్నాయి.తమది ప్రజాపాలన అని చెప్పుకొంటున్న కాంగ్రెస్ నాయకులు అడుగడుగునా రాజ్యాంగస్ఫూర్తిని ఉల్లంఘిస్తున్నారు. పైగా నిత్యం నీతులు చెప్తున్నారు. ఆర్టికల్ 19 ప్రసాదించిన భావప్రకటన స్వేచ్ఛ బహిరంగంగా ఉల్లంఘనలకు గురవుతూనే ఉన్నది. అంతేకాదు, ఆర్టికల్ 14 కూడా దుర్వినియోగం అవుతున్నది. గౌరవంగా, భద్రంగా జీవించే హక్కును మన రాజ్యాంగం ప్రజలకు ప్రసాదించింది. అయినప్పటికీ, హైడ్రా పేరుతో ప్రజల ఆస్తులను ధ్వంసం చేశారు. ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వమే ఇలా చేస్తే ఎవరికి చెప్పుకోవాలి? ఆర్టికల్ 21 ప్రసాదించిన జీవించే హక్కును కూడా కాలరాశారు. లగచర్ల ఘటనే అందుకు నిదర్శనం. ఓటేసిన పాపానికి తాము ఇన్ని ఇబ్బందులు పడాల్సి వస్తోందని, ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని బతకాల్సి వస్తోందని అక్కడి ప్రజలు మీడియా ముఖంగానే చెప్పిన విషయాన్ని తెలంగాణ సమాజం గమనిస్తూనే ఉన్నది.ఇక ఈ ఏడాది పాలనలో ప్రభుత్వ పెద్దలు మాట్లాడిన భాష గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. దుర్భాషా దుర్గంధాన్ని తెలంగాణ ప్రజలు భరిస్తున్నారనే విషయం తేటతెల్లం అయింది. కండ్లు పీకుత, కడుపుల పేగులు తీస్త, కనుగుడ్లతో గోటీలాడుకుంట.. ఈ తరహా భాష సచివుల నోటి నుంచి వచ్చింది. ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన ఆరు గ్యారెంటీల అమలు కంటే విపక్షంపై దుమ్మెత్తిపోయడమే ప్రధాన ఎజెండాగా ఈ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు కనిపిస్తున్నది. అందుకే సమయం, సందర్భం లేకుండా గత ప్రభుత్వ పెద్దలపై దుమ్మెత్తిపోస్తున్నారు. వారి వ్యక్తిగత జీవితంలోకి తొంగిచూస్తున్నారు. మంత్రులు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు.ఏడాదిలోనే కాంగ్రెస్ సర్కార్ చేసిన అప్పులు లక్ష కోట్లను మించిపోయాయి. ఇప్పటివరకు ఒక్క కొత్త పథకమూ ప్రకటించలేదు. పాత వాటికి నిధులు కేటాయించడం లేదు. ఉద్యోగ, ఉపాధి కల్పించకుండా వందల కోట్ల రూపాయల ప్రజాధనం వెచ్చించి మీడియాలో ప్రకటనలు ఇచ్చుకుంటున్నారు. తమ డబ్బా తామే కొట్టుకుంటున్నారు. అంతేతప్ప, పేదల గురించి పాలకులకు సోయి లేదు. ఈ పాలనలో తెలంగాణ సోయి లేదు. తెలంగాణ ఆత్మ లేదు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం ఇసుమంత కూడా లేదని ప్రజలు బాహాటంగా చెప్తున్నారు. కరెంటు, నీళ్లు, ఎరువులు, విత్తనాలు, రైతులకు మద్దతు ధర తదితర అంశాల్లో గడిచిన పదేళ్లలో వచ్చిన మార్పును ప్రజలు గమనించారు. ప్రభుత్వం మారగానే మళ్లీ తమకు మునుపటి కష్టాలు వస్తున్నాయని వేదన చెందుతున్నారు. ప్రజాపాలన అని చెప్తున్నారు కానీ, అక్కడ ప్రజలు లేరు, ప్రజల అభీష్టం అసలే లేదు. కేవలం తామే అన్న రీతిలో జరుగుతున్న పాలన ఉందనేది ప్రజల అనుభవం చెప్తున్న విషయం. మొత్తంగా చెప్పాలంటే కాంగ్రెస్ పాలనలో ప్రజల జీవించే హక్కు, వాక్ స్వాతంత్ర్యపు హక్కు హరించబడుతున్నాయని మాత్రం చెప్పక తప్పదు.

# క్షణకాల తప్పు.. యుగయుగాలకూ శిక్ష



'లంహోంమె ఇతాయెకీ సదియోంమె సజాపాయి'.. క్షణకాలంలో చేసిన తప్పులకు యుగయుగాలు శిక్ష అనుభవించవలసి వస్తుందని దీనర్థం. ఇది ఒక ఉర్దూ నానుడి. ప్రస్తుతం తెలంగాణ ప్రజలు అనుభవిస్తున్న కష్టాలకు ఈ నానుడి అద్దం పడుతుంది. దశాబ్దాల పాటు పోరాటాలు, ప్రాణ త్యాగాలతో తెలంగాణ ప్రజలు స్వీయ అస్తిత్వాన్ని సాధించుకున్నారు. కానీ, గత అసెంబ్లీ ఎన్నికల్లో క్షణికావేశానికి లోనై చేసిన పనికి తన జీవితంలో ఒక్కసారైనా 'జై తెలంగాణ' అనని వ్యక్తిని రాష్ట్ర అత్యున్నత అధికార పీఠంపై కూర్చోబెట్టారు. దాని పర్యవసానంగా నేడు తెలంగాణ స్వీయ అస్తిత్వం, సంస్కృతి, సంప్రదాయాలు ప్రమాదంలో పడ్డాయి.రాష్ట్రంలో కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని శపథాలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. తెలంగాణ సాంస్కృతిక, అస్తిత్వ చిహ్నాలను గుట్టుగా చెరిపివేసే కుట్రకు తెరలేపారు. కేసీఆర్ ముఖ్యమంత్రి పీఠం దిగిపోయిన నాడు ఆంధ్రా పోలీసులు శ్రీశైలం ప్రాజెక్టును కబ్జాపెట్టడంతో మొదలైన ఈ అస్తిత్వ హననం నేటికీ కొనసాగుతున్నది. ఈ ఏడాది వర్షాకాలం తర్వాత శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల నుంచి పోతిరెడ్డిపాడు, సాగర్ కుడి కాల్వ ద్వారా ఏపీ ప్రభుత్వం సుమారు 400 టీఎంసీల నీటిని తరలించుపోయింది. అప్పుడు చేష్టలుడిగిన రేవంత్ సర్కార్ తన తెలివినంతా తెలంగాణ అస్తిత్వ చిహ్నాల మార్పుచేర్పులకు, తన శక్తియుక్తులను ప్రతిపక్ష నాయకులపై కేసులు నమోదు చేసి, వారిని నిర్బంధించడానికి వాడుతూ తెలంగాణ రైతుల అస్తిత్వాన్ని సంక్షోభంలో నెట్టివేసింది.సీఎం రేవంత్ రెడ్డి అల్లుడి ద్వారా తెలంగాణ సచివాలయంలో చొరబడ్డ ఆంధ్రా పైరవీకారులతో రాష్ట్రస్థాయి కార్యాలయాలు కిటకిటలాడుతున్నాయి. ఈ చొరబాటు కేవలం పైరవీకారుల వరకే పరిమితం కాలేదు. రాష్ట్రస్థాయి కీలక పదవులు కూడా చాలా వరకు ఏపీ అధికారులతో నింపుతూ పోతున్నారు. బుద్ధవనం ప్రాజెక్టు పర్యవేక్షకుడిగా మాజీ ఐపీఎస్ అధికారి ఆంజనేయరెడ్డిని, రాష్ట్ర నీటిపారుదల శాఖ సలహాదారుడిగా ఏపీ చీఫ్ సెక్రటరీగా పనిచేసిన ఆదిత్యనాథ్ దాస్‌ను, ఏపీకి చెందిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి శ్రీనివాస్‌రాజును తెలంగాణ ప్రభుత్వ సలహాదారుడిగా, అ య్యదేవర ప్రసన్నకుమార్‌ను అసెంబ్లీ సలహాదారుడిగా, రెడ్కో ఎండీగా అనంతపురానికి చెందిన అని ల వావిల్లను, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీ డైరెక్టర్ జనరల్‌గా నిమ్మగడ్డ రమేశ్‌కుమార్‌లను నియమించడం లాంటివి చూస్తుంటే మళ్లీ 'మా ఉద్యోగాలు మాకు కావాలి' అని తెలంగాణ ఉద్యోగులు ఉద్యమాలు చేయాల్సి వస్తుందేమోనని అనిపిస్తున్నది.తెలంగాణ అధికార చిహ్నం నుంచి ఘనమైన గత చరిత్రకు ఆనవాళ్లయిన చార్మినార్, కాకతీయ కళాతోరణాలను తొలగించే ప్రయత్నం చేసిన రేవంత్ భంగపడ్డారు. ప్రజాగ్రహాన్ని చూసి భయపడ్డారో లేక అధికార చిహ్నాల చట్టం ప్రకారం కేంద్రప్రభుత్వానికి మాత్రమే మార్పుచేర్పులు చేసే అధికారం ఉన్నదనో తెలియదు కానీ, గత కొద్ది రోజులుగా ఆ విషయాన్ని పక్కనపెట్టారు. ఉద్యమ సమయంలో ఎంతోమంది శిల్పులు, చరిత్రకారులు, ఉద్యమకారులు సమాలోచనలు చేసి మన సంప్రదాయం ప్రకారం తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించారు. నరనరాన తెలంగాణ వ్యతిరేకత ఉన్న ముఖ్యమంత్రికి ఆ విగ్రహం నచ్చకపోవడంలో వింతేమీ లేదు. తెలంగాణ తల్లి విగ్రహం ఎమ్మెల్సీ కవితలా ఉన్నదని ఒక మంత్రి సెలవిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ అభివృద్ధి పనిలో చూసినా, ఏ సంక్షేమ పథకంలో చూసినా కాంగ్రెస్ నాయకులకు కేసీఆరే కనిపిస్తున్నారు.ప్రతి నీటి ప్రాజెక్టులో హరీశ్‌రావు కనిపిస్తున్నారు. ఐటీ అభివృద్ధిలో కేటీఆర్ కనిపిస్తున్నారు. ఇప్పుడు మంత్రులకు తెలంగాణ తల్లి విగ్రహంలో కవిత కనిపించడం ఆశ్చర్యకరమేమీ కాదు. హైదరాబాద్‌లో తెలంగాణ కొత్త తల్లిని ప్రతిష్ఠించారు. మరి తెలంగాణలోని పల్లెలు, పట్టణాల్లో ఉన్న వేల తెలంగాణ తల్లి విగ్రహాలను ఏం చేస్తారో కూడా ప్రభుత్వ పెద్దలు చెప్పాల్సిన అవసరం ఉన్నది. కేసీఆర్ మీద అక్కసుతో కొత్త తల్లిని ప్రతిష్ఠించవచ్చు. కానీ, గత 18 ఏండ్లుగా తెలంగాణలోని ప్రతి బిడ్డ మనసులో నాటుకున్న అసలు తెలంగాణ తల్లి రూపాన్ని చెరిపేయడం సాధ్యం కాదన్న విషయాన్ని అస్తిత్వ హననకర్తలు గుర్తిస్తే బాగుంటుంది. తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మ లేకుండా, కొత్త తెలంగాణ తల్లిని తయారు చేసి మన అస్తిత్వాన్ని కబళించే వికృత క్రీడను కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి ప్రజాక్షేత్రంలో అభాసుపాలు కాకతప్పదు.ఈ ఏడాది కాలంలో కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు తప్ప ఒక్క కొత్త పథకానికి శంకుస్థాపన చేయలేదు. 'టీఎస్'ను 'టీజీ'గా మార్చడం, తెలంగాణ తల్లి రూపాన్ని మార్చడం తప్ప ప్రజల బతుకు మార్చేందుకు ముఖ్యమంత్రి ఏమీ చేయలేదన్నది నగ్నసత్యం.అధికారంలోకి వచ్చిన కొత్తలోనే మోదీ ముందు మోకరిల్లి, బడేభాయ్ అని చెప్పిన రేవంత్.. అనేక రంగాల్లో దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉండి ఎన్నో అవార్డులు అందుకున్న తెలంగాణ మాడల్‌ను కాదని గుజరాత్‌లాగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పిననాడే తెలంగాణ అస్తిత్వంపై దాడి మొదలుపెట్టారు. గత 10 ఏండ్లలో రాష్ట్రంలో అడుగుపెట్టని అదానీకి ఎర్రతివాచీ పరిచి తెలంగాణ పరువును గుజరాత్‌కు తాకట్టు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు.చరిత్రకు చెదలు పట్టదు. చెరిపేస్తే కేసీఆర్ లాంటి చరితార్థుల చరిత్ర చెదిరిపోదు. తుగ్లక్ తన రాజధానిని ఢిల్లీ నుంచి దౌలతాబాద్‌కు మార్చి పిచ్చి తుగ్లక్‌గా పేరుపొందాడు. అలాగే ఇలాంటి నిర్ణయాల వల్ల పాలకులకే నష్టమన్న సంగతిని గ్రహించాలి. ఇప్పటికైనా ప్రజల జీవన ప్రమాణాలు, వారి స్థితిగతులను మార్చే ప్రయత్నం చేయాలి. వ్యక్తిగత కక్షల కోసం తెలంగాణ అస్తిత్వ చిహ్నాలను మార్చే ప్రయత్నం చేస్తే చరిత్రలో పిచ్చి తుగ్లక్‌లుగా నిలిచిపోవడం ఖాయం.

# కలికాలం! ఇది కృత్రిమ మేధ యుగం!!

బీబీసీ కథనం ప్రకారం భారత సంతతికి చెందిన 26 సంవత్సరాల సుచిర్ బాలాజీ అనే యువ శాస్త్రవేత్త, కృత్రిమ మేధస్సుకు చెందిన 'ఓపెన్ ఏఐ' సంస్థ పరిశోధకుడిగా పనిచేస్తూ, 'విజిల్ బ్లోయర్'గా మారిన నేపథ్యంలో, శాన్‌ఫ్రాన్సిస్కో నగరంలో హఠాన్మరణం చెందాడని తెలుస్తోంది. 'ఓపెన్ ఏఐ కృత్రిమ మేధస్సు సంస్థ' అనుసరిస్తున్న ఆక్షేపణీయ విధానాలను ఆయన బహిరంగంగా విమర్శించడమే బహుశా ఆయన 'బలవన్మరణానికి' దారితీసి ఉండవచ్చని మీడియా వర్గాల అభిప్రాయం. కొన్నాళ్ల క్రితం సుచిర్‌తో 'న్యూయార్క్ టైమ్స్' జరిపిన ఇంటర్వ్యూలో, కృత్రిమ మేధస్సుకు సంబంధించి ఆయన తన అభిప్రాయాలను నిక్కచ్చిగా వెల్లడించారు. ఈ సాంకేతికత వల్ల సమాజానికి వాటిల్లే ప్రమాదాలపై తన ఆందోళనను బహిరంగంగా వ్యక్తం చేశారు.కాపీరైట్ చట్టం కింద పరిగణించాల్సిన సమాచారాన్ని, 'ఓపెన్ ఏఐ సంస్థ' చట్టవిరుద్ధంగా, విచ్చలవిడిగా అనైతికంగా, అక్రమంగా, అసురక్షితంగా, మోసపూరితంగా, ఉపయోగించడాన్ని సుచిర్ తప్పుబడుతూ, తీవ్రంగా విమర్శించారు. 'చాట్‌జీపీటీ' లాంటి కృత్రిమ మేధస్సు ఏజెంట్లు, అంతర్జాలాన్ని హానికరంగా మార్చివేస్తున్నాయని ఆయన సుస్పష్టం చేశారు. లింక్డ్ఇన్ ప్రొఫైల్ ప్రకారం, సుచిర్ బాలాజీ, కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో కంప్యూటర్ సైన్స్ చదివాడు. నవంబర్ 2020 నుంచి ఆగస్టు 2024 వరకు, నాలుగేళ్లపాటు 'ఓపెన్‌ఏఐ సంస్థ'లో పనిచేశారు. సుచిర్ బాలాజీ ధర్మాగ్రహం వర్తమానంలో, సమీప భవిష్యత్తులో 'కృత్రిమ మేధస్సు' కలిగించే 'హానికర ఫలితాల' సంకేతమని నిస్సందేహంగా చెప్పవచ్చు. 'అధికారం, ఆధిపత్యం, అభివృద్ధి' అనే అసంబద్ధమైన నెపంతో, నేడు అధునాతన సాంకేతికతల నిపుణులు తమ శక్తి-యుక్తులు ఉపయోగించి, సృష్టించిన ఒక వికారమైన విజ్ఞానానికి 'కృత్రిమ మేధస్సు (ఏఐ)' అనే నాగరిక నామకరణం చేశారు. అయితే, దీని సంతానం, తరచుగా, వారికి తెలియకుండా, హద్దులు మీరి, పగ్గాలు విదిలించుకుని, వారి నియంత్రణకు అతీతంగా మారాయి, మారుతున్నాయి, భవిష్యత్తులో మారనున్నాయి.అశోకుడు కళింగ యుద్ధం బీభత్సాన్ని చూసి శాంతి మార్గం అనుసరించాడు, బౌద్ధ మతాన్ని స్వీకరించాడు. రాబర్ట్ ఓపెన్‌హైమర్ అణుబాంబు అనివార్య దుష్ఫలితాలను సహించలేకపోయాడు. కృత్రిమ మేధ సృష్టికర్తలలో ఒకరైన జెఫ్రీ ఎవరెస్ట్ హింటన్ ఆ వినూత్న సాంకేతికత అనియంత్రిత ఆవిష్కరణల ప్రమాదాలపై ప్రపంచాన్ని గట్టిగా హెచ్చరిస్తున్నారు. బహుశా సుచిర్ బాలాజీ కూడా అదే ప్రయత్నం చేసి మృత్యుబారిన పడ్డాడేమో? కృత్రిమ మేధస్సు రంగంలో అగ్రగామి శాస్త్రవేత్తలు జెఫ్రీ హింటన్, డెమిస్ హసాబిస్, జాన్ ఎం జంపర్, జాన్ హాప్‌ఫీల్డ్ 2024 సంవత్సరానికి గాను, నోబెల్ బహుమతులు పొందినవారిలో ఉన్నారు.హింటన్, హాప్‌ఫీల్డ్‌లు తమ కృషి ద్వారా 'గణిత, భౌతిక శాస్త్రాల' మధ్య ఒక వంతెనగా కృత్రిమ మేధస్సును సృష్టించారు. దీనివల్ల తాత్విక అన్వేషణకు, వ్యావహారిక ప్రయోగాలకు, కావాల్సిన ఉపకరణాల రూపకల్పన జరిగింది. అలాగే డెమిస్ హసాబిస్, జాన్ జంపర్ 'ఆల్ఫాఫోల్డ్' అనే ఏఐ వ్యవస్థ రూపకల్పన చేసి అభివృద్ధి పరిచారు. ఇది ప్రొటీన్ నిర్మాణాలను విశ్లేషించడంలో గణనీయమైన రీతిలో, విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చింది. అమినో ఆమ్లక్రమాల ఆధారంగా ప్రొటీన్‌లో పరమాణు నిర్మాణాన్ని కనుగొనే ప్రక్రియను వేగవంతం చేసింది. ఇది జీవ, వైద్య శాస్త్రరంగాల్లో విప్లవాత్మక ఫలితాలను చూపింది. ముఖ్యంగా ఔషధాల అభివృద్ధి వేగవంతం చేయడం, రోగాలను అణు స్థాయిలో అర్థం చేసుకోవడం, యాంటీబయోటిక్ నిరోధకత వంటి సవాళ్లను ఎదుర్కోవడంలో సహాయపడింది.'ఏఐ డీప్‌లెర్నింగ్ గాడ్‌ఫాదర్'గా పిలవబడే జెఫ్రీ ఎవరెస్ట్ హింటన్, జాన్ హాప్‌ఫీల్డ్‌తో కలసి 'న్యూరల్ నెట్‌వర్క్'ను రూపొందించారు, ఇది 'బ్యాక్‌ప్రొపగేషన్ ఆల్గారిథమ్' అనే విశిష్ట ప్రక్రియ ద్వారా తప్పుల నుండి నేర్చుకోవడం సాధ్యమైంది. దీని ద్వారా ఆధునిక డీప్‌లెర్నింగ్‌కి బలమైన పునాది ఏర్పడింది. ఈ ఆవిష్కరణ కంప్యూటర్ విజన్ నుండి భాషా ప్రక్రియల వరకు వివిధ ఏఐ అనువర్తనాల్లో ప్రధాన పాత్ర పోషించింది. ఇంగ్లాండ్‌లో జన్మించిన హింటన్, ఎడింబరో విశ్వవిద్యాలయానికి సమర్పించిన పీహెచ్‌డీ సిద్ధాంత వ్యాసంలో 'న్యూరల్ నెట్‌వర్క్‌లో ఎర్రర్ కరెక్టింగ్ కోడ్స్, డిస్ట్రిబ్యూటెడ్ రిప్రజెంటేషన్స్'పై దృష్టిపెట్టారు. ఆయన ఆధారభూత పనితనం కృత్రిమ మేధస్సు దిశను పూర్తిగా మార్చివేసింది. నోబెల్ బహుమతి అందుకున్నప్పటికీ, హింటన్ నిరంతరం ఏఐతో సంభావ్య భావి ప్రమాదాల గురించి హెచ్చరిస్తూ వస్తున్నారు.2023లో గూగుల్‌ను వదిలి, హింటన్ 'అనియంత్రిత కృత్రిమ మేధస్సు అభివృద్ధి' కలిగించే ప్రమాదాలు, తప్పుడు సమాచారం వ్యాప్తి, మానవాళికి కలిగే ముప్పు గురించి తన ఆందోళనలను బహిరంగంగా వ్యక్తం చేశారు. హింటన్, హాప్‌ఫీల్డ్‌లకు లభించిన గుర్తింపు, కృత్రిమ మేధస్సుకు సంబంధించిన పలురంగాల్లో మార్గదర్శక ప్రభావాన్ని చూపిస్తుంది. డీప్‌లెర్నింగ్ ప్రధాన భూమికలైన సిద్ధాంతపరమైన ఆల్గారిథమిక్ మౌలికాలను హింటన్, హాప్‌ఫీల్డ్‌లు అందించగా, హస్సాబిస్, జంపర్‌లు శాస్త్రీయ సవాళ్లను పరిష్కరించగల కృత్రిమ మేధస్సు సామర్థ్యాన్ని శాస్త్రీయంగా రూఢిపరుస్తూ నిరూపించారు. ఈ విజయాలు కృత్రిమ మేధస్సు ద్వంద్వ స్వభావాన్ని కూడా పునరుద్ఘాటించాయి. సమాజానికి కలిగించే ప్రయోజనాలు చాలా ఉన్నప్పటికీ, దాని నైతిక, తదితర అస్తిత్వసంబంధ సమస్యలు గణనీయమైనవిగా మిగిలిపోతున్నాయి. 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్' (ఏఐ) ఆవిర్భావం, అవసరం, సిద్ధాంతం, పరిణామం, ఆరోహణ, (బహుశా) అవరోహణ, మంచి-చెడు ప్రభావాలు నిజంగా ఆసక్తికరమైనవేనని అనాలి. 1956లో, న్యూ హ్యాంప్‌షైర్‌లో జరిగిన డార్ట్‌మౌత్ వర్క్‌షాప్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనే పదం సృష్టించబడింది. క్లాడ్ షానన్, జాన్ మక్కార్తీ, నాథనియల్ రోచెస్టర్, మార్విన్ మిన్స్కీలను (ఏఐ) 'కృత్రిమ మేధస్సు స్థాపక పితామహులుగా' పరిగణిస్తారు.అనేక రకాల పనులను ఆటోమేట్ చేయాలని, సామర్థ్యాన్ని పెంచాలని, మానవ మేధో సామర్థ్యాలను మించిపోయే సంక్లిష్టతలను ఎదుర్కొనాలనే మానవ జాతి ఆకాంక్ష నుండి ఆవిర్భవించినదే కృత్రిమ మేధస్సు. కృత్రిమ మేధస్సు పరిణామ క్రమంలో ముఖ్యమైన మైలురాళ్లున్నాయి. వాటిలో 'చాట్‌జిపిటి' వంటి సంభాషణల ఏజెంట్ల రంగప్రవేశం, కృత్రిమ మేధస్సును ఒక 'అత్యవసర దుష్టశక్తి'గా మార్చివేసి, మానవ జీవితంలోని ప్రతి అంశాన్ని ప్రభావితం చేస్తూ, మానవ మెదడు ఆలోచనా సామర్థ్యాన్ని దెబ్బతీస్తూ, పర్యవేక్షణ వ్యవస్థలలాంటి ఉపయోగంతో పౌర స్వేచ్ఛలను హరించివేస్తోంది. ఫలితంగా, కృత్రిమ మేధస్సు, ఆధునిక ఆవిష్కరణల ప్రమాదాలను సూచిస్తుంది, కాబట్టి, దాని రూపాంతర సామర్థ్యాన్ని చెడుగా వినియోగించకుండా జాగ్రత్తలు తీసుకోవడం అనేది ఒక సవాలుగా మారింది. 'మొట్ట మొదటి అణ్వాయుధ ఆవిర్భావం, ప్రయోగం, దాని అనుకూల, ప్రతికూల ప్రభావాలు, వాటి మధ్య చోటుచేసుకున్న తేడాలను కూలంకషంగా పరిశీలించడం అవశ్యం.రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో, అప్పటి అమెరికా ప్రభుత్వం గోప్యంగా చేపట్టిన 'మాన్‌హట్టన్ ప్రాజెక్ట్'లో భాగంగా ప్రపంచంలో మొదటిసారిగా 'అణ్వాయుధ పరీక్ష' జూలై 16, 1945న 'ది గ్యాడ్జెట్' పేరిట జరిగింది. ఈ పరికరాన్ని న్యూమెక్సికోలోని లాస్ ఆలమోస్‌లో విజయవంతంగా పరీక్షించారు.అమెరికా బాంబర్ 'ఎనోలా గే' వాయునౌక ద్వారా పేల్చబడిన అణ్వాయుధాలు కనీ-వినీ ఎరుగని అపార విధ్వంసాన్ని కలిగించాయి. ఈ విధ్వంసాన్ని చూసిన 'అణ్వాయుధ, ఆటామిక్ బాంబ్ పిత'గా పిలువబడే రాబర్ట్ ఓపెన్‌హైమర్, తన ప్రగాఢ పశ్చాత్తాపాన్ని వ్యక్తం చేశారు. భగవద్గీతలోని మాటలను ఆయన పదేపదే ఉటంకిస్తూ, 'ఇప్పుడు నేనే మరణాన్నిబీ ప్రపంచాలను నాశనం చేసేవాడిని అయ్యాను' అని ఆవేదనాభరితంగా తన మనస్తాపాన్ని వ్యక్తపరిచాడు.మౌర్య అశోకుడిలో కలిగిన పరివర్తన, రాబర్ట్ ఓపెన్‌హైమర్ పశ్చాత్తాపం, జెఫ్రీ ఎవరెస్ట్ హింటన్ ఆవేదనలకు బహువిధ సామీప్యాలు ఉన్నాయి. కళింగ యుద్ధంలో విధ్వంసాన్ని చూసి చలించిన అశోకుడు హింసను త్యజించి, బౌద్ధమతాన్ని స్వీకరించారు. ప్రజల శ్రేయస్సుకు కట్టుబడి శాంతి పరిపాలనకు అంకితమయ్యారు. ఓపెన్‌హైమర్, 'మాన్‌హట్టన్ ప్రాజెక్ట్' శాస్త్రీయ డైరెక్టర్‌గా అణుబాంబు సృష్టిలో కీలకపాత్ర పోషించి, ఆ బాంబు ప్రభావానికి బాధపడ్డారు. ఆయుధ నియంత్రణను సమర్థిస్తూ, తన పనికి పశ్చాత్తాపం వ్యక్తం చేశారు. అలాగే, కృత్రిమ మేధస్సు అభివృద్ధికి 'గాడ్‌ఫాదర్'గా ప్రఖ్యాతిగాంచిన జెఫ్రీ ఎవరెస్ట్ హింటన్, న్యూరల్ నెట్వర్క్‌ల అభివృద్ధికి కారణమై, ఆధునిక సాంకేతిక విజ్ఞానానికి కారకుడైనప్పటికీ, కృత్రిమ మేధస్సు అనూహ్య దుష్ఫలితాల గురించి, అది ఆర్థిక వ్యవస్థలపై, సమాజాలపై, మానవ స్వయంశక్తిపై కలిగించే ప్రభావాల గురించి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మానవ మేధో సృష్టి ఫలితాలను అవగాహన చేసుకోవడంలోనే నిజమైన విజ్ఞానం ఇమిడి ఉంటుంది. శాస్త్రవేత్తల సృష్టి పర్యవసానంగా జరిగే అనర్థానికి దాని కారకులు పశ్చాత్తాపం వెల్లడి చేయడం, మార్పు దిశగా ఒక సంకేతమని, ప్రపంచాన్ని బాధ్యతాయుతమైన భవిష్యత్తు వైపు తీసుకెళ్లగలదని భావించాలి. అశోకుడు, ఓపెన్‌హైమర్, హింటన్, లాంటివారి అనుభవాలు, ఆవేదనల నుండి, ఇటీవలే మరణించిన 26 సంవత్సరాల సుచిర్ బాలాజీ హెచ్చరిక నుండి నేర్చుకోవడం ప్రపంచానికి, మానవాళికి ప్రయోజనకరం.


# చర్చ అంటేే భయమెందుకు?

ఫార్ములా- ఈ రేస్ విషయంలో తనపై కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సరైన సందర్భంలో, సరైన రీతిలో స్పందించారు. స్పందించడమే కాదు, ఏకంగా చర్చ పెట్టాలని స్పీకర్‌కు లేఖ రాసి విజ్ఞప్తి చేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మరింత ఇరుకున పెట్టారు. అంతేకాదు, అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి కాబట్టి, సభలోనే చర్చ పెట్టాలని సీఎం రేవంత్‌కు బహిరంగంగా సవాల్ విసరడం మరో డేరింగ్ స్టెప్. బహుశా కేటీఆర్ నుంచి ఇలాంటి సవాల్ వస్తుందని కాంగ్రెస్ పార్టీ గాని, రేవంత్‌రెడ్డి అండ్ కోటరీ గాని ఊహించలేదేమో.కేటీఆర్ సవాల్‌తో ఇప్పుడు కాంగ్రెస్‌లో కొత్త టెన్షన్ మొదలైంది. అసలే ఏడాదిగా అధికార పార్టీ అనేక ఇబ్బందులు పడుతోంది. ప్రభుత్వ వ్యూహాలన్ని బూమరాంగ్ అవుతున్నాయి. ప్రతిపక్షాన్ని ఎదుర్కోవడంలో అధికార కాంగ్రెస్ విఫలమవుతోంది. ఇదెవరో గాలినపోయే గన్నారావు చెబుతున్న మాటలు కావు, ఏకంగా తెలంగాణలో ఏఐసీసీ ఇన్‌చార్జ్, హైకమాండ్ దూత అయిన దీపాదాస్ మున్షీ అనేక సందర్భాల్లో చెప్పిన మాటలివి. నిన్నటికి నిన్న హైదరాబాద్‌లో కాంగ్రెస్ పరిస్థితి మరీ దయనీయంగా ఉందని.. కేటీఆర్, హరీశ్‌రావును దీటుగా ఎదుర్కొనే నాయకుడు కాంగ్రెస్‌లో లేదని ఆమె కుండబద్దలు కొట్టినట్టు చెప్పారు. అంతేకాదు, హైదరాబాద్ ప్రజలను, వారి ఆత్మగౌరవాన్ని కించపరిచేలా మాట్లాడారు. అది వేరే సంగతి. అంతకుముందు ఢిల్లీ నుంచి వచ్చి రాష్ట్రంలో ప్రతిపక్షాన్ని ఎదుర్కొనే క్రమంలో కాంగ్రెస్ ఎ లా వెనుకబడి పోతోందో వర్క్‌షాప్ పెట్టి మరీ చెప్పారు.ప్రజల దృష్టిలో విపక్షాలను విలన్లుగా, విఫల నేతలుగా చిత్రీకరించే ప్రయత్నంలో అధికార పార్టీ నేతలే విలన్లుగా మిగిలిపోతున్నారు. ఈ అంశం, ఆ అంశం అన్న తేడా లేకుండా ప్రతి విషయంలోనూ అధికార పార్టీపై ప్రతిపక్షం పైచెయ్యి సాధిస్తోంది. ఇప్పుడు ఫార్ములా- ఈ రేస్ విషయంలో కేటీఆర్‌ను కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా చేసుకున్నది. కానీ, జరుగుతున్న పరిణామాలు గమనిస్తే మళ్లీ ఆ పార్టీకి చుక్కెదురు అవుతుందనిపిస్తోంది. కాళేశ్వరం, విద్యుత్ ఒప్పందాల అంశంలో కేసీఆర్‌ను టార్గెట్ చేసిన కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు ఫార్ములా-ఈ రేస్ విషయంలో కేటీఆర్‌ను లక్ష్యంగా చేసుకొని చేతులు కాల్చుకునే ప్రయత్నం చేస్తోంది. ఫార్ములా- ఈ రేస్‌లో అవినీతి జరిగిందని, అందులో అప్పటి ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ హస్తం ఉందని ఎప్పటినుంచో కాంగ్రెస్ ప్రచారం చేస్తోంది. లీక్ వార్తలతో ప్రాపగాండా చేస్తోంది. ఇదిగో కేటీఆర్ అరెస్టు, అదిగో అంటూ కొన్ని నెలలుగా పాలన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మరల్చే ప్రయత్నం చేస్తోంది.అధికారంలోకి వచ్చిన వెంటనే గత ప్రభుత్వం ఆనవాళ్లు లేకుండా చేస్తానని, కేసీఆర్ గుర్తులు లేకుండా చేస్తానని రేవంత్ ప్రతిజ్ఞ చేశారు. ఈ క్రమంలోనే మొదటి ఏడాది గత ప్రభుత్వాన్ని ప్రజలకు దగ్గర చేసిన పథకాలపై విష ప్రచారం, తప్పుడు ఆరోపణలు చేసి అరెస్టులంటూ ఊదరగొట్టారు. ఆ ప్రయత్నాలన్నీ బూమరాంగ్



కావడమే కాదు, మళ్లీ కేసీఆర్ పాలన కావాలని ప్రజలు బలంగా కోరుకునేలా చేశాయి. ఇప్పుడేమో పర్సనల్‌గా కేటీఆర్‌ను టార్గెట్ చేశారు.అయితే తాజాగా ఫార్ములా- ఈ రేస్ కేసు విషయమై కాంగ్రెస్ ప్రభుత్వంపై, సీఎం, మంత్రులపై ఇంటాబయట కేటీఆర్ పోరు ఎక్కువైంది. ఆ ఫ్రస్టేషన్ ముఖ్యమంత్రి, మంత్రులు మాటల్లో అనేక సందర్భాల్లో బయటపడుతూనే ఉంది. ఒకవైపు ఇంటి పోరు, మరోవైపు ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేయాలని ప్రజల నుంచి వస్తున్న ఒత్తిళ్ల మధ్య ప్రభుత్వ పెద్దలు కొట్టుమిట్టాడుతున్నారు. ఫ్రస్టేషన్‌లో మనిషి విచక్షణ కోల్పోయి మాట్లాడతాడని, ఎప్పుడూ ఏ నిర్ణయం తీసుకుంటారో.. సమయం, సందర్భం లేకుండా వారి వ్యవహారశైలి ఉంటుందని సైకాలజిస్టులు చెబుతుంటారు. ముఖ్యమంత్రి, మంత్రులు కూడా మనుషులే కదా.ఫార్ములా- ఈ రేస్‌లో ఎలాంటి అవినీతి జరగలేదని, అధికారుల పాత్ర కూడా ఏమీ లేదని, తానే స్వయంగా తన మంత్రిత్వ శాఖ నుంచి నగదును నిర్వాహకులకు ట్రాన్స్‌ఫర్ చేసినట్టు కేటీఆర్ పలుమార్లు చెప్పారు. ఇందులో ఎలాంటి తప్పు జరగలేదని కేటీఆర్ చాలా సందర్భాల్లో స్పష్టం చేశారు. అయితే, తాజాగా కేటీఆర్‌పై కేసు నమోదు చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ, విద్యుత్ ఒప్పందాలపై విచారణ కమిషన్ల పేరుతో కాంగ్రెస్ మొదటి ఏడాది కాలం వెళ్లదీసింది. ఒట్లు, తిట్లు, బూతులతో పాలనను గాలికొదిలేశారు. ఇప్పుడు ఫార్ములా- ఈ రేస్ కేసులో కేటీఆర్ చుట్టూ రాజకీయాలు తిప్పుతూ రెండో ఏడాది కూడా గ్యారెంటీలు అమలు చేయకుండా కాలం వెళ్లదీసే వ్యూహాల్లో అధికార పార్టీ నేతలు ఉన్నారు.ఫార్ములా- ఈ రేస్ విషయంలో ప్రభుత్వం చేస్తున్న కుట్రలపై కేటీఆర్ మొదటి నుంచి సవాల్ విసురుతూనే ఉన్నారు. లీక్ వార్తలతో కేటీఆర్‌ను భయపెట్టేందుకు సర్కారు ఎంత కఠినంగా వ్యవహరించాలని చూస్తుందో అంతే కఠినంగా తప్పు చేస్తే అరెస్టు చేసుకోవాలని కేటీఆర్ ధైర్యంగా సవాల్ చేస్తున్నారు. తాజాగా కేసుకు ముందే దమ్ముంటే అసెంబ్లీ సమావేశాల్లో ఫార్ములా- ఈ రేస్‌పై చర్చ పెట్టాలని ఏకంగా స్పీకర్‌కు, సీఎంకు లేఖ రాసి అధికార పార్టీని కేటీఆర్ ఇరుకున పెట్టారు. ఈ క్రమంలో అధికార పార్టీని డిఫెన్స్‌లో పడేశారు.కేటీఆర్ డిమాండ్ చేసినట్టు సభలో చర్చ పెడితే వాస్తవాలు తెలంగాణ సమాజానికి తెలుస్తాయి. ఒకవేళ సభలో చర్చకు పెట్టకపోతే ఇన్ని రోజులు కేటీఆర్‌పై ప్రభుత్వం చేసిందంతా తప్పుడు ప్రచారం అని జనాలకు అర్థమైపోతుంది. అందుకే, అసెంబ్లీ సమావేశాలు ముగిసే సమయంలో కేటీఆర్‌పై కేసు పెట్టించి, లగచర్ల రైతుల విడుదల విషయం మీడియాలో ప్రచారానికి నోచుకోకుండా మరో డైవర్షన్ ఎత్తుగడకు కాంగ్రెస్ సర్కార్ పాల్పడింది.

# అణ్వస్త్ర ప్రమాదం



ప్రపంచవ్యాప్తంగా ఆయుధ పోటీ క్రమంగా పెరుగుతుండటం ఆందోళనకరం. ఉక్రెయిన్‌కు అమెరికా సరఫరా చేసిన దీర్ఘకాలిక క్షిపణులు రష్యా భూభాగంపై ప్రయోగించేందుకు అనుమతిస్తూ అధ్యక్షుడు జో బైడెన్ ఇటీవల ఫర్మానా జారీచేయడంతో ఉద్రిక్తతలు ఒక్కసారిగా పెరిగాయి. ఆ వెనువెంటనే ఉక్రెయిన్ కొన్ని క్షిపణులను రష్యాపై వేసింది కూడా. దీన్ని అమెరికా ప్రత్యక్ష దాడిగా భావిస్తామని, అణ్వస్త్ర వినియోగ విధానంలో మార్పులు చేస్తామని రష్యా వెల్లడించడం ఓ ప్రమాదకరమైన మలుపు. దీంతో అణ్వస్త్ర ముప్పు మరోసారి తెరమీదకు వచ్చింది. అణ్వస్త్ర పరిమితి ఒప్పందాలను తాము ఖాతరు చేయబోమని, అవి కాలగర్భంలో కలిసిపోయినట్టేనని రష్యా సైనికదళాల ప్రధానాధికారి జనరల్ వాలెరీ గెరాసిమోవ్ తేల్చిచెప్పడం గమనార్హం. పాశ్చాత్య ప్రపంచంపై నమ్మకం సన్నగిల్లడమే ఇందుకు కారణమని ఆయన తేల్చి చెబుతున్నారు. 2002లో విధ్వంసక క్షిపణుల ఒప్పందం నుంచి అమెరికా వైదొలగడంతో అగ్రరాజ్యాల మధ్య ఆయుధ పోటీకి బీజం పడింది. అప్పటినుంచి ఒకదాని తర్వాత ఒకటిగా ఆయుధ పరిమితి ఒప్పందాలన్నీ కుప్పకూలుతూ వచ్చాయి. చివరగా మిగిలిన వ్యూహాత్మక ఆయుధ పరిమితి ఒప్పందం గడువు 2026 ఫిబ్రవరిలో ముగిసిపోతుంది. అంటే గత 50 సంవత్సరాల చరిత్రలో బడా అణ్వస్త్ర దేశాల మధ్య ఎలాంటి ఒప్పందాలు లేని పరిస్థితిని ప్రపంచం ఎదుర్కోబోతున్నది.రష్యా చేసిన ప్రకటనతో అది అంతకంటే ముందే జరిగిపోతుందేమోననే భయాలు వెంటాడుతున్నాయి. నేటిరోజుల్లో అణ్వస్త్ర సమస్య అనేది అమెరికా రష్యాలకే పరిమితం కాలేదు. చైనా కూడా ఆయుధపోటీలోకి దూకుడుగా దిగడంతో పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టుగా తయారైంది. ఈ సరికే చైనా 500 అణ్వస్త్రాలు పోగేసుకున్నట్టు ఒక లెక్క. దశాబ్దం చివరి నాటికి ఆ సంఖ్యను వెయ్యికి, 2035 నాటికి అమెరికా, రష్యాలతో సమానంగా 1,500కు పెంచాలని చూస్తున్నది. దీనివల్ల అణ్వాయుధ పరిమితి చర్చల్లో పాల్గొనాల్సిన దేశాల సంఖ్య రెండు నుంచి మూడుకు పెరుగుతుంది.అణ్వస్త్రాల సమస్య భారత్ తలుపు తడుతున్న సూచనలూ కనిపిస్తున్నాయి. పొరుగున ఉన్న పాక్, చైనాలు ప్రకటిత అణ్వస్త్ర దేశాలు. ఇటీవల బంగ్లాదేశ్‌లో జరుగుతున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రజా తిరుగుబాటు ఫలితంగా షేక్ హసీనా ప్రధాని పదవి కోల్పోయి దేశం వదిలి పారిపోయిన తర్వాత భారత వ్యతిరేక శక్తులు అధికారాన్ని చేజిక్కించుకున్న సంగతి తెలిసిందే.ఈ నేపథ్యంలో గత సెప్టెంబర్‌లో షహీదుజ్జమాన్ అనే వివాదాస్పద ప్రొఫెసర్ బంగ్లా-పాక్ మధ్య అణ్వస్త్ర రక్షణ ఒప్పందం కుదిరితే బాగుంటుందని చేసిన సూచన సంచలనం కలిగించింది. సాధ్యాసాధ్యాల సంగతి అటుంచితే ఇది భారత్‌కు వ్యూహాత్మకంగా ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. అణుయుద్ధం ఎప్పుడు, ఎవరి మధ్యన జరిగినా విజేతలంటూ ఎవరూ మిగలరనేది నిర్వివాదాంశం. మూడు దశాబ్దాలుగా ఒప్పందాలు కలిగించిన భరోసా అంతమైపోతున్నది. 1962లో క్యూబా సంక్షోభం తర్వాత మళ్లీ అణ్వస్త్రాల ఉపయోగం గురించిన మాటలు వినవస్తున్నాయి. ఇది ఎటు దారితీస్తుంది!

# 'కుబేర' మూవీ రివ్యూ




**నటీనటులు:** ధనుష్- అక్కినేని నాగార్జున- రష్మిక మందన్నా- జిమ్ సర్భ్- దలిప్ తాహిల్- సునైనా- హరీష్ పేరడి- షాయాజి షిండే-భాగ్యరాజ్ తదితరులు

**సంగీతం:** దేవిశ్రీ ప్రసాద్

**ఛాయాగ్రహణం:** నికేత్ బొమ్మి

**రచనా సహకారం:** చైతన్య పింగళి

**నిర్మాతలు:** సునీల్ నారంగ్- పుస్కూర్ రామ్మోహన్ రావు

**రచన-దర్శకత్వం:** శేఖర్ కమ్ముల

ధనుష్.. నాగార్జున.. శేఖర్ కమ్ముల.. ఎవ్వరూ ఊహించని కాంబినేషన్ ఇది. వీరి కలయికలో మొదలైన 'కుబేర' ఆరంభం నుంచి ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తిని రేకెత్తిస్తూనే ఉంది. టీజర్.. ట్రైలర్ తో అంచనాలను మరింత పెంచిన ఈ చిత్రం.. ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మరి ఆ అంచనాలను 'కుబేర' ఏమేర అందుకుందో చూద్దాం పదండి.

## కథ:

దేవా (ధనుష్) ఒక అనాథ. చిన్నప్పుడే తల్లిదండ్రులను కోల్పోయిన అతను.. బిచ్చగాడిగా మారతాడు. తిరుపతిలో అడుక్కుంటూ జీవిస్తున్న అతణ్ని నీరజ్ చోప్రా (జిమ్ సర్భ్) అనే పెద్ద వ్యాపారవేత్తకు చెందిన మనుషులు తీసుకెళ్తారు. దేవాతో పాటు ఇంకో ముగ్గురు బిచ్చగాళ్లను ఒక పెద్ద కుంభకోణానికి పావులుగా వాడుకోవాలని అనుకుంటాడు నీరజ్. తన చేతికి మట్టి అంటకుండా ఈ పనిని పూర్తి చేసే బాధ్యతను మాజీ సీబీఐ అధికారి అయిన దీపక్ (నాగార్జున)కు అప్పగిస్తాడు నీరజ్. వాళ్లు అనుకుంటున్న పని సాఫీగా సాగిపోతున్న సమయంలో.. చిన్న ఇబ్బంది తలెత్తి దేవా వారి నుంచి తప్పించుకుంటాడు. దీంతో మొత్తం గందరగోళం నెలకొంటుంది. ఇంతకీ బిచ్చగాళ్లతో నీరజ్ మనుషులు చేయించాలనుకున్న పనేంటి.. సీబీఐ అధికారిగా పని చేసిన దీపక్ ఇలాంటి పనిలో ఎందుకు భాగం అయ్యాడు.. ఇంతకీ దేవా వీళ్లకు దొరికాడా లేదా? వాళ్ల మిషన్ ఏమైంది? ఈ ప్రశ్నలన్నింటికీ తెర మీదే సమాధానం తెలుసుకోవాలి.

## కథనం-విశ్లేషణ:

ఒక దర్శకుడి నుంచి కొన్ని సినిమాలు వచ్చాక.. అతడి శైలి మీద ఒక అభిప్రాయం ఏర్పడిపోతుంది. తన నుంచి ఓ కొత్త చిత్రం రాబోతోందంటే అదెలా ఉండొచ్చు అని ముందే ఒక అంచనాకు వచ్చేస్తాం. అలా శేఖర్ కమ్ముల మీద ఉన్న అభిప్రాయంతో.. అంచనాతో 'కుబేర' ప్రోమోలు చూసిన వాళ్లంతా క్ చ్చ త్ ం గా ఆశ్చర్యపోయే ం ఉంటారు. ఆ ప్రోమోలు చూస్తే అతను ఈసారి ఏం తీశాడన్నది సరిగా అర్థం కాకపోయినా.. తనకు అలవాటైన సినిమా మాత్రం ఇది కాదని స్పష్టమైంది. ఓవైపు ఇది శేఖర్ కమ్ముల మార్కు సినిమా కాదనే అంచనాతో.. ఇంకోవైపు ట్రైలర్ చూసి కథేంటో అర్థం కాని అయోమయంతో.. ప్రి నోషన్స్ అంటూ ఏమీ లేకుండా 'కుబేర' థియేటర్లోకి అడుగు పెట్టే ప్రేక్షకులను ఇది సంభ్రమాశ్చర్యాలకు గురి చేస్తుంది. మొదలైన తొలి సన్నివేశం నుంచి తెరపై జరిగే ప్రతి విషయం ఆసక్తికరంగా అనిపిస్తూ.. తర్వాత ఏం జరుగుతుందా అనే ఉత్కంఠ రేకెత్తిస్తూ.. ఏం జరగబోయేది అంచనా వేయలేని విధంగా సాగుతూ.. మూడు గంటల పాటు ప్రేక్షకులను వేరే ప్రపంచంలోకి కూర్చోబెట్టి ఉర్రూతలూగిస్తుంది 'కుబేర'. "మీరు ఎప్పుడూ చూడనిది చూస్తే ఎలా షాకవుతారో.. ఈ సినిమా చూసినపుడూ అలాగే ఆశ్చర్యపోతారు. వావ్ ఇదేం చిత్రంరా అనిపించేలా ఉంటుంది" అంటూ కమ్ముల రిలీజ్ ముంగిట విలేకరులతో అన్నాడు. ఇలా తమ సినిమాల గురించి రిలీజ్ ముందు అందరూ గొప్పలు పోయేవాళ్లే కానీ.. 'కుబేర' చూశాక మాత్రం శేఖర్ మాటలు అక్షర సత్యం అనిపిస్తాయి. నిజంగా ఇది ఎప్పుడూ మనం చూడని సినిమా. చూశాక వావ్ అనుకునే చిత్రం.ప్రపంచంలోనే అతి పెద్ద ధనవుతుండు కావాలని ఆశపడి- అందుకోసం ప్రజలకు సొంతమైన ప్రకృతి వనరును చెడబట్టాలని చూసే ఒక వ్యాపారవేత్త.. చిన్నప్పుడే అందరినీ కోల్పోయి అనాథగా మారి-కడుపు నింపుకోవడం కోసం బిచ్చమెత్తుకునే పేదవాడు.. ఈ ఇద్దరికీ మధ్య జరిగే పోరే 'కుబేర'. ఈ ఐడియా క్రేజీగా వినడానికి క్రేజీగా అనిపించొచ్చు. కానీ ఈ పాయింట్ మీద ఒక కథ రాసి.. మూడు గంటల పాటు బిగి సడలకుండా నరేట్ చేయడం సామాన్యమైన విషయం కాదు. శేఖర్ కమ్ముల ఈ పనిని గొప్ప నైపుణ్యంతో చేశాడు. హీరో అంటే ఇలాంటి లక్షణాలుండాలి.. విలన్ పాత్ర ఇలా ప్రవర్తించాలి.. సహాయ పాత్రల పరిధి ఇంతమేరకు ఉండాలి.. ఇంట్రో ఇలా.. ఇంటర్వెల్ బ్యాంగ్ అలా.. అంటూ ఏ రూల్స్ పెట్టుకోకుండా.. కేవలం ఒక కథను పకడ్బందీగా చెప్పడానికి మాత్రమే ప్రయత్నించాడు శేఖర్. హీరో అయినా.. విలన్ అయినా.. ఓ ప్రత్యేక పాత్ర అయినా.. అందులో ఇమిడిపోయాయి తప్ప ఏదీ కథను దాటి ప్రవర్తించదు. ఏ పాత్రా కృత్రిమంగా అనిపించదు. అదే సమయంలో మొనాటనీ తెప్పించదు. ఎమోషన్ పండినా.. ఎలివేషన్ కుదిరినా.. ఆలోచింపజేసే ఒక డైలాగ్ పడినా.. అవి కథ పరిధిలోనే ఉంటాయి. ఒక భారీ కుంభకోణానికి సంబంధించి కీలక పరిణామం చోటు చేసుకోవడం తర్వాత.. ఆ తర్వాత జరిగే సిరీస్ ఆఫ్ ఈవెంట్స్ నేపథ్యంలో ఈ కథ నడుస్తుంది. ఆరంభ సన్నివేశాలతో కథ మీద ఒక ఐడియా వచ్చినా.. తర్వాతి పరిణామాలు ప్రేక్షకులు ఊహించని విధంగా ఉంటాయి. మూడు గంటల పాటు ప్రేక్షకులను గెస్సింగ్ లో ఉంచుతూ.. కథనం నడుస్తుంది. ఏ దశలోనూ కథ ఆగకుండా పరుగులు పెట్టడంతో ప్రేక్షకులు ఏ దశలోనూ డీవియేట్ అవ్వరు.'క్లాస్ వార్' అన్నది చాలా పెద్ద సబ్జెక్ట్. ఆ నేపథ్యంలో సినిమా అంటే ప్రీచీగా ఉంటుందని అనుకుంటాం. కానీ ఎక్కడా క్లాసులు పీకకుండా.. మొనాటనస్ సన్నివేశాలు లేకుండా.. థ్రిల్లర్ స్టయిల్లో ఈ సబ్జెక్టుని డీల్ చేశాడు. రేసీ స్క్రీన్ ప్లే వల్ల సినిమా థ్రిల్లింగ్ గా సాగుతుంది. అదే సమయంలో హృద్యమైన సన్నివేశాలు.. బలమైన డైలాగులతో ఇవ్వాల్సిన సందేశాన్ని కూడా ఇస్తుంది. "నాది నాది.." అంటూ మొదట్లో విలన్ పాత్రను సూచిస్తూ సాగే పాట.. చివర్లో "మాది మాది.." అంటూ హీరో దృక్కోణంలో ముగియడం.. 'కుబేర' ఎసెన్సుని తెలియజేస్తుంది. సినిమాతో ఒక విషయాన్ని ఎంత బలంగా చెప్పొచ్చుడానికి ఇది ఉదాహరణ. రచయితగా-దర్శకుడిగా శేఖర్ కమ్ములది ఎంత గొప్ప స్థాయి అన్నది ఇక్కడే అర్థమవుతుంది. ఎవరైనా ఈ కథ వింటే ఈ రోజుల్లో ఇంత సీరియస్ సబ్జెక్టా.. దీన్ని ఎవరు చూస్తారు అనుకుంటారు. కానీ అంత సీరియస్ సబ్జెక్టుని రేసీ స్క్రీన్ ప్లేతో జనరంజకంగా మార్చాడు శేఖర్. అదే సమయంలో చెప్పాలనుకున్న మంచి విషయాలనూ బలంగా చెప్పాడు. బిచ్చగాడి పాత్రను హీరోగా చూపించి 'బిచ్చగాడు' సినిమా కల్ట్ స్టేటస్ సాధిస్తే.. అదే పాత్రను ఇంకో కోణంలో మరింత ప్రభావవంతంగా తెరపై చూపించి 'కుబేర' మార్కులు కొట్టేస్తుంది. కొన్ని సీన్లలో లాజిక్కులు మిస్సవడం.. అక్కడక్కడా సన్నివేశాలు కన్వీనియెంట్ గా సాగడం.. లక్షల కోట్ల అధిపతికి చెందిన మనుషులు ఒక మామూలు బిచ్చగాడిని పట్టుకోలేక అవస్థలు పడడం.. తన వల్ల ఆ స్థాయి వ్యక్తి చిక్కుల్లో పడడం.. లాంటి అంశాలు 'కుబేర'లో కొంచెం ఇబ్బందిగా అనిపిస్తాయి. కానీ కావాల్సినంత 'హై' ఇచ్చే 'కుబేర'లో అవన్నీ చిన్న విషయాల్లా అనిపిస్తాయి. ఇది కచ్చితంగా ఇంతకుముందెప్పుడూ చూడని కొత్త కథ. ఏం చూడబోతున్నామో తెలియకుండా థియేటర్లలో అడుగు పెట్టి.. ఇక్కడ చూసింది చాన్నాళ్లు గుర్తు పెట్టుకుంటాం.




## నటీనటులు:

శేఖర్ కమ్ముల సినిమాల్లో ఎవరూ నటిస్తున్నట్లు అనిపించదు. బిహేవ్ చేస్తున్నట్లే ఉంటుంది. 'కుబేర'లో కూడా అదే చూస్తాం. ఎలాంటి పాత్రలో అయినా పరకాయ ప్రవేశం చేసే ధనుష్.. బిచ్చగాడి పాత్రలో ఎంత గొప్పగా ఒదిగిపోయాడో మాటల్లో చెప్పలేం. స్టార్ ఇమేజ్ ఉన్న మరే హీరో అయినా ఇలాంటి పాత్ర చేయడానికి ఒప్పుకుంటాడా అంటే సందేహమే. ఈ పాత్రలో ధనుష్ ను తప్ప ఇంకెవ్వరినీ ఊహించుకోలేనట్లుగా.. రవ్వంత కూడా ఇమేజ్ ఛాయలు పడకుండా.. బిచ్చగాడి పాత్రను అద్భుతంగా చేశాడతను. కొన్ని నిమిషాల్లోనే అక్కడున్నది ధనుష్ అని మరిచిపోయి దేవా అనే బిచ్చగాడి పాత్రను మాత్రమే చూసేలా అతను ఆ పాత్రను అద్భుతంగా పోషించాడు ధనుష్. పాత్రకు సంబంధించి చిన్న చిన్న విషయాలను కూడా తన బాడీ లాంగ్వేజ్.. నటనతో తెరపై చూపించిన విధానానికి ఆశ్చర్యపోవాల్సిందే. తన నట కిరీటంలో ఇది మరో కలికితురాయి అవుతుందనడంలో సందేహం లేదు. కొంచెం తమిళ వాసనలు ఉన్నప్పటికీ.. ఎంతో శ్రద్ధగా డబ్బింగ్ కూడా చెప్పాడతను. దీపక్ పాత్రలో నాగార్జునను చూడడం చాలా కొత్తగా అనిపిస్తుంది. ఆయన కూడా ఇమేజ్ చొక్కాను పక్కన పడేసి నటించాడు. పాత్రకు తగ్గట్లుగా సటిల్ గా నటించి మెప్పించాడు నాగ్. ఆయన కెరీర్లో ఇది చాలా ప్రత్యేకంగా చెప్పుకోదగ్గ పాత్ర అవుతుంది. సమీర పాత్రలో రష్మిక కూడా రాణించింది. స్క్రీన్ టైం తక్కువే కానీ.. తన పాత్రా సినిమాలో చాలా కీలకమే. ఒక మామూలు మధ్య తరగతి అమ్మాయిగా ఆమె తన పాత్రలో ఇమిడిపోయింది. ఇక విలన్ పాత్ర కొంచెం రొటీన్ అనిపించినా.. జిమ్ సర్భ్ దానికి వైవిధ్యం తీసుకొచ్చాడు. కనిపించినపుడల్లా ప్రేక్షకుల అటెన్షన్ రాబట్టాడు. సునైనా.. షాయాజి షిండే.. దలిప్ తాహిల్.. భాగ్యరాజ్.. హరీష్ పేరడి.. వీళ్లందరివీ చిన్న చిన్న పాత్రలే అయినా బాగా చేశారు.

## సాంకేతిక వర్గం:

దేవిశ్రీ ప్రసాద్ అనగానే తన సంగీతం ఇలా ఉంటుందని ఒక ముద్ర పడిపోయింది. కానీ తన ఫిల్మోగ్రఫీలో 'కుబేర' వైవిధ్యమైన సినిమాగా నిలుస్తుంది. కథను అనుసరించి తన శైలిని పక్కన పెట్టి అతను డిఫరెంట్ మ్యూజిక్ ఇచ్చాడు. సన్నివేశాల తాలూకు ఇంటెన్సిటీ ఇంకా పెంచి.. ప్రేక్షకులను సినిమా అంతా ఒక మూడ్ లో ఉండేలా చేయడంలో బ్యాగ్రౌండ్ స్కోర్ కీలక పాత్ర పోషించింది. ఇక పాటల్లో 'నాది నాది' స్టాండౌట్ గా నిలుస్తుంది. సినిమాలో సిగరెట్ సాంగ్స్ ఏమీ లేవు. అన్నీ కథలో మిళితం అయినవే. నికేత్ బొమ్మి ఛాయాగ్రహణం సినిమాలో మరో హైలైట్. విజువల్స్ పరంగా కూడా సినిమా భిన్నంగా కనిపించేలా అతను జాగ్రత్త పడ్డాడు. నిర్మాణ విలువలు బాగున్నాయి. ఎక్కడా రాజీ పడకుండా మంచి క్వాలిటీతో సినిమాను నిర్మించారు. రైటర్ కమ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల.. తనకు అలవాటైన దారి నుంచి పక్కకు వచ్చి ఒక గొప్ప కథను నరేట్ చేశాడు. చైతన్య పింగళి సహకారంతో గొప్ప కథను రాసి.. అంతే గొప్పగా తెరపైకి తీసుకొచ్చాడు. శేఖర్ నుంచి ఇలాంటి హార్డ్ హిట్టింగ్ డ్రామాను ఊహించలేం. తన కంఫర్ట్ జోన్ నుంచి బయటికి వచ్చి అతను అందించిన సర్ప్రైజ్ ఇది. రైటింగ్.. టేకింగ్.. అన్నింట్లోనూ ఒక ఇంటెన్సిటీ చూపించాడు శేఖర్. తన కెరీర్లో ఎంతో వైవిధ్యమైన.. అలాగే ఉత్తమ చిత్రాల్లో ఒకటిగా 'కుబేర' నిలుస్తుంది.

**చివరగా: కుబేర.. కమ్ముల చెప్పిన గొప్ప కథ**


**రేటింగ్-3.25/5**

# అనన్య బాధ మన వాళ్లకు అర్థమవుతుందా?



టాలీవుడ్‌లో తెలుగమ్మాయిలకు అవకాశాలు రావడం లేదని, ఎవరూ ప్రోత్సహించడం లేదని, సరైన అవకాశాలు దక్కడం లేదనే వాదన కొంత కాలంగా వినిపిస్తూనే ఉంది. అదే సమయంలో మన వాళ్లు ఇతర భాషలకు చెందిన హీరోయిన్‌లకు పెద్ద పీట వేస్తూ మన వాళ్లని పక్కన పెట్టేస్తున్నారనే వాదన కూడా బలంగా వినిపిస్తున్నవిషయం తెలిసిందే. తాజాగా ఇదే అంశాన్ని మరో సారి యంగ్ హీరోయిన్ అనన్య నాగళ్ల వెల్లడించింది. మన వాళ్లు అవకాశాలు ఇవ్వక, ఇతర భాషల వాళ్లు ఇవ్వకపోతే తెలుగు హీరోయిన్‌ల పరిస్థితేంటని తను ప్రశ్నిస్తోంది.దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళితే.. 'మల్లేశం' సినిమాతో హీరోయిన్‌గా అరంగేట్రం చేసింది అనన్య నాగళ్ల. ఖమ్మం జిల్లా సత్తుపల్లికి చెందిన ఈ పదహారణాల తెలుగు అందం కొంత కాలంగా హీరోయిన్‌గా నిలదొక్కుకోవాలని విశ్వప్రయత్నాలు చేస్తోంది. కానీ ఏదీ వర్కవుట్ కావడం లేదు. రీసెంట్‌గా వెన్నెల కిషోర్‌తో కలిసి 'శ్రీకాకులం శెర్లాక్ హెూమ్స్'లో నటించింది. తాజాగా ఓ మీడియాకు ప్రత్యేకంగా ముచ్చటించిన అనన్య తెలుగమ్మాయిలకు టాలీవుడ్‌లో ఉన్న ప్రధాన్యత గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.తెలుగు ఇండస్ట్రీలో తెలుగమ్మాయిలకు 20 శాతం మాత్రమే అవకాశాలు దక్కుతున్నాయని, బయటి వారికి మాత్రం ఇక్కడ హండ్రెడ్ పర్సెంట్ అవకాశాలిస్తున్నారని వాపోయింది. ఇండియాలో ఉన్న ఇతర రాష్ట్రాల్లోని అమ్మాయిలకు ఒక యాక్టింగ్ కానీ, ఆర్ట్ కానీ ఇష్టం ఉంటే మన వారంత కష్టం ఉండదని నా ఫీలింగ్. కారణం ఏంటంటే టాలీవుడ్‌లో వంద సినిమాలు నిర్మిస్తే అందులో 20 శాతం మాత్రమే తెలుగమ్మాయిలకు అవకాశాలిస్తారు. ఇక్కడ మనకు 20 శాతమే అవకాశం లభిస్తోందని తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ట్రై చేస్తే అక్కడా ఇదే పరిస్థితి.ఆయా భాషలకు చెందిన హీరోయిన్‌లకు 80 శాతం అవకాశాలిచ్చి మన వాళ్లకు మాత్రం 20 శాతమే అవకాశాలిస్తారు. ఎక్కడా చూసిన మనం ఈ 20 శాతం పరిధిలోనే కొట్టుకోవాలి. మన వాళ్లు మన వాళ్లకు 20 శాతం వరకే అవకాశాలిచ్చి ఇతర భాషల హీరోయిన్‌లకు 80 శాతం అవకాశాలిస్తున్నారు. కానీ ఇతర భాషల వాళ్లు వాళ్ల వాళ్లకు 80 శాతంఅవకాశాలిస్తున్నారు. చిన్నతనం నుంచి సినిమాలు చూసి పెరిగి అన్ని అడ్డంకుల్ని దాటి ఇక్కడికొచ్చి నిలబడితే ఆ 20 శాతం అవకాశాలు దక్కడానికి పదేళ్లు కొట్టుకోవాల్సిన పరిస్థితి.మన దగ్గర బ్యూటిఫుల్ గాల్స్ లేరా ఉన్నారు. కానీ అవకాశాలు మాత్రం లేవు. నాకు ఎక్కడ గట్ ఫీలింగ్ వస్తోందంటే ఇన్ని హర్డిల్స్ ఎదురవుతున్నా మెంటల్‌గా మేము చాలా స్ట్రాంగ్‌గా నిలబడి అవకాశాల కోసం ఫైట్ చేయడం. గతంతో పోలిస్తే ఇప్పుడు ఎక్కువ మంది తెలుగమ్మాయిలు ఇండస్ట్రీలోకి వస్తున్నారు. అవకాశాల కోసం స్ట్రాంగ్‌గా నిలబడి ఫైట్ చేస్తున్నారు. వాళ్లందరిని చూసతే నాకు గర్వంగా ఉంటుంది. మిగతా భాషలకు చెందిన అమ్మాయిలతో పోలిస్తే తెలుగమ్మాయిలకు అవకాశాలు తక్కువని తెలిసిన వారు ప్రయత్నిస్తుండటం నాకు గర్వంగా ఉంటుంది' అంటూ అనన్య నాగళ్ల తన ఆవేదనని వ్యక్తం చేసింది. మరి తన బాధమన వాళ్లకు అర్థమవుతుందా?.

## తరం మారినా.. నాగ్ ప్రయోగాలు మారలేదు!



తెలుగు చిత్రసీమలోనే కాదు.. భారతీయ సినిమా చరిత్రలో కూడా నాగార్జున ఒక ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకున్నారు. తెలుగు చిత్రసీమలోనే కాదు.. భారతీయ సినిమా చరిత్రలో కూడా నాగార్జున ఒక ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకున్నారు. నాలుగు దశాబ్దాల కెరీర్‌లో ఆయన నటించిన పాన్ ఇండియా బిలింగ్వల్ చిత్రాలు ఎంతగా ప్రేక్షకులను ఆకట్టుకున్నాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఒక్క భాషకు పరిమితం కాకుండా మూడు భాషల్లోనూ ప్రేక్షకులను మెప్పించిన నాగ్.. గడిచిన మూడు తరాల తారలతో స్క్రీన్ షేర్ చేసుకున్న ఏకైక స్టార్. నాగార్జున కెరీర్‌ను విశ్లేషిస్తే, ఆయన ప్రయాణం అన్నపూర్ణ స్టూడియో నుంచి మాత్రమే కాదు.. అన్నపూర్ణ స్కూల్ ఆఫ్ స్టార్‌డమ్ నుంచి మొదలైంది. తండ్రి అక్కినేని నాగేశ్వరరావుతో పాటు కృష్ణ గారి లాంటి తెలుగు సీనియర్ స్టార్లతో ఆయన సినిమా ప్రారంభమైంది. ఆ తర్వాత అమితాబ్ బచ్చన్, అక్షయ్ కుమార్, అజయ్ దేవగన్ లాంటి బాలీవుడ్ స్టార్లతోనూ స్క్రీన్ పంచుకున్నారు. రజనీకాంత్, మోహన్ బాబు, హరికృష్ణ వంటి మొన్నటి తరం నటులతోనూ కలిసి పనిచేశారు. ఇక నాని లాంటి లేటెస్ట్ ట్రెండ్ హీరోతో దేవదాస్ సినిమాలో స్క్రీన్ షేర్ చేసుకున్నారు. ఇక తాజాగా నాగార్జున 'కుబేర' సినిమాలో ధనుష్, రష్మిక మందన్న లాంటి నూతన తారలతో కలిసి నటించడం, సినిమా విడుదలై మంచి హిట్ కావడం చర్చనీయాంశమైంది. ఇందులో ఆయన పోషించిన సీబీఐ ఆఫీసర్ పాత్రకు విమర్శకుల ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా రెండు కోణాల్లో చూపిన ఆయన పాత్ర సినిమాకే హైలైట్ అయ్యిందని అందరూ చెబుతున్నారు. దీపక్ అనే పాత్రలో పోషించిన వ్యత్యాసభరిత నటన ఆయన కెరీర్‌లో మరో మెట్టు అని చెప్పొచ్చు. నాగార్జున స్పెషాలిటీ ఏంటంటే.. ఏ తరంలో అయినా.. ఎలాంటి భాషలో అయినా.. ఆడియెన్స్ టేస్ట్ ను పట్టుకోవడం అలవాటుగా మారింది. 'మన్మథుడు' లాంటి రొమాంటిక్ సినిమాలు చేసినా.. బంగార్రాజు లాంటి మాస్ క్యారెక్టర్ చేసినా ఇట్టే మెల్ట్ అయిపోతారు. పీసీ మైండ్ గేమ్ ఇక ఇప్పుడు డీ గ్లామర్ రోల్ లో సీరియస్ గాను మెప్పించడం గమనార్హం. తాను నటించిన తారల తరం మారినా, ఆయనను చూస్తున్న ప్రేక్షకుల తరం మారినా.. ఆయన మీద ఉన్న క్రేజ్ మాత్రం మారలేదు. ఇక తెలుగు ఇండస్ట్రీలో తండ్రి తరం నుంచి తన కొడుకు తరం తారల దాకా ప్రతి ఒక్కరితో స్క్రీన్ పంచుకున్న ఏకైక స్టార్ నాగార్జున అనే చెప్పాలి. ఈ తరతరాల వారసత్వాన్ని కెరీర్ లో ప్రతిబింబించిన ఆయన నేటికీ పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాడు. భాష, తరం అనే బారియర్లను దాటి ముందుకు సాగుతున్న నాగార్జున.. నిజంగా ఇండియన్ సినిమాకు ఓ విలువైన కింగ్.

## ప్యారడైజ్ లో 40 కి చొక్కా కొన్నవాడిని నేను!



నేడు స్టార్ డైరెక్టర్లగా రాణిస్తున్న వారంతా ఇండస్ట్రీలో కష్టపడి ఎదిగిన వారే. అసిస్టెంటెడ్ డైరెక్లర్లగా, రైటర్లగా రకరకాల విభాగాల్లో పనిచేసి టాప్ డైరెక్టర్లగా రాణిస్తున్నవారెంతో మంది. అలాంటి వాళ్లలో బాబి అలియాస్ కె.ఎస్ రవీంద్ర ఒకరు. %-%పవర్%-% సినిమాతో దర్శకుడిగా పరిచయమైన బాబి ఎలాంటి హిట్లు ఇచ్చాడో చెప్పాల్సిన పనిలేదు. %-%జై లవకుశ%-, -%వెంకీ మామ%-, -%వాల్తేరు వీరయ్య%-, -%డాకు మహారాజ్%-% లాంటి విజయాలతో తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ ను క్రియేట్ చేసుకున్నాడు.బాబి ప్రయాణం కూడా అసిస్టెంట్ గానే మొదలైంది. అయితే ఎదిగే క్రమంలో ఇండస్ట్రీలో చాలా ఇబ్బందులు ఎదుర్కున్న విషయం తెలిసిందే. బ్యాక్ గ్రౌండ్ లేని వాళ్లంతా ఈ రకమైన సమస్యలు ఎదుర్కోవాల్సిందే. కొంత మంది దర్శకులు తన తెలివి తేటలు వాడుకుని క్రెడిట కూడా ఇవ్వకుండా మోసం చేసిన వాళ్లు చాలా మంది ఉన్నారన్నారు. అయినా ఏ రోజు తాను ఎదురు ప్రశ్నించలేదని... తన పని తాను చేసుకుంటూ వెళ్లిపోవడంత తప్ప వాళ్ల నుంచి ఏదీ ఆశించలేదన్నాడు.శాంతంగా పనిచేసుకుంటూ వెళ్లిపోవడమే అలవాటు చేసుకున్నట్లు తెలిపాడు. స్టార్ డైరెక్టర్ కొరటాల శివ ను కూడా ఇండస్ట్రీలో ఇలా దోచుకున్న వారే. ఏకంగా తాను రాసిన కథతోనే తనకు తెలియకుండానే సినిమా తీసేసారని ఓ సందర్భంలో కొరటాల అన్నారు. ఇండస్ట్రీలో ఇలాంటి తెలివి దోపిడీలు అన్నవి జరుగుతూనే ఉంటాయి. అవతలి వారి ట్యాలెంట్ తొక్కేయాలని ఎంత మంది ఎన్నాళ్లు ఎదురు చూసినా? దానికి ఏదో ఒక రోజు ఫుల్ స్టాప్ పడుతుంది.అగ్ని పర్వతం బద్దలైతే సక్సెస్ రూపంలోనే ఆ బ్లాస్టింగ్ ఉంటుందని బాబి, కొరాటల చూసారు. అలాగే బాబి అసిస్టెంట్ డైరెక్టర్ గా ఉన్న సమయంలో ఆకలి కష్టాలు ఎదుర్కున్నట్లు తెలిపారు. వాటిని కష్టాలు అనడం కంటే స్వీట్ మెమోరీస్ గానే వాటిని భావిస్తానన్నారు. తాను ఎక్కిన ఏ మెట్టు మర్చిపోలేదని ప్రతీ మెట్టు ఎలా ఎక్కానో తనకు ఇప్పటికీ గుర్తుందన్నారు.

%Editor, Printed, Published and Owned by RACHAKONDACHANDRASEKHAR RAO%, »»%HNO-14-15/3, INDIRA GANDHI NAGAR, VELDURTHI, VELDURTHI MANDAL, KURNOOL DIST, ANDHRAPRADESH..RNI APTEL/2023/88231 Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A. BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP . E-mail: yuvatharamtelugudaily@gmail.com, Cell: +9199899 24749.